

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..

4 నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చప్పుడు తెలంగాణ పత్రిక..

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 288 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, జనవరి,22, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


జేఈఈ మెయిన్స్ పరీక్షల నిర్వహణకు

## సర్వం సిద్ధం..

- ఈ నెల 22, 23, 24, 28, 29, 30 తేదీల్లో మెయిన్స్ పరీక్షలు
- పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసిన ఎన్టీఏ
- ఫొటోతో కూడిన గుర్తింపు కార్డును కూడా విద్యార్థులు తీసుకెళ్లాల్సిందే



హైదరాబాద్, జనవరి,21, తెలంగాణ పత్రిక : జేఈఈ మెయిన్స్-2025 సెషన్-1 పరీక్షలు రేపటి నుంచి ప్రారం భం కానున్నాయి. ప రీక్షల నిర్వహణకు ఎన్టీఏ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.ఐఐటీలతో పాటు పలు ప్రతిష్ఠాత్మక ఇంజి నీరింగ్ కాలేజీల్లో ప్రవేశం కోసం జేఈఈ పరీక్షలు నిర్వహిస్తారు. ఈనెల22, 23,2 4,2 8,29,30 తేదీల్లో మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్ష రాసే విద్యార్థులు అధికారిక వెబ్ సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసు కోవ చ్చు. ఎగ్జామ్ హాల్లోకి విద్యార్థులు కచ్చితంగా అడ్మిట్ కార్డును తీసుకెళ్లాలి. లేకపోతే పరీక్ష హాల్లోకి అనుమతించరు. ఫొటోతో కూడిన గుర్తింపు కార్డును చూపించాలి. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాస్ పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్,పాన్ కార్డు..వీటిలో ఏదైనా ఒక గుర్తింపు కార్డును తప్పనిస రిగా తమ వెంట తీసుకుని వెళ్లాలి.

ఢిల్లీ ఎన్నికలు...

## మరో మేనిఫెస్టో విడుదల చేసిన బీజేపీ



- బీజేపీ సంకల్ప్ పత్ర పార్ట్-2ను విడుదల చేసిన అనురాగ్ ఠాకూర్
- పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి రూ. 15 వేల ఆర్థికసాయం
- అర్హులైన విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య

న్యూఢిల్లీ,జనవరి,21: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఎన్నికల్లో గెలిచేందుకు ఆప్,బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు ఓటర్లనుఆక ర్షించే హామీలను గుప్పిస్తున్నాయి. ఇప్పటికే మేనిఫెస్టోను ప్రకటి ంచిన బీజేపీ... తాజాగా మరో మేనిఫెస్టోను విడుదల చేసింది.తాము అధికారంలోకి వస్తే అర్హులైన విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని బీజేపీ తెలిపింది. పాలిటెక్నిక్, ఐటీఐలలో టెక్నికల్ కోర్సులు చేస్తున్న షెడ్యూల్డ్ కులాలవిద్యార్థులకు భీమ్ రావ్ అంబేద్కర్ స్టైఫండ్ పథకంకింద ప్రతి నెలా రూ.1,000 చొప్పున ఉపకార వేతనాలు అందజేస్తామని పేర్కొంది. యూ పీఎస్సీ, స్టేట్ సివిల్ సర్వీస్ కమిషన్ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువ తకు రూ.15వేల ఆర్థికసాయం అందజేస్తామని ప్రకటించింది...

ఈ మేరకు బీజేపీ సంకల్ప్ పత్ర పార్ట్-2ను కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ విడుదల చేశారు. ఆప్ హయాంలో చోటుచేసుకున్న కుంభకోణాలు, అవినీతిపై సిట్ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా అనురాగ్ ఠాకూర్ చెప్పారు. సంకల్ప్ పత్ర పార్ట్-1ను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇటీవలే వి డుదల చేశారు. గర్భిణీ స్త్రీలకు రూ. 21 వేల ఆర్థికసాయం, మహిళా సమృద్ధి యోజన కింద ఢిల్లీలోని మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థికసాయం, పేద కుటుంబాలకు సబ్సిడీపై ఎల్పీజీ సిలిండర్లను రూ. 500కే అందించడం వంటివి తొలి మేనిఫెస్టోలో ఉన్నాయి.



మరోవైపు బీజేపీ మేనిఫెస్టోపై ఆప్ అధినేత కేజ్రీవాల్ స్పందిస్తూ... బీజేపీ అధికారంలోకి వస్తే అర్హులైన విద్యార్థులకు మాత్రమే ఉచిత విద్య లభిస్తుందా? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో ప్రతి విద్యార్థికి ఉచిత విద్య లభిస్తోందని చెప్పారు. ఈ విషయాన్ని ఢిల్లీ ప్రజలు గమనించాలని అన్నారు.

నా ప్రియ మిత్రుడు ట్రంప్‌కు

## శుభాకాంక్షలు

మీ పదవీకాలం విజయవంతంగా కొనసాగాలంటూ మోదీ ట్వీట్

- అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన ట్రంప్
- ట్రంప్‌తో కలిసి పని చేయడానికి ఎదురు చూస్తున్నానన్న మోదీ



న్యూఢిల్లీ, జనవరి, 21 : అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి పలు దేశాల కు చెందిన నేతలు, హాలీవుడ్ సెలబ్రె టీలు హాజర య్యారు. భారత్ తరపున విదేశాం గమం త్రి జైశంకర్ ప్రమాణస్వీకార వేడుకకు హా జరయ్యా రు. మరోవైపు ట్రంప్‌కు ప్రధాని మోదీఎక్స్‌వేదిక గా శుభాకాంక్షలు తెలిపారు. 'అమె రికా 47వ అధ్యక్షుడి గా ప్రమాణస్వీకారం చేసిననా ప్రియమి త్రుడు ట్రంప్ కు శుభాకాంక్షలు. భా రత్-అమెరికా దేశాల మధ్య ప్రయోజనాల కో సం, ప్రపంచానికి మంచి భవిష్యత్తు కోసం మరోసారి మీతో కలిసి పని చే యడానికి ఎదురు చూస్తున్నా. అమెరికా అధ్యక్షు డిగా మీ పదవీకాలం విజయవంతంగా కొనసా గాలి' అని ట్వీట్ చేశారు.

ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో

## మావోయిస్ట్ కీలక నేత మృతి..

అతడి తలపై రూ.కోటి రివార్డు - కుల్‌రైఘాట్ రిజర్వ్ ఫారెస్ట్ లో ఎదురుకాల్పులు
14కు పెరిగిన ఎన్ కౌంటర్ మృతుల సంఖ్య - భారీ మొత్తంలో ఆయుధాలు,మందుగుండు లభ్యం

గరియాబంద్, జనవరి, 21 : ఛత్తీస్‌గఢ్‌లోని రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకున్న ఎదురుకాల్పుల్లో మావో యిస్ట్ కీలక నేత మరణించినట్లు తెలు స్తోంది. మావోయిస్టుల కేంద్ర కమిటీ సభ్యుడు జయరాం అలియాస్ చలపతి ఈ ఎన్ కౌంటర్‌లో చనిపోయాడని పోలీస్ ఉన్నతాధికారులు ప్రకటిం చారు. చలపతిపై ప్రభుత్వం గతంలోనే రూ.కోటి రివార్డు ప్రకటించిందని తెలిపారు. ఒడిశా బార్డర్ లోని గరియాబంద్ జిల్లా కుల్‌రైఘాట్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో మావోయిస్టుల కదలికలకు సంబం ధించి విశ్వసనీయ సమాచారం అందడంతో భద్రతాబలగాలు సోమవారం గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో మావో యిస్టులు తారసపడడం, కాల్పులు జరపడంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. పోలీసుల కాల్పుల్లో మొత్తం 14 మంది మావోయిస్టులు చనిపోయారు.



ప్రభుత్వ ఆసుపత్రి బాత్రూమ్ లో..

## ఉరేసుకున్న మహిళ

చికిత్స కోసం వెళితే నర్సులు తిట్టారని ఆసుపత్రిలోనే రోగి ఆత్మహత్య

మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘటన

- నర్సు తిట్టిందని ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళ ఆత్మహత్య
- వైద్యం కోసం మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి వచ్చిన నారమ్మ
- మహిళా వార్డ్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న నారమ్మ
- రాత్రి నర్సు దుర్భాషలాడుతూ చేయి చేసుకుందని అందునే
- ఆత్మహత్యకు పాల్పడ్డదని బంధువుల ఆరోపణ



మహబూబ్‌నగర్,జనవరి,21, తెలంగాణ పత్రిక : జ్వరంతో బాధపడుతున్న ఓ మహిళ చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది.. ఉదయం బాత్రూమ్ కు వెళ్లిన ఆ పేషెంట్ లోపల ఉరివేసుకుంది. ఆసుపత్రి సిబ్బంది గుర్తించేలోపే ఊపిరి ఆడక ప్రాణాలు కోల్పోయింది. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం విషాదం చోటుచేసు కుంది.

బాధితులఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలి పారు. బాధితుల వివరాల ప్రకారం.. దామరగిద్ద మండలం కందన్ పల్లి గ్రామాని కి చెందిన నారమ్మ తీవ్ర జ్వరంతో బాధపడింది. సోమవారం సాయంత్రం నారమ్మ మేనల్లుడు నరేష్ ఆమెను మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. వైద్య పరీక్షల తర్వాత డాక్టర్లు నారమ్మను ఇన్ పేషెంట్ గా చేర్చుకున్నారు. రాత్రి పూట విధుల్లో ఉన్న నర్సులు వైద్య సేవలందించే క్రమంలో నారమ్మను దుర్భాషలా డారని, దీంతో నారమ్మ తీవ్ర మనస్తాపం చెందిందని నరేష్ తెలిపాడు. మంగళవా రం ఉదయం బాత్రూమ్ కు వెళ్లిన నారమ్మ ఎంతకీ తిరిగిరాలేదని,దీంతో లోపలికి వెళ్లి చూడగా చున్నీతో మెడకు ఉరి బిగించుకుని వేళాడుతోందని అన్నాడు.

## జిల్లా అధికారులతో క్యాలెండర్ ఆవిష్కరణ

కొత్త వరవడిలతో సంచరించుకుంటున్న దినపత్రిక

నిజాలను వెలికలు తీయడంలో ముందడుగు పత్రికంటూ ప్రశంసలు

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చే ఆవిష్కరణ



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 21 (తెలంగాణ పత్రిక)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్త వరవడిలతో ప్రజల పక్షాన నిలబడి రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయంపై పోరాడుతున్న పత్రిక తెలంగాణ పత్రికంటూ జిల్లా స్థాయి అధికారులు సైతం ప్రశంసల వర్షాన్ని కురి పిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తిగా అనేక కథనాలు ప్రచురించి ప్రజల పక్షాన నిలబడి ఎన్నెన్నో విజయాలను సాధిస్తూ నిజాలను నిర్భయంగా వెలుకలు తీయడంలో ముందడుగు పత్రికంటూ ప్రశంసలను సైతం పొందుతూ రోజు రోజు సరికొత్త అంగులతో వెలువడి అవుతున్న పత్రిక తెలంగాణ పత్రికంటూ జిల్లా స్థాయి అధికారులు సైతం చెప్పుకునే స్థాయికి చేరు కోవటం విజయానికి నాంది అని చెప్పుకోవచ్చు మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎస్పి కార్యాలయంలో **తెలంగాణ పత్రిక క్యాలెం డర్ ఆవిష్కరణ** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇటువంటి సందర్భంలో ఆయన మాట్లాడుతూ పత్రికలో ప్రజల పక్షాన పని చేయాలని రాష్ట్రవ్యాప్తంగా అనేక పత్రికలు ఉన్నాయని అటువంటి వాటిల్లో ఈ పత్రిక ప్రత్యేకాన్ని సంతరించుకు న్నదని తెలిపారు. అన్ని పత్రికల కంటే తెలంగాణ పత్రికలో కథనాలు కొత్త కొత్తగా సంచరించుకుంటున్నాయని ప్రజలకు ఆలోచింపజేయె పరిస్థితిలో పత్రికలో కథనాలు ఉంటున్నాయని నిజానికి పత్రికను నడపటానికి ఓపిక సహనం తప్పనిసరి అవసరమని అలాగే జర్నలిజం రాణించే వ్యక్తులు కూడా ప్రభుత్వానికి ప్రజలకి వారధిగా పని చేయాలి తప్ప స్వార్థాల కోసం పనిచేయకూడదని తెలిపారు.
అదేవిధంగా పత్రికలో పనిచేస్తున్న మిత్రులు విలువలు కూడిన కథనాలు రాసి ప్రజలకు ఆదరణ అయ్యేవిధంగా పనిచేయాలని తెలంగాణ ప త్రిక కథనాలు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఉంటున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ పత్రిక జిల్లా స్టాపర్ ఈలప్రోలు వీర రాఘవులు, గుడిమెట్ల రమేష్, కొప్పుల రమేష్, తోపాటు తెలంగాణ పత్రిక మండల విలేకరులు పాల్గొన్నారు

## బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే పేపర్ లీక్‌లు:రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,,జనవరి,21:**బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే పేపర్ లీకేజీ ఘటనలు జరుగుతున్నాయని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ (%ఖుష్ట్రబశ్రీ స్త్రుఖఅనష్ట్రఱ%) ఆరోపించారు. యువత హక్కులను హరించివేసేందుకు పేపర్ లీక్‌ను ఆయుధంగా వాడుకుంటున్నారని మండిపడ్డారు. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా పాట్నాలో దాదాపు నెలరోజుల పాలు ఆందోళన చేస్తున్న విద్యార్థులతో రాహుల్ ఇంటరాక్షన్ అయ్యారు. ఈ మేరకు తాజాగా ఓ వీడియోను రిలీజ్ చేశారు. బీపీఎస్సీ అవకతవకలను నిరసిస్తూ గాంధీ మార్గంలో నిరసన తెలిపిన విద్యార్థులపై పాశవికంగా లాఠీచార్జి చేశారని ఫైర్ అయ్యారు. అనంతరం వారిపై బలవంతంగా కేసులు పెట్టారన్నారు. 28 పరీక్షా కేంద్రాల్లో రిగ్గింగ్ జరిగినా దానికి అంగీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అభ్యర్థులకు న్యాయం చేయాలని, మళ్లీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం బిహార్ సమస్య మాత్రమే కాదని, దేశ వ్యాప్తంగా ఈ సమస్య నెలకొందన్నారు. పార్లమెంటులో ఈ అంశాన్ని లేవనెత్తుతానని ఈ ఏకలవ్యుల బొటనవేళు నరికివేయనివ్వబోనని తేల్చి చెప్పారు.


## జన్మదిన శుభాకాంక్షలు



కాముని లక్ష్మీ ప్రసన్న
అమ్మ-నాన్న : కాముని శ్రీనివాస్, లావణ్య

# ఏకశిలా నగర్ ఘటనపై సమగ్ర సమాచారంతో ప్రెస్ మీట్ నిర్వహించిన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 21 (తెలంగాణ పత్రిక) పోచారం మున్సిపాలిటీ పరిధిలో కొర్రెముల గ్రామంలో 1985 లో 149 ఎకరాలు భూమిని లేఅవుట్ చేసి 2076 మందికి అమ్మారు. కొన్న వారిలో మెజారిటీ వారు చిన్న ప్రభుత్వ ఉద్యోగులు. వారంతా బ్యాంకు లోన్ పెట్టి కొన్నారు. ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి.. 2006లో దొంగ డాక్యుమెంట్ సృష్టించి గ్రామపంచాయతీలో ఉన్న చిన్న ఉద్యోగులను పట్టుకొని వ్యవసాయ భూమిగా కన్వర్ట్ చేసుకున్నారు. ప్లాట్లు కొన్నవారు కోర్టుకు వెళితే కోర్టు వీడు దొంగ అని ప్లాట్లు కొన్న వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది . 2011లో మరోసారి ఇలాంటి ప్రయత్నమే జరిగింది. మరోసారి కూడా ఆ రియల్ ఎస్టేట్ వ్యాపారికి మొట్టికాయలు పడ్డాయి. అయినా వదిలిపెట్టకుండా కొద్దిమంది అధికారుల అండదండలతో.. డిపిఓ ను మేనేజ్ చేసి వ్యవసాయ భూమిగా మార్చే ప్రయత్నం చేశారు. మళ్ళీ కోర్టుకు వెళ్తే కోర్టు మళ్ళీ కొట్టి వేసింది..ధరణి వచ్చిన తర్వాత కలెక్టర్ అమోయ్ కుమార్ ని పట్టుకొని 9 ఎకరాల భూమిని రాయించుకున్నారు. దానితో పాటు పక్కన ఉన్న ప్లాట్లను కూడా దౌర్జన్యంగా కొన్నారు. 2076 ప్లాట్లలో 206 తీసుకున్నారు. ఏకశిలా నగర్ లో 700 ఇల్లు ఉన్నాయి. మిగిలిన వారు ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ కి వెళ్తే అనుమతి ఇవ్వడం లేదు. మున్సిపాలిటీ %కా=కా% ఇవ్వడం లేదు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ స్థానిక నాయకులను పట్టుకొని వందమంది గుండాలను, 10 కుక్కలను పెట్టి మరి ఈ ఏకశిలా నగర్ వాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఆడవాళ్లను ఇష్టమొచ్చినట్లు తిడుతున్నారు, దౌర్జన్యం చేస్తున్నారు. గుండాలు ఎంత బెదిరించినా సంయమనం పాటించి పోలీస్ స్టేషన్ కి వెళ్లి బాధితులు కేసులు పెడుతున్నారు. పోచారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ సీఐ వాళ్లకే సపోర్ట్ చేస్తున్నారు. వారి ఎంగిలి మెతుకులకు ఆశపడి కబ్జాదారును పక్షం వహిస్తున్నారు తప్ప పేదల పక్షాన ఆలోచన చేయలేదు. నిన్న నా దగ్గరికి బాధితులందరూ వచ్చి వారిని పెడుతున్న ఇబ్బందులను మొరపెట్టుకున్నారు. నేను వెంటనే సిపి కి ఫోన్ చేసి పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సరిగ్గా లేదని చెప్పాను. కలెక్టర్ కి ఫోన్ చేసి రోజు ఏదో ఒక కబ్జా మీద ఫోన్ చేయాల్సి వస్తుంది. మీరేం చేస్తున్నట్టు అని అడిగాను. నేనే స్వయంగా మంగళవారం ఏకశిలా నగర్ కు వస్తా అని చెప్పా రాత్రిపూట వాళ్ల గుండాలు ఎంపీ వచ్చి ఏం పీకుతాడు అని చెప్పి మహిళలను బెదిరించారు. టెంట్ వెయ్యొద్దు కుర్చీలు వేయొద్దు మీటింగ్ పెట్టొద్దు అని హుకుం జారీ చేశారంట. రియల్ ఎస్టేట్ బ్రోకర్ పెట్టిన గుండాలు రాత్రి పోలీసు వాళ్లకు ఫోన్ చేస్తే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించారు. పొద్దున్నే వచ్చాను వీళ్ళతో మాట్లాడి అన్ని వివరాలు తెలుసుకున్నాను. అందులో ఒక చిరు ఉద్యోగి.. 40 లక్షలు పెట్టి ఇల్లు కట్టుకున్నాను ఈ గుండాలు కూలగొట్టారని నా ఇల్లు చూడమని కోరితే.. అటు వెళ్ళాను. 20 మంది గుండాలు బీరు సీసాలు పెట్టి తాగుతూ ఏం చేస్తారు రా అన్నట్టు చూస్తున్నారు.. రెండు నెలలుగా మా మీద దుర్మార్గాలు చేస్తున్నారు వీరే అని చూపించగానే.. వారి దగ్గరికి వెళ్ళాను. పోలీసు ధర్మాన్ని కాపాడటంలో విఫలమైనప్పుడు.. రెవెన్యూ అధికారులు విఫలమైనప్పుడు.. ప్రజల ఓట్లతో గెలిచిన బిడ్డగా.. ధర్మాన్ని కాపాడటానికి.. వాళ్లకు అండగా ఉండడానికి వానికి పనిష్మెంట్ ఇచ్చాను. నేను దీనిని తప్పుగా భావించడం లేదు. ప్రజల పక్షాన నిజమైన నిలబడ్డాను అనుకుంటున్నాను. పోలీసు, రెవెన్యూ అధికారులు ప్రజల ఆస్తులను, ప్రజలను కాపాడటంలో విఫలమైనప్పుడు ప్రజలే తిరగబడతారు. మీరు సిగ్గుపడాలి. ఇంతమంది ఇన్ని రోజులుగా దరఖాస్తులు ఇచ్చినా, కోర్టు తీర్పులు ఉన్నా.. న్యాయం వీరి పక్కన ఉన్నా కూడా న్యాయం కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు అధర్మానికి కొమ్ము కాయడం సిగ్గుచేటు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను. నా 25 సంవత్సరాల జీవితంలో ఎవరిమీద చేయెత్తలేదు. బూతులు తిట్టలేదు. కానీ ఇక్కడి పరిస్థితి చూసి ముఖ్యమంత్రి మిమ్మల్ని అడుగుతున్న మీ నాయకుల అండదండలతో ఇదంతా జరుగుతుందని ప్రచారం జరుగుతుంది. నిజంగా నీకు ప్రజల మీద ప్రేమ ఉంటే, వారిని రక్షించాలి అనుకుంటే సంపూర్ణమైన ఎంక్వయిరీ చేసి ఎవరి



జాగాలని వారికి ఇప్పించే ప్రయత్నం చేయాలి. దీనిలో ఇన్వాల్వ్ అయిన వారి మీద అధికారుల మీద చర్యలు తీసుకోవాలి. వారికి అండగా ఉన్న నాయకులను హెచ్చరించాలి. ఏకశిలా నగర్ మాత్రమే కాదు బాలాజీ నగర్ జవహర్ నగర్ అరుంధతి నగర్.. ఆరు నెలలుగా పేదలు కన్నీళ్లకు పరిష్కారంకోసం తిరుగుతున్నాను. ఇదే నా పని అయ్యింది. ఇవన్నీ చూసిన తర్వాత ఇంత దౌర్జన్యమా ఇంత దుర్మార్గమా అనిపిస్తుంది. ఇదే గ్రామాల్లో జరిగితే తోలు తీస్తారు. ఇక్కడ బయటి నుంచి వాళ్లు బ్రతుకుతున్నారు ఐక్యత ఉండదు భయపడే వాళ్ళు అని వారి భయాన్ని ఆసరా చేసుకుని ఇంత దౌర్జన్యం చేస్తున్నారు బాధితులు దరఖాస్తు ఇచ్చినా స్పందించిన వారిపై చర్యలు తీసుకోవాలి. మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేస్తాను. ఈ సమస్య పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, నవీన్ మిట్టల్ కలెక్టర్ మేడ్చల్ కి, రాచకొండ కమిషనర్ కు పంపిస్తా. 40 సంవత్సరాలుగా కోర్టు తీర్పు ఉన్నా కూడా ఆ భూములను అనుభవించకుండా బాధపడుతున్న వారి పక్షాన నేను నిలబడతా. ఏ మాత్రం సోయి ఉన్నా.. ప్రజాస్వామ్యం మీద విశ్వాసం ఉన్నా.. ప్రజల పట్ల ప్రేమ ఉన్నా.. వెంటనే స్పందించి ప్రజల ఆస్తులను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాను.

# చిల్కానగర్ డివిజన్లో 49 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే బండారి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 21 (తెలంగాణ పత్రిక) :ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిలకానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి చిల్కానగర్ డివిజన్లోని సుమారు 49 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవం చేశారు 39 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బ్యాంక్ కాలనీ మొదటి అంతస్తు సంక్షేమ సంగం భవన నిర్మాణ శంకుస్థాపనార్త కళ్యాణపురి పార్కులో 10 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని దశలవారీగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని బ్యాంక్ కాలనీలోని సంక్షేమ సంగం మొదటి అంతస్తు భవనాన్ని నిర్మిస్తామని గతంలో ఇచ్చిన మాట ప్రకారం గా మంగళవారం మొదటి అంతస్తు ప్రారంభోత్సవం చేసుకున్నామని తెలిపారు, అదేవిధంగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ దంపతులు ప్రతినిత్యం ప్రజలలో ఉంటూ ప్రజాసంక్షేమం కోసం అనునిత్యం పాటుపడుతూ ముందుకు సాగుతున్నారని వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి కాలనీలో బస్తీలో సంక్షేమ సంఘాల బలోపేతం ఎంతో అవసరమని ఈ సంక్షేమ సంఘాల ద్వారానే కాలనీలు అభివృద్ధికి దోహదపడతాయని ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో ఉంటుందని కొనియాడారు. అదేవిధంగా



తమ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని మా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఇలా పనుల ద్వారా రుణం తీర్చుకుంటున్నామని తెలిపారు, చిల్కానగర్ డివిజన్లో సుమారు 80 కోట్ల నిధులతో ఇప్పటివరకు అభివృద్ధి జరిగిందని చాలా సంతోషంగా ఉందని తెలుపుతూ ఈ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులకు సహకరిస్తున్న మా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, మహిళా నాయకురాలు, మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మధుర చారిటబుల్ సంస్థ సహాయంతో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 21 (తెలంగాణ పత్రిక)మంగళవారం ఉదయం మధుర చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప్పల్ నియోజకవర్గం శాసన సభ్యులు బండారి లక్ష్మా రెడ్డి ప్రారంభించగామధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి కంప్యూటర్ సిస్టమ్స్ ని ప్రారంభం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సభాధ్యక్షులు ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయ్ కుమార్ ఐడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ అలివేలుమంగమ్మ, కూకట్‌పల్లిహౌప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి మరో అతిథిగా పాల్గొన్నారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి కోసం పూర్తిగా సహకరిస్తామని, పేద విద్యార్థులకు చేయూత ఇచ్చేందుకు ముందుంటామని, కళాశాల స్వంత స్థలం కేటాయింపుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. హౌమధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ల్యాబ్ ని పూర్తి స్థాయిలో వాడు కొని సాంకేతిక నైపుణ్యాలు మెరుగు పరుచుకోవాలని, క్రీడా నైపుణ్యాలు పెంపొందించుకోవాలని, తృతీయ సంవత్సరం విద్యార్థుల క్యాంపస్ సెలెక్షన్స్ కి సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డిని, ఎమ్మెల్యేకి కళాశాల సిబ్బంది, విద్యార్థులు సన్మానించారు

## జీవితంలో ఉన్నత లక్ష్యాలను

# నిర్దేశించుకుని చేరుకోవాలి

### - పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులు

### - లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద అధ్యక్షుని అభినందించిన గంప నాగేశ్వరరావు

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22:కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రెండవ రోజు డిగ్రీ,పీజీ విద్యార్థులకు నిర్వహించిన వ్యక్తిత్వ వికాస కార్యక్రమంలో వక్తలు గంప నాగేశ్వరరావు, ప్రదీప్, శ్రీపాదరావు, బాలలత,వేణుకళ్యాణ్ లు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడానికి సిద్ధపడాలని కష్టాలతోనే ప్రతి ఒక్కరి జీవితం ప్రారంభమవుతుందని ఆ కష్టాలను తొలగించుకోవడానికి గల మార్గాలను అన్వేషించుకోవాలని,నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారానే వ్యక్తులు విజయ అవకాశాలను పొందుతారని దానికి సరైన ప్రణాళిక,క్రమశిక్షణ మార్గదర్శకత్వం అవసరమని విద్యార్థులకు సూచించరు. విద్యా విధానంలో మార్పులు రావలసిన అవసరం ఉందని, జీవితానికి అవసరమైన పాఠాలు నేర్పించినప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన లైన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద అధ్యక్షులు చిలువేరి మారుతిని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు గంప నాగేశ్వరరావు అభినందించరు. తెలంగాణ నార్కోటిక్ డిపార్ట్మెంట్ ఎస్పీ కృష్ణ చైతన్య మాట్లాడుతూ మత్తు పదార్థాలకు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే నార్కోటెక్స్ డిపార్ట్మెంట్ ను సంప్రదించాలని తప్పుడు మార్గంలో వెళ్లే వారికి చట్ట




ప్రకారం శిక్షలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలోప్రోగ్రాం చైర్మన్,కో చైర్మన్ లయన్ ఉప్పల హరిధర్, లయన్ కైలాస్ భూపేష్,రీజియన్ చైర్మన్ విజయానంద్,ఇంపాక్ట్ రీజియన్ అధ్యక్షులు నక్క నవీన్,లయన్స్ క్లబ్ వివేకానంద కార్యదర్శి లయన్ కృష్ణ హరి,క్యాషియర్ లయన్ మురికి రాజశేఖర్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి, సాందీపని విద్యా సంస్థల డైరెక్టర్లు హరిస్మర్ రెడ్డి,బాలాజీ రావు, సదాశివరెడ్డి, సత్యనారాయణ, నవీన్,లైన్స్ క్లబ్ సభ్యులు ఇంపాక్ట్ మోటివేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైన గ్రామసభలు

### -ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా...జాబితాలో పేర్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు-4 పథకాలకు నూతన దరఖాస్తులు స్వీకరణ

### -జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 21:రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు గ్రామ/ వార్డు సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసే కార్యక్రమం మంగళవారం ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ పథకాలకు లబ్దిదారుల ఎంపికకు ఉద్దేశించి ప్రారంభమైన గ్రామసభలలో భాగంగా, మంగళవారం ఆమె నల్గొండ మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు (పానగల్లు)లో నిర్వహించిన వార్డు సభకు హాజరయ్యారు. వార్డు సభ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించడమే కాకుండా ఆయా పథకాల కింద లబ్ధిదారులనుండి నూతన దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గత వారం క్రితం నుండి ఆయా పథకాల కింద లబ్ధిదారుల ఎంపికకు నిర్వహించిన సర్వేలో అర్హత ఉన్న వారి పేర్లను జిల్లా వ్యాప్తంగా గ్రామ,వార్డు సభల్లో చదివి వినిపిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభలలో ఆయా జాబితాలపై ఏవైనా అభ్యంతరాలు వచ్చినట్లయితే నమోదు చేస్తున్నామన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద జాబితాలో పేర్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభలలో తిరిగి ఆయా పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ వెల్లడించారు. అలాగే గ్రామసభలలో దరఖాస్తులు సమర్పించలేకపోయిన వారు ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన మీ-సేవ కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించవచ్చని చెప్పారు. గతంలో దరఖాస్తులు ఇచ్చి,



జాబితాలో పేర్లు రానివారు ఇప్పుడు దరఖాస్తులు ఇవ్వవచ్చని ఆమె స్పష్టం చేశారు. ఆయా పథకాల కింద అర్హులు తప్పిపోకుండా అర్హత ఉన్న ప్రతి లబ్దిదారునికి లబ్ది కలిగించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఆయా పథకాలకు నూతనంగా సమర్పించే దరఖాస్తులను పకడ్బందీగా రిజిస్టర్లో నమోదు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అందువల్ల ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె పునరుద్ఘాటించారు. ఆయా పథకాలకు సంబంధించి ప్రజలకు ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే సంబంధిత ఎంపీడీవో లేదా మున్సిపల్ కమిషనర్లను సంప్రదించవచ్చని తెలిపారు. గ్రామసభలో ఆమోదం పొందిన జాబితాలను ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ సైతం చేయిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

# బిజెపి వరంగల్ జిల్లా స్థాయికార్యశాల కార్యక్రమం

### ముఖ్య అతిథి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు

నర్సంపేట జనవరి 21( తెలంగాణ పత్రిక ప్రతినిధి)జనవరి 21 నుండి 26 వరకు భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న సంవిధాన్ గౌరవ్ అభియాన్ సన్నాహక కార్యక్రమంలో భాగంగా ఈరోజు వరంగల్ జిల్లా స్థాయి కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈరోజు వరంగల్ లోని ధర్మారంలో వున్నటువంటి భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా స్తాయి సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు కి, శాలువా కప్పి సన్మానించిన జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి . అనంతరం కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంవత్సరాలు అధికారంలో ఉంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి భారతరత్న అవార్డు అవార్డు ఇవ్వలేకపోవడం దురదృష్టకరం అని అటల్ బిహారీ వాజ్పేయి నేతృత్వంలో బిజెపి అధికారంలోకి వచ్చాక భారతరత్న అవార్డు ఇవ్వడం జరిగింది, అని తెలియచేశారు. పార్లమెంటులో భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో భారత రాజ్యాంగాన్ని వారికి అనుగుణంగా



75 సవరణలు చేయడం జరిగింది, కానీ భారతీయ జనతా పార్టీ మాత్రం భారత రాజ్యాంగంలో భారతదేశ అభివృద్ధికై ఎనిమిది మాత్రమే సవరణలు చేయడం జరిగింది. భారత రాజ్యాంగాన్ని రచించి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ జనవరి 21 నుండి 26 వరకు సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ముఖ్య నాయకులు, జిల్లా నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు, నర్సంపేట నియోజకవర్గ నాయకులు, నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, యువ మోర్చా నాయకులు, పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా లబ్దిదారుల ఎంపిక చేయాలి

### - అర్హులైన లబ్దిదారులకు న్యాయం జరిగేలా చూడాలి- అర్హుల జాబీతాలో పేర్లు లేని వారు మళ్లీ దరఖాస్తులు చే సుకోవాలి- మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక

హుజురాబాద్ జనవరి 21 (తెలంగాణ పత్రిక)ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు వార్డుల్లో నిర్వహిస్తున్న లబ్దిదారుల ఎంపిక, కొత్త దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను అధికారులు పకబ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక అన్నారు. మంగళవారం ఈ మేరకు మున్సిపల్ పరిదిలోని పలు వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేయాలన్నారు. అర్హులైన ప్రతి లబ్దిదారునికి పథకాలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే అన్నీ వార్డుల్లో చాలా మంది లబ్దిదారులు దరఖాస్తులు చేసుకొని ఉన్నారని, అయితే కొంత మంది పేర్లు మాత్రమే అర్హుల జాబీతాలో వచ్చాయని, అర్హులైన వారందరికి లబ్ది జరిగేలా ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. అర్హుల జాబీతాలో పేర్లు లేని వారు తిరిగి దరఖాస్తులు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, లబ్దిదారులు వార్డుసభలను సద్వినియోగం చేసుకొని అర్హుల జాబీతాల్లో పేర్లు లేని వారు తిరిగి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.



# సంపాదకీయం

## కార్చిచ్చు..!

కాలిఫోర్నియా గాలిలో బలంగా వ్యాపిస్తోన్న ఘాటైన కవురు వాసన. అంతులేని కార్చిచ్చుల వల్ల పెరుగుతున్న ఆందోళన కేవలం క్షణికమైన విపత్తు కాదు. భవిష్యత్‌ను కలవరపెట్టే అంశం. కాలిఫోర్నియా, లాస్‌ఏంజెల్స్‌లో ప్రకృతి దృశ్యం మండుతున్న నారింజ, బూడిద రంగులతో కూడిన భయంకరమైన వస్త్రం కప్పినట్లుగా కనిపిస్తోంది. ఇళ్లు పొగమంచు శిథిలాలుగా మారాయి. పర్యావరణం నాశనమైంది. ఆర్థిక నష్టం, నిరాశ్రయ కుటుంబాల భావోద్వేగం వారి జీవితాలను మార్చలేనంతగా కమ్మేసింది. గత కొన్ని దశాబ్దాలుగా కార్చిచ్చులు, భూకంపాలు వంటి విపత్తులకు మానవులు కూడా సమాన బాధ్యులే. లాస్ ఏంజెల్స్‌లో రగిలిన కార్చిచ్చు చెట్టు పుట్టను కబళించడమే కాదు, ఈ ప్రాంతంలోని అత్యంత ఖరీదైన ఇళ్లను బూడిద కుప్పలుగా మార్చింది. 16 మంది మృతి చెందగా, 70 వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ కార్చిచ్చు మానవ ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావం చూపే అవకాశం ఉందని, వ్యాధి నిరోధక శక్తిపై దాడి చేయడమే కాకుండా శ్వాస సంబంధ వ్యాధులను, ఇన్ఫెక్షన్లను వ్యాప్తి చేస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.కాలిఫోర్నియా, లాస్‌ఏంజెల్స్‌లో సంభవించిన కార్చిచ్చు ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. శాస్త్రవేత్తలను సైతం నిర్ఘాంతపరుస్తోంది. మంటలు ఇంత వేగంగా వ్యాపించడం మునుపెన్నడూ చూడలేదని, పర్యావరణం నాశనమైంది. ఆర్థిక నష్టం, నిరాశ్రయ కుటుంబాల భావోద్వేగం వారి జీవితాలను మార్చలేనంతగా కమ్మేసింది. గత కొన్ని దశాబ్దాలుగా కార్చిచ్చులు, భూకంపాలు వంటి విపత్తులకు మానవులు కూడా సమాన బాధ్యులే. లాస్ ఏంజెల్స్‌లో రగిలిన కార్చిచ్చు చెట్టు పుట్టను కబళించడమే కాదు, ఈ ప్రాంతంలోని అత్యంత ఖరీదైన ఇళ్లను బూడిద కుప్పలుగా మార్చింది. 16 మంది మృతి చెందగా, 70 వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.వాతావరణ పరిస్థితులే దీనికి కారణమని అగ్నిమాపకాధికారులు చెబుతున్నారు. మానవ తప్పిదాల వల్ల మున్ముందు ఇలాంటి విపత్తుల ముప్పు మరింత పెరుగుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'ఈ కార్చిచ్చు ఒక్క అమెరికాకే పరిమితమైంది కాదు. నేడు ప్రపంచమంతా ఈ ముప్పు ముంగిట వుంది' అని తేల్చి చెబుతున్నారు. భారత్‌లోనూ కార్చిచ్చుల బెడద క్రమంగా పెరుగుతోంది. హిమాలయాల జీవవైవిధ్యానికి అడవీ మంటలు ముప్పుగా పరిణమిస్తాయని ఆందోళన చెందుతోంది. ఉత్తర భారతంలోని అడవుల్లో ఇటీవల పెరుగుతున్న అగ్నిప్రమాదాలే దీనికి కారణం. 36 శాతం మేరకు అడవులు దావాలనాల బారిన పడుతున్నాయి. చిత్తడి ప్రాంతాల్లోనూ వాటి విజృంభణ సర్వసాధారణమైంది. ఈ ఏడాది తొలిరోజునే కులులోని తాండి గ్రామాన్ని భీకర అగ్నిప్రమాదం బూడిద కుప్పగా మార్చింది. ఈ దృశ్యానికి చలించిన సిమ్లాకు చెందిన యువ రచయిత సౌరభ్ చౌహాన్ 'నిశ్శబ్దం తన గీతాన్ని అల్లిన కొండల దగ్గర/ క్రూరమైన మంట మసకబారింది/ శీతాకాలపు పట్టులో, అక్కడ మంచు పట్టుకుంటుంది/ కలలు కాలిపోయాయి, హృదయాలు చల్లగా మారాయి/ అగ్ని గర్జించింది, దాని నాలుక దయలేనిది/ ఏ ఆశను వదలని మృగం/ ఇళ్లు కూలిపోయాయి, రాయి నుండి ధూళి వరకు/ మండుతున్న గాలులకు జ్ఞాపకాలు కోల్పోయాయి' అంటాడు భావోద్వేగంతో.కాలిఫోర్నియా, లాస్‌ఏంజెల్స్‌లో సంభవించిన కార్చిచ్చు ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. శాస్త్రవేత్తలను సైతం నిర్ఘాంతపరుస్తోంది. మంటలు ఇంత వేగంగా వ్యాపించడం మునుపెన్నడూ చూడలేదని, వాతావరణ పరిస్థితులే దీనికి కారణమని అగ్నిమాపకాధికారులు చెబుతున్నారు. మానవ తప్పిదాల వల్ల మున్ముందు ఇలాంటి విపత్తుల ముప్పు మరింత పెరుగుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'ఈ కార్చిచ్చు ఒక్క అమెరికాకే పరిమితమైంది కాదు. నేడు ప్రపంచమంతా ఈ ముప్పు ముంగిట వుంది' అని తేల్చి చెబుతున్నారు. భారత్‌లోనూ కార్చిచ్చుల బెడద క్రమంగా పెరుగుతోంది. హిమాలయాల జీవవైవిధ్యానికి అడవీ మంటలు ముప్పుగా పరిణమిస్తాయని ఆందోళన చెందుతోంది. ఉత్తర భారతంలోని అడవుల్లో ఇటీవల పెరుగుతున్న అగ్నిప్రమాదాలే దీనికి కారణం. 36 శాతం మేరకు అడవులు దావాలనాల బారిన పడుతున్నాయి. ముఖ్యంగా పర్యావరణ మార్పుల వల్ల సంభవించే వేడి, పొడి వాతావరణ పరిస్థితులే కార్చిచ్చు వేగంగా వ్యాప్తి చెందడానికి కారణమౌతుంది. దీనివల్ల ఆ ప్రాంత జీవవైవిధ్యం దెబ్బతింటోంది. మొక్కలతోపాటు జంతుజాలానికి, సూక్ష్మజీవులు, క్రిమికీటకాలు, ఉభయచరాలు, సరీసృప జాతుల మనుగడకు ముప్పు వాటిల్లుతోంది. గడ్డి, ఇతర మొక్క జాతులు కాలిపోతున్నాయి. మరోవైపు మనుషుల ఆరోగ్యంపైనా కార్చిచ్చు తీవ్ర ప్రభావం చూపుతోంది. దట్టమైన పొగ అస్థిరమైన కర్బన సమ్మేళనాలు, ఓజోన్, విష వాయువులు, సూక్ష్మజీవులు కలిసి వుంటాయి. ఇవి శ్వాసకోశ ఇన్ఫెక్షన్లతో పాటు ఆస్తమాను కలిగించవచ్చని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. పొడి నేలల్లో ఉండే కోక్సిడియోయిడ్స్ ఇమ్మిటిస్, కోక్సిడియోయిడ్స్ పోసాడాసి వంటి బ్యాక్టీరియా దుమ్ము, పొగతో మనుషుల్లోకి చొరబడతాయి. ఇవి జ్వరం, ఫ్లూ, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కలిగిస్తాయని కాలిఫోర్నియాలో వైల్డ్‌ల్యాండ్ అగ్నిమాపక సిబ్బందిపై జరిపిన ఓ అధ్యయనం వెల్లడించింది. ఈ కార్చిచ్చులను నిలువరించాలంటే పర్యావరణ మార్పు లకు కారణమౌతోన్న శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాలి. వాతావరణ మార్పులను నిలువరించేందుకు, పర్యావరణాన్ని సంరక్షించేందుకు ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా కృషిచేయాలి. కార్చిచ్చుల వల్ల నాశనమైన అడవులను పునరుద్ధరించడంపై దృష్టి సారించాలి.

# అభివృద్ధి పథంలో ఎనిమిదవ వార్డు..

## పల్లె దవఖాన ప్రజలకు అందుబాటులో. గల్లీ సిసి, రోడ్లు డ్రైనేజీలు, ఇంటింటికి నీటి సరఫరా.





హుజురాబాద్ జనవరి 21 (తెలంగాణ పత్రిక):జమ్మికుంట పట్టణంలోని ఎనిమిదో వార్డు ప్రగతి పథంలో దూసుకెళ్తుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు లో ఎటు చూసినా సిసి రోడ్లు డ్రైనేజీలు ఇంటింటికి నల్ల కలెక్షన్ తో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రజలకు అనువైన వార్డుగా జమ్మికుంట పట్టణంలోని ఎనిమిదవ వార్డు దర్శనమిస్తుంది. ప్రజలకు ఎలాంటి అనారోగ్యానికి గురైన కానీ పల్లె దవఖాన ఎనిమిదో వార్డులో మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉండి సేవలను అందిస్తున్నారు. అలాగే ఉన్న సౌకర్యాలు మెరుగుపరచాలని ఉద్దేశంతో స్థానిక కౌన్సిలర్ పొనగంటి శ్రీలత సంపత్ ప్రత్యేక చొరవ చూపించి కోటి 50 లక్షలతో వార్డు అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం చుట్టి మళ్లీ తాగునీటి సౌకర్యం కోసం కోటి రూపాయలతో వాటర్ నిర్మాణం చేపట్టారు. జమ్మికుంటలో ఉన్న 30 వార్డులకు దీటుగా అభివృద్ధిలో దూసుకు వెళ్తుందని స్థానికులు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై స్థానిక కౌన్సిలర్ పొనగంటి శ్రీలత సంపత్ ను వివరణ కోరగా జమ్మికుంట మున్సిపాలిటీగా 2014 లో ఏర్పడినప్పటి నుండి కౌన్సిలర్ గా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఎప్పటికప్పుడు స్థానిక అధికారుల సహకారంతో చర్చించి నా వార్డులో ఎలాంటి సమస్యలు లేకుండా ఇది 10 సంవత్సరాల కాలంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని వారు తెలిపారు. నాకు సహకరించిన అధికారులకు వార్డు ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాడని రానున్న రోజుల్లో మా వార్డులో ఏలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ప్రజలకు అనుకూలంగా ఉండే పనులను చేపడతామని తెలిపారు.

# మండల వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో గ్రామసభలు ప్రారంభమయ్యాయి



నార్సింగి జనవరి 21 తెలంగాణ పత్రిక : మెదక్ జిల్లా నార్సింగి మండలం లో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు కు అర్హుల జాబితాలను గ్రామాల వారీగా గ్రామ సభలు నిర్వహించి గ్రామ ప్రత్యేక అధికారులు,గ్రామస్థులకు వెల్లడిస్తున్నారు. మంగళవారం గ్రామ సభలను ఇందిరమ్మ కమిటీల సమక్షంలో నిర్వహిస్తున్నామని, నిర్వహించిన గ్రామ సభ వివరాలను స్థానిక ఎంపిడిఓ ఆనంద్ మీడియాకు వెల్లడించారు. మండల పరిధిలోని భీం రావుపల్లి లో వివరాలను తెలుపుతూ ఇరిగేషన్ ఏ.ఈ స్వప్న, ఆర్.ఐ శ్రీధర్, ఏపీఓరాజేశ్వర్, కార్యదర్శి జగదీశ్ ల సమక్షంలో అర్హుల జాబితా ను ప్రకటించారన్నారు. రైతు భరోసా కోసం 1328, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 47, కొత్త రేషన్ కార్డులు 32, ఇందిరమ్మ ఇండ్ల కొరకు 57 జాబితాను ప్రకటించామని వివరించారు. పెద్ద తాండాలో తహసీల్దార్ షేక్ కరీం, మండల వ్యవసాయ అధికారి యాదగిరి, వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ, ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్‌ల సమక్షంలో రైతు భరోసా 164, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 61, కొత్త రేషన్ కార్డులు 23, ఇందిరమ్మ ఇండ్ల కోసం 84 ల జాబితాను వెల్లడించామని అన్నారు. శంఖాపూర్ లో ఎంపీఓ సయీద్, ఎంపిడిఓ ఆనంద్, మండల ప్రత్యేక అధికారి నాగరాజు, నాయబ్ తహసీల్దార్ అనుషా రెడ్డి,ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ లో సమక్షంలో రైతు భరోసా 290, ఆత్మీయ భరోసా 19, కొత్త రేషన్ కార్డులు 42, ఇండ్లు 61 మంది జాబితాను గ్రామ ప్రజలకు తెలియ జేశామని తెలిపారు. గ్రామ సభలు నిర్వహించామని అన్నారు. మంగళవారం జరిపిన గ్రామ సభలలో కొత్తగా ఆత్మీయ భరోసా కోసం 2, రేషన్ కార్డుల కోసం 31, ఇండ్ల కోసం 20 దరఖాస్తులు వచ్చాయని, రైతు భరోసా కోసం ఎవరూ దరఖాస్తు చేసుకోలేదని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని, పేర్లు రాని వారు అధైర్య పడవద్దని, మళ్ళీ దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

# అన్యకాంతమైన ప్రభుత్వ భూములను గుర్తించి పేదలకు పంచాలి

## తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ లో మెమొరండం



దమ్మపేట జనవరి 21 (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో దమ్మపేట మండల పరిధిలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను సర్వే చేసి భూమి లేని నిరు పేదలకు పంచాలని తాసిల్దార్ ఆఫీస్ లో మెమొరండం ఇవ్వడం జరిగినది,వారు మాట్లాడుతూ దమ్మపేట పరిధిలో సుమారు పదివేల ఎకరాల పైనే ప్రభుత్వ భూమి బాడా బాబులు చేతిలో అన్యకాంతమై ఉన్నాయని,ప్రభుత్వ భూములు కబ్జాకు గురయినాయని పలు మార్లు వినతి పత్రం ఇచ్చినా కూడా రెవిన్యూ డిపార్ట్మెంట్ వాళ్లకి స్పందన లేదు..పలు పత్రికల్లో ప్రభుత్వ భూములు వేల ఎకరాలు కబ్జా గురైఉన్నాయని వార్తలు రాసిన కూడా వాటి మీద కూడా స్పందన లేదు,తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కేవలం దమ్మపేట పరిధిలో కొన్ని వేల ఎకరాలు ప్రభుత్వ భూములు కబ్జా గురై ఉన్నవి వాటిని వెంటనే గుర్తించి భూమి లేని నిరుపేదలకు పంచాలి,అధికారులు స్పందించిన ఎడల తుడుం దెబ్బ ఆధ్వర్యంలో కబ్జా గురైన ప్రభుత్వ భూములపై పచ్చ జెండాలు పాతుతామని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో తంబల్ల రవి,సూర్య నారాయణ,పోలయ్య, కాంతారావు,ప్రసాదు,వెంకటమ్మ,సావిత్రీ, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి నుండి దిల్సుఖ్నగర్, హనుమకొండకు నూతన బస్సులను ప్రారంభించిన ఆర్టీసీ అధికారులు



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ(తెలంగాణ పత్రిక)జనవరి 21: తుంగతుర్తి మండల కేంద్రంలో మంగళవారం రోజున సూర్యాపేట జిల్లా ఆర్టీసీ అధికారులు బస్సు డిపో మేనేజర్ సురేందర్, మరియు అసిస్టెంట్ మేనేజర్ సైదులు నూతన బస్సులను ప్రారంభించి వారు విలేకరుల సమక్షంలో మాట్లాడుతూ తుంగతుర్తి నుండి ఉదయం 4:45 గం.ని.కు ఒక బస్సు 9: 00 గం.కు ఒక బస్సు రెండు బస్సులను తుంగతుర్తి, వయా అర్వపల్లి , నకరేకల్, ఎల్బీనగర్, దిల్సుఖ్నగర్, హైదరాబాద్ కు మరల మధ్యాహ్నం. అక్కడ హైదరాబాదు నుండి హైదరాబాద్, ఎల్బీనగర్, నకిరేకల్,వయా అర్వపల్లి, తుంగతుర్తి కి మధ్యాహ్నం 1:00 గం. కు ఒక బస్సు 4: 15 గం. కు ఒక బస్సు చొప్పున రెండు బస్సులను ప్రారంభించడం జరిగింది. మరల ఉదయం సమయంలో 4:30 గం. ని లకు ఒక బస్సు 8: 30 గం.ని లకు ఒక బస్సు చొప్పున తుంగతుర్తి వయా తిరుమ లగిరి, మీదుగా భువనగిరి, ఉప్పల్, మరల మధ్యాహ్నం అక్కడ నుండి 1:00 గం.ని లకు ఒక బస్సు 2: 20 గం. ని లకు ఒక బస్సు చొప్పున రెండు బస్సులను ప్రారంభించడం జరిగింది. మరల ఉదయం సమయంలో 10: 30 గం. ని లకు తుంగతుర్తి వయా వంగర, తొర్రూరు, హనుమకొండకు ఒక బస్సు మరల మధ్యాహ్నము అక్కడినుండి 2:00 గం. లకు హనుమకొండ, తొర్రూర్, వయా వంగర, తుంగతుర్తి కి ఒక బస్సు ప్రారంభించడం జరిగింది. ఆర్టీసీ డిపో మేనేజర్ మాట్లాడుతూ తుంగతుర్తి మండల ప్రజలు ఈ నూతన బస్సులను వినియోగించుకొని ఆర్టీసీ సంస్థకు లాభాలు చేకూర్చాలని ప్రజలను కోరడం జరిగింది. ఈరోజు నుండి తుంగతుర్తి మండలానికి నూతన బస్సును ప్రారంభం చేయడం జరిగిందన్నారు అధికసంఖ్యలో మండల ప్రజలు ఈ బస్సును సద్వినియోగం చేసుకొని ఎక్కువగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఈ మండల ప్రజలు బస్సు కావాలని అడగడంతో మేము ఈ బస్సును ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు కావున ప్రజలు ఈ నూతన బస్సు సమయ వేళలను పాటిస్తూ వినియోగించుకోవాలని కోరనైనది సూర్యాపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మార్ఫింగ్ ఫోటోలు పోస్ట్ చేయడం దిగజారుడు రాజకీయం...




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 21 నగరమేర్ నీతు కిరణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ప్రజా ప్రతినిధిపై మార్ఫింగ్ ఫోటోలు పోస్ట్ చేయడం దిగజారుడు రాజకీయానికి నిదర్శమని నగరమేరు నీతి కిరణ్ అన్నారు. సామాజిక మధ్య వాలా ద్వారా ఎమ్మెల్సీ కవిత మార్ఫింగ్ ఫోటోలనుఏఅరవింద్ ధర్మపురి ఆర్మీ అనే ఐడి తో పోస్ట్ పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే సామాజిక మధ్య మాల నుండి ఆ పోస్టులను తొలగించాలని ఇన్చార్జి కమిషనర్ ఆఫ్ పోలీస్ సింధు శర్మను మంగళవారం కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎంపీ అరవింద్ ధర్మపురి అనుచరులు విచ్చలవిడిగా కనీసం మహిళ ప్రజా ప్రతినిధి అనే గౌరవం లేకుండా మా ర్ఫింగ్ ఫోటోతో కించపరచడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నగర అధ్యక్షులు సిర్పరాజు మాజీ కార్పొరేటర్ విశాలిని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెట్ల కొమ్మలను కత్తిరించడం కారణంగా విద్యుత్ నిర్వహణలో అంతరాయం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 21 ( తెలంగాణ పత్రిక)11 కేవీ హెచ్ఎంటి నగర్ ఫీడర్ నుండి అయ్యే విద్యుత్తు ఉదయము 11: 30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు హెచ్ఎంటి నగర్ వీధి నం 2 నుండి 12, బాపూజీనగర్, సరస్వతి కాలనీ, సాయిదుర్గ. 33/11 కేవీ ఎన్ జి ఆర్ ఐ ఎస్ ఎస్ కాంప్లెక్స్, హైకోర్టు కాలనీ లో అంతరాయం,11కేవీ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ పెదచెరువు ఫీడర్, విద్యుత్తు అంతరాయం.11:30 గంటల నుండి 12:30 గంటల వరకు 33/ 11కేవీ యన్ జి ఆర్ ఐ సబ్ స్టేషన్ నుండి వెలువడే యచ్చ ఏం డబ్ల్యు ఎస్ ఎస్ బి సర్వీస్ మొదలైనవి ప్రాంతాలలో విద్యుత్తు సరఫరా లో అంతరాయం ఉంటుందని ఎం నిఖిల్ అసిస్టెంట్ ఇంజనీర్ టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ ఉప్పల్ విభాగం. తెలియజేశారు

# కాటేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి : పెద్ద కోడబ్గల్ మండలంలోని కాటేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కాస్లాబాద్ గ్రామానికి చెందిన సలీం తన స్వంత ఖర్చులతో సమకూర్చి క్రీడా దుస్తులు పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు మల్లప్ప పటేల్ , మొగుల గౌడ్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# ప్రజాపాలన గ్రామ సభల్లో ముసాయిదా జాబితా లను చదివి వినిపించి, చర్చించి ఆమోదం పొందాలి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22. మంగళవారం జుక్కల్ మండలం చిన్న గుళ్ళ, పెద్ద కోడపగల్ మండలం చిన్న దేవిసింగ్ తాండా లలో జరిగిన గ్రామ సభలలోపాల్గొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కొరకుగత ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గ్రామ సభల్లో వివరించి,చర్చించి గ్రామ సభ ఆమోదం పొందాలని తెలి పారు. ఇపుడు కొత్తగా దరఖాస్తు చేసుకున్న వాటిని తరువాత పరిశీలించడం జరుగుతుందని, దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ గ్రామ సభల్లో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూ, గ్రామీణాభివృద్ధి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దుబ్బాక వెళ్లిన బిబిపేట మండల రైతులు

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22.బీబీపేట మండల కి చెందిన రైతులు రైతు నాయకులు మంగళవారం పొగాకు పంట పండించే తీరును పరిశీలించేందుకు దుబ్బాక మండలం వెళ్లారు.దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో అక్కడి రైతులు సాగు చేస్తున్న పొగాకు తోటను బిబిపేట మండల రైతు నాయకులు పరిశీలించి రైతులతో మాట్లాడి పంట పండించే విధానం ఆ తర్వాత దాని విక్రయించే విధానం పై తెలుసుకున్నారు. వెళ్లిన వారిలో జనగామ మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, యాడారం మాజీ సర్పంచ్ వెంకట్రావు, మల్కాపూర్ మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, శంకర్ గౌడ్, ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ ప్రసాద్, మాజీ ఎంపిటిసిలు భూమా గౌడ్, లక్కర్స్ రవి, నాయకులు బాపిరెడ్డి తదితరులు వెళ్లారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 21 :ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పట్టణ సీఐ వెంకటనారాయణ సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక విజయసాయి పాఠశాలల్లో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఐ శ్రీనివాస్, ఎంఈవో నాగయ్య, పాఠశాల హెచ్ఎం కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హుల జాబితాలో పేరు లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి...

### జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు



తెలంగాణ పత్రి జుక్కల్ ప్రతినిధి: ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మంగళవారం డోంగ్లీ మండలం ధోతి గ్రామంలో గ్రామసభలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ప్రభుత్వం అమలు చేయబోతున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.అనంతరం డోంగ్లీ మండల కేంద్రంలో లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి %౦% షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు..మొఘ గ్రామంలో ధ్రువ ఆన్లైన్ షాప్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డీటీవో కార్యాలయంలో వైద్యశిబిరం..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 21 నగరంలోని డీటీవో కార్యాలయంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. కార్యాలయానికి వచ్చిన దరఖాస్తుదారులకు జిల్లా ఆప్తాల్మిక్ అధికారి హరినాథ్ నెహ్రూ, హెల్త్ సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డీటీవో ఉమామహేశ్వరరావు, ఎంఈఐలు కిరణ్‌కుమార్, రాహుల్, నిర్మల, ఏవో ప్రహ్లాద్ పాల్గొన్నారు.

## మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన మాజీ శాసనసభ్యులు పెద్ది



నర్సంపేట జనవరి 21( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు నాగేల్లి వెంకటనారాయణ అల్లుడు రావుల పరమేష్ గౌడ్ ఈరోజు ఉదయం అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ లో మరణించగా వారి సొంత గ్రామమైన హాసన్ పర్తి మండలం సూద నపల్లిలో మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..

## ట్రాన్స్ఫార్మర్స్ ఆయిల్, కాపర్ కాయల్స్ చోరీ

పోతంగాల్ (తెలంగాణపత్రిక )జనవరి 21:పోతంగల్ మండలంలోని కోడిచర్ల లిఫ్ట్ ఇరిగేషన్ కార్యాలయంలో గుర్తు తెలియని దుండగులు ట్రాన్స్ఫార్మర్ ఆయిల్, కాపర్ కాయాల్స్ దొంగలించారని ఏఈ కొట్టూరు యోగేష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఏఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సందీప్ తెలిపారు.





## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

# ఉచితంగా టై,బెల్టులు పంపిణీ...



నిర్మల్ జిల్లా లోకేశ్వరం జనవరి 21 (తెలంగాణ పత్రిక): లోకేశ్వరం మండలంలోని రాజూరా గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు గ్రామానికి చెందిన అయిటి అనిల్ తన సొంత ఖర్చులతో ఉచితంగా టై ,బెల్ట్ మరియు గుర్తింపు కార్డులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కష్టపడి చదివి గ్రామానికి మరియు పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం స్థానిక ఎస్సై అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు ఇంచుమించు బీద వారై ఉంటారని అలాంటి వారికి ఎంతో కొంత చేయూతని అందివ్వాలానే ఆశయంతో యువకుడు అనిల్ ముందుకు రావటం యువతకు ఆదర్శంగా నిలవడమే కాకుండా అభినందించదగ్గ విషయమని కొనియాడారు. అనంతరం పాఠశాల యాజమాన్యం అయిటి అనిల్ ను అభినందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మూత్తాగౌడ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవాళి విముక్తి ప్రదాత లెనిన్

## సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 21 సూర్యాపేట ప్రపంచ మానవాళి విముక్తికై కృషిచేసి ప్రపంచంలోనే తొలి సోషలిస్ట్ రాజ్యాన్ని సాధించిన మహా నాయకుడు విముక్తి ప్రదాత లెనిన్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహ రెడ్డి భవన్ లో ఐవి లెనిన్ 101వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల సంవత్సరాల నుండి కొనసాగిన దోపిడీని తుదముట్టించి సమ సమాజాన్ని నిర్మించాడని ఆయన సేవలను కొనియాడారు. మార్క్స్ శాస్త్రీయ సిద్ధాంతాన్ని ఆయన అమల్లోకి తీసుకు వచ్చారని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి సంపద ప్రజలందరికీ సమానంగా అందించాలని ఆకాంక్షించారని అన్నారు. లెనిన్ భారత స్వాతంత్ర ఉద్యమాన్ని కూడా బలపరచారని అన్నారు. ప్రపంచ శ్రామిక ప్రజలందరికీ సకల సౌకర్యాలు అందించాలని, అది సోషలిస్టు వ్యవస్థలో సాధ్యమని లెనిన్ భావించారని అన్నారు. అందుకోసం ఆయన జీవితాంతం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు జిల్లా పల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న, మేకన పోయిన శేఖర్, వీరబోయిన రవి, నాయకులు అవిర అప్పయ్య, వెలుగు మధు చేగువేరా, కంచు గట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు మండలంలో

# ప్రారంభమైన ప్రజాపాలన గ్రామ సభలు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– జనవరి 21. (తెలంగాణ పత్రిక (ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం కేంద్రం పరిధిలోని, పొనుగోడు, ఊట్ల, మట్టేవాడ, గుండెంగా, లక్ష్మీపురం, మచ్చర్ల మొదలుకొని, 10 గ్రామ పంచాయతీలలో, నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాలకు సంబంధించి అర్హులను గుర్తించేందుకు గ్రామ సభలను నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ధిదారులను గుర్తించేందుకు వీలుగా నిర్వహించారు. పొనుగోడు గ్రామపంచాయతీ గ్రామ ప్రత్యేక అధికారి, గూడూరు ఎంఇఓ రవి కుమార్ మాట్లాడుతూ.. ఈ పథకాలను 26న ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించనుందని అన్నారు. ప్రజాపాలన దరఖాస్తులు, గతంలో మీ–సేవ కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులు, కులగణన, ప్రభుత్వం వద్ద ఉన్న పేద కుటుంబాల సమాచారం ఆధారంగా లబ్ధిదారుల తాత్కాలిక జాబితా సిద్ధం చేశారు. దాని ఆధారంగా ఆయా కుటుంబాల ద్వారా సమగ్ర సమాచారం రాబట్టారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో కార్యదర్శుల సమక్షంలో వివిధ శాఖల అధికారులు, ఎంపీడీవోల సహకారంతో సర్వే నిర్వహించారు. నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారుల జాబితాను గ్రామ సభల్లో ప్రజల ముందు వెల్లడిస్తారు. అక్కడ వచ్చే అభ్యంతరాలు, అభ్యర్థనలను ఆధారంగా చేసుకొని తుది అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నారని అన్నారు. సాగుకు యోగ్యమైన భూమికి ఎకరాకు ఏడాదికి రైతుభరోసా కింద 12 వేల రూపాయలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని ఉపాధి కూలీలకు ఏటా 12 వేల రూపాయలు రెండు విడతల్లో అందించనున్నారు. నిరుడు కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పనులు చేసిన వారికే ఇందిరమ్మ భరోసా పథకం వర్తించనుంది. ఇక ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందనున్నాయి. అని ప్రజాపాలన, కులగణన సర్వేతోపాటు 2014నుంచి ఇప్పటివరకు కొత్తరేషన్ కార్డులకోసం మీసేవ ద్వారా సమర్పించిన దరఖాస్తులను సాంకేతిక సమాచారం ద్వారా అర్హులను గుర్తించారు. వాటి ఆధారంగా ఆ కుటుంబాల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. గ్రామ, వార్డు సభల్లో ఆమోదం తర్వాత కొత్తకార్డుల జారీకి చర్యలు చేపట్టనున్నారు. ఇదిలాఉండగా సర్వేలో పేర్లు రానివారు తిరిగి గ్రామ సభల్లో దరఖాస్తులు సమర్పించొచ్చునని ప్రత్యేక అధికారి జె. రవి కుమార్ తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని, ప్రజలకు వారు భరోసా కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ గోలి కోమల, గ్రామ వ్యవసాయ శాఖ అధికారి సుస్మిత, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎండి షబానా భాను, గ్రామ కార్యదర్శి విజయ, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్తుకు బానిసై జీవితాన్ని చిత్తు చేసుకోవద్దు

# యువకులు గంజాయికి బానిసలు కావొద్దు

### - గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 21, (తెలంగాణ పత్రిక):యువత మత్తుకు బానిసై నిండైన జీవితాన్ని చిత్తు చేసుకోవద్దని, యువత గంజాయికి బానిసలు కావద్దని గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మంగళవారం గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామంలో పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా ఆధ్వర్యంలో యువకులకు మత్తు పదార్థాల వ్యసనంతో కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూ గంజాయి, యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని, ఈ ప్రమాదం భారిన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని సూచించారు. వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి...

### -మండల ప్రత్యేక అధికారి దేవకీదేవి



నంగునూరు, జనవరి 21 (తెలంగాణ పత్రిక):అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అందజేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి దేవకీదేవి తెలిపారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు కొత్త రేషన్ కార్డుల కోసం 996 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, పాత రేషన్ కార్డులో కొత్తగా సభ్యుల చేర్పు కోసం 2,078 మంది దరఖాస్తులు చేసుకున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం 3,577 మంది దరఖాస్తులు చేసుకోగా వీరిలో 2,712 మంది లబ్ధిదారులు ఇంటి స్థలం కలిగి ఉన్నారని, 865 మందికి స్థలం లేదని గుర్తించామని ఆమె పేర్కొన్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు 2023- 2024 సంవత్సరంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పని చేసిన కూలీలు మాత్రమే సంవత్సరానికి 12 వేలు అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులు అని చెప్పారు. లే అవుట్ చేసిన భూములకు, నాలా కన్వర్షన్ చేసిన భూములకు, పూర్తిగా వ్యవసాయానికి యోగ్యం కాని భూములకు రైతు భరోసా రాదని, మిగితా వ్యవసాయ భూములకు యధావిధిగా రైతు భరోసా అందుతుందని ఆమె స్పష్టం చేశారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్ళను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

## ప్రారంభమైన గ్రామసభలు



తెలంగాణ పత్రిక రేగోడు: మండలంలోని చౌదర్పల్లి ,మర్పల్లి, కొండాపురం, కొత్త వన్ పల్లి, వెంకటాపురం, పెద్ద తండా గ్రామాలలో మంగళవారం రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ నరేష్ ,ఎంపీడీవో సీతారావమ్మ, ఎంపీఓ విట్టల్ రెడ్డి, ఏవో జావిద్, ఆయా గ్రామాల కార్యదర్శిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 21టీఎన్జీవోస్ అనుబంధం విద్యాశాఖ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్లను మంగళవారం విద్యాశాఖ అధికారి అశోక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎన్జీవో అధ్యక్షుడు సుమన్, విద్యాశాఖ యూనియన్ అధ్యక్షుడు అశ్విన్, ప్రధాన కార్యదర్శి శివ గౌడ్, ఏడీ నాగజ్యోతి, ఏసీ విజయ్ భాస్కర్, ట్రెజరర్? సిర్ప రాజు, నాయకులు శోభన్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం ప్రమాదాలను నివారిద్దాం.



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 21)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామంలో మంగళవారం రోజు ఎస్ పి అఖిల్ మహాజన్ ఐపీఎస్, ఆదేశానుసారం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఈరోజు కొదురుపాక ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు రోడ్డుపై వెళ్లేటప్పుడు పాటించవలసిన నియమాల గురించి స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఇట్టి అవగాహన సదస్సులో స్కూలు విద్యార్థి, విద్యార్థినిలు,పోలీస్ స్టేషన్ సిబ్బంది,స్కూలు యాజమాన్యం, పాల్గొన్నారు.

## నేడే రుద్రంగికి రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాక



సిరిసిల్ల, జనవరి 21,(తెలంగాణ పత్రిక)సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో బుధవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న నూతన రేషన్ కార్డుల మంజూరు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభలో పాల్గొంటారు

## మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సీఈఓ

నంగునూరు, జనవరి 21 (తెలంగాణ పత్రిక):జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి సి.రమేశ్ సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిషత్ కార్యాలయాన్ని మంగళవారం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా కార్యాలయానికి వచ్చిన ఆయన వివిధ తనిఖీలు చేశారు. కార్యాలయ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట జిల్లా పరిషత్తు పర్యవేక్షకుడు శ్రీధర్, సీనియర్ సహాయకుడు థాహెర్ ఖాన్ తనిఖీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్తు సిబ్బంది సీఈ ఓ రమేశ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డిపిఓ దేవకీ దేవి, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లా జడ్జి సునీత కుంచాల మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 21నిజామాబాద్ జిల్లా జడ్జి సునీత కుంచాల కలిసిశాలువాతో సన్మానించిన సీనియర్ న్యాయవాది మరియు రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్ రెడ్డి ఆకుల రమేష్ ఇతర న్యాయవాదులు సన్మానించిన వారిలో ఉన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరు గ్రామ సభలలో దరఖాస్తులు సమర్పించవచ్చు

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సా%హా%గ్వాన్**





తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల ముసాయిదా లబ్ధిదారుల జాబితాలను గ్రామ సభల్లో తెలియపరచి ఆమోదం తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం బిక్నూరు మండలం భాగీర్తిపల్లి, దోమకొండ మండలం లింగుపల్లి గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో కలెక్టర్ పాల్గొని కౌంటర్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సాగుకు యోగ్యంగా ఉన్న భూములకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూముల వివరాలు గ్రామ సభల్లో తెలియజేయాలని అన్నారు. భూమిలేని పేదలు ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉండి 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజుల పనిచేసిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద లబ్ది పొందవచ్చని తెలిపారు. కొత్త రేషన్ కార్డు ల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు వచ్చిన దరఖాస్తుల పై విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగు పథకాలకు సంబంధించి అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ గ్రామ సభలలో దరఖాస్తులు సమర్పించవచ్చునీ తెలిపారు. బిక్నూర్ మండల ప్రత్యేక అధికారిని, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత మాట్లాడుతూ, నాలుగు పథకాలు ఈ నెల 26 నుండి ప్రారంభం అవుతాయి అని, అర్హత కలవారు దరఖాస్తు చేసుకోవచ్చని, నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ నాలుగు పథకాలకు సంబంధించి ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న వారి ముసాయిదా జాబితాలను గ్రామ సభలో ఆమోదించవలసి ఉంటుందని తెలిపారు. దోమకొండ మండలంలో లింగుపల్లి గ్రామ సభలో తీసుకుంటున్న దరఖాస్తుల కౌంటర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండల తహసీల్దార్లు శివ ప్రసాద్, సంజయ్ రావు, దోమకొండ ప్రత్యేక అధికారిని , జిల్లా ఉద్యాన వన అధికారిని జ్యోతి, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, రెవిన్యూ, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి సిబ్బంది, ఆశ లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కు రోడ్డు భద్రత వారోత్సవాల లో భాగంగా రహదారి భద్రత మీద అవగాహనా కల్పించటం జరిగింది



**-వేములవాడ రూరల్ ఎస్ ఐ మారుతీ**

వేములవాడ, జనవరి 21,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో చెక్కపల్లి హై స్కూల్ విద్యార్థుల కు రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ ఐ మారుతీ తెలిపారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల కు ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రత అవగాహన ఇప్పటి నుండి కలిగి ఉండాలి అనే ఉద్దేశ్యం తో కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని,మద్యం తాగి వాహనాలు నడపవద్దు అని, రాంగ్ రూట్ లో వాహనం నడపటం, ట్రిపుల్ రైడింగ్ చేయరాదు అని, రహదారి ప్రమాదాలతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు అని, మైనర్ విద్యార్థులు ఎట్టి పరిస్థితి లో వాహనాలు నడపవద్దు అని వాహనాలు నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే వారి తల్లి తండ్రులు కూడా చట్ట రీత్యా శిక్షార్హులు అవుతారు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వేములవాడ రూరల్ మండల ఎం ఈ వో కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

## గ్రామ సభలో పాల్గొన్న ఆర్మూర్ ఎమ్మెల్యే...





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి21ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మంగళవారం నాడు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్నారు అమ్రాద్,ఆంధ్రణగర్,చిమ్రాజ్ పల్లి,కుద్వన్ పూర్,ఆలూరు గ్రామాల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచాయితీ కార్యదర్శులకు,అధికారులు రాజకీయ ఒత్తిలకు అనర్హుల పేర్లు రాశారని, మొత్తంకి భూములు భూములు లేని పేదలు పెన్షన్ లేని కుటుంబాలని కాకుండా ఇందిరమ్మ ఇండ్లకు, రేషన్ కార్డు లు అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు పేరు రాసుకున్నట్టు తెలుస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులకు మాత్రమే తక్షణమే ఇండ్లు ఇవ్వాలని ఎన్ని చెప్పినా,ఎన్ని సార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించిన ప్రభుత్వ తీరు మారడం లేదు అని పేదవాడి కల ఇల్లు ఉండటం అని అది కలగానే మిగులుతుంది అని అనర్హులకు ఇస్తే ప్రజలు ప్రశ్నించాలని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నారు.

## తల్లి మందలించిందని బాలుడి ఆత్మహత్య...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 21 తల్లి మందలించిందని బాలుడు ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన నగరంలోని నాలుగో టౌన్? పోలీస్? స్టేషన్? పరిధిలో చోటు చేసుకుంది. మహాలక్ష్మినగర్‌కు చెందిన బాలుడిని స్కూల్‌కు వెళ్లాలని తల్లి మందలించింది. మనస్థాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 2వ,వార్డులో రామేశ్వర్ పల్లి లో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, కార్యక్రమం...





**-మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22.మంగళవారం కామారెడ్డి పట్టణంలోని రామేశ్వర్ పల్లి 2వ, వార్డులో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన, రైతు భరోసా. రేషన్ కార్డులు. ఇందిరమ్మ ఇల్లు. కార్యక్రమంలోని,పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియా ఆదికారులతో మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ ప్రజలకు దిమాగ ఉంటుంది అలాగే రేషన్ కార్డులో పేర్లు లేని వారు దిగులు చెందవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలోని,మున్సిపల్ కమిషనర్ స్పందన, వార్డు కౌన్సిలర్,సుతారి రవి. స్పెషల్ ఆఫీసర్,వార్డు ఆఫీసర్,

## సదాశివపేట మండలం లోని నాగ్సాన్ పల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం



( తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట జనవరి 21)ఎంపీ ఓ సంతోష్ కుమార్ లబ్ధిదారుల నుండి వినతి పత్రాలను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్ మోహన్ ఆంజనేయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షులుమహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన అమిగోస్ విద్యా సంస్థల అధినేత మూస్కు రమణ రెడ్డి



తెలంగాణ పత్రిక సంగారెడ్డి 2025 జనవరి 2 తనకు కరీంనగర్ , ఆదిలాబాద్,నిజామాబాద్,మెదక్ నుండి రానున్న పట్టా భద్రుల నియోజవర్గం నుండి ఎమ్మెల్సి గా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరిన మూస్కు రమణ రెడ్డి. ఉత్తర తెలంగాణ పట్టాభద్రుల కోటాలో అవకాశం ఇప్పించండి త్వరలోతెలంగాణలో జరగబోయే పట్టా భద్రుల నియోజక వర్గం నుండి తనకు కాంగ్రెస్ తరుపున అవకాశం కల్పించాలని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను అమిగోస్ విద్యా సంస్థల చైర్మన్ ముస్కు రమణారెడ్డి. రాబోయే కరీంనగర్ నిజామాబాద్ – ఆదిలాబాద్ –మెదక్ జిల్లా ల నుండి పట్టా భద్రుల సమస్యల పై గత కొంతకాలంగా పని చేసుకుంటూ వస్తున్నానని, తాను ముందు నుంచి కాంగ్రెస్ అభిమానిగా ఉన్న తాను ఉత్తర తెలంగాణ పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ పరంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, అప్పటి వరకు క్షేత్ర స్థాయిలో పని చేసుకోవాలని సూచించారు. అయితే తన అభ్యర్థిత్వం పట్ల రమణారెడ్డి ఇప్పటికే , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ లను కలిశారు. ఖచ్చితంగా తనకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందనే ధీమాతో ఉన్నారు.

## బోయినపల్లి మండలంలోని కొన్ని గ్రామాలలో విజయవంతంగా ముగిసిన గ్రామసభలు..



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి,, 21)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లోని కొన్ని గ్రామాలలో గ్రామ సభ నిర్వహించి ప్రజా పాలనలో భాగంగా కొత్తపేట,దుంద్రపల్లి,దేశాయిపల్లి,మర్లపేట,రామన్నపేట,రత్నంపేట, గుండన్నపల్లి, గ్రామాల వారిగా గ్రామ సభలు తేది:21.01.2025 రోజున రేషన్ కార్డ్స్,రైతు భరోసా పథకము,ఇందిరమ్మ ఇండ్ల పథకము మరియు ఇందిరమ్మ ఆత్మీయ బరోసా పథకములు విజయవంతముగా పూర్తి కావడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సి.ఇ.ఓ యస్.వినోద్, మండల ప్రత్యేక అధికారి, యం పి డి ఓ బీమా జయ శీల , కె నారాయణ రెడ్డి మండల తాహసీల్దార్, యం పి ఓ శ్రీధర్ , కె ప్రణిత మండల వ్యవసాయ అధికారి, మండల రక్షక భట అధికారి బోయినిపల్లి ,గ్రామాల ప్రజలు లబ్దిదారులు మరియు గ్రామ పంచాయితీ కార్యదర్శి,లు పాల్గొన్నారు .

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రెండవ వార్డు క్యాసారంలో గ్రామసభ




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 21, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డ్ క్యాసారంలో మంగళవారం ప్రజా పాలన వార్డు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కేసారం వార్డ్ సభ్యుల నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులైన వారి నుంచి అప్లికేషన్లను, లబ్ధిదారుల పేర్లు తీసుకున్నారు. ఈ ప్రజా పాలన వార్డు సభకి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ టౌన్ ప్రెసిడెంట్ మునగారి రాజు, వార్డు కౌన్సిలర్ బాలమణి, గజ్వేల్ మండల ప్రెసిడెంట్ బయ్యారం మల్లారెడ్డి, గజ్వేల్ పట్టణ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, కొండల్ రెడ్డి, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కప్ప భాస్కర్, మల్లారెడ్డి, కుమ్మరి శ్రీను, వడ్డరం లక్ష్మి, అస్గర్, మున్సిపల్ అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం....



కొండపాక, జనవరి 21, (తెలంగాణ పత్రిక): కొండపాక మండల కేంద్రంలో మంగళవారం రోజున నిరుపేద కుటుంబానికి చెందిన బుడగ జంగాల కాలనీలోని వాన రాశి రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి ఆ నిరుపేద కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటానని స్పష్టం చేశారు.

# పిరమిడ్ మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి...

( తెలంగాణ పత్రిక సంగారెడ్డి జనవరి21)సైబర్ మోసగాళ్ళు పన్నిన ఉచ్చులో పడొద్దు. : తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరిక.ఈ సందర్భంగా సైబర్ సెల్ డియస్పి వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖాగోయల్ ఐపియస్. ఆదేశానుసారం, తెలంగాణలోని వివిధ జిల్లాల్లో క్రిప్టోకరెన్సీలు, వ్యవసాయ, దుస్తువులు, మూలికలు, ఆరోగ్యం, గృహోపకరణాలు వంటి ఉత్పత్తులను అమ్మడం అనే ముసుగులో అమాయక పెట్టుబడిదారులను లక్ష్యంగా చేసుకుని పిరమిడ్ మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాల విపరీతంగా పెరుగుతున్నాయి. సైబర్ మోసగాళ్ళు వాస్తవయం లేని రోజువారీ ఆదాయం లేదా కొత్త సభ్యులను చేరుస్తూ గొలుసు వ్యాపారంలోనికి తీసుకురావడం కమీషన్లు ఇస్తామని హామీ ఇస్తున్నారు, బాధితులను పోంజీ పథకాలలోకి ఆకర్షిస్తూ.. అమాయక ప్రజలను సైబర్ బాధితులుగా మారుస్తున్నారు. ఇలాంటి మల్టీ లెవెల్ మార్కెటింగ్ వ్యాపారాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ప్రజలు ఇలాంటి మోసపూరిత మల్టీ లెవెల్ మార్కెటింగ్ వ్యాపారాలకు దూరంగా ఉండాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా హెచ్చరించడం జరుగుతుంది అన్నారు. ఈ తరహా మోసాలు చేసే విధానంఈ మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలు నిజమైన, లాభదాయకమైన వ్యాపార కార్యకలాపాలు లేకుండా, పాత పెట్టుబడిదారులకు చెల్లించడానికి కొత్త పెట్టుబడులపై ఆధారపడతాయి. పిరమిడ్ పైభాగంలో ఉన్నవారు మాత్రమే గణనీయమైన ప్రయోజనాలను పొందుతారు, ఎక్కువ మంది పెట్టుబడిదారులు కష్టపడి సంపాదించి, ఇందులో పెట్టుబడి పెట్టి డబ్బును కోల్పోతారు.ఈ పథకాలలో ఎక్కువ శాతం విదేశాలలో పనిచేసే వారు కీలకంగా ఉంటారు., ఇటువంటి నిధులు జాతీయ వ్యతిరేక కార్యకలాపాలకు మళ్లించబడతాయనే ఆందోళనలను పెచుతున్నాయి.తీసుకోవలసిన జాగ్రత్తలుతప్పుడు వాగ్దానాల పట్ల జాగ్రత్త లగ్జరీ కార్లు, విదేశీ పర్యటనలు మరియు అధిక రాబడి కేవలం మిమ్మల్ని ఆకర్షించడానికి మోసగాళ్ళు పన్నిన ఉచ్చు అని గుర్తించాలి. నిజమైన వ్యాపారాలు ఎప్పుడూ రాత్రికి రాత్రే సంపదలు అధిక లాభాలు వాస్తాయని వాగ్దానం చేయవు. కంపెనీ పేర్లు మరియు పథకాలను గుర్తించండి మోసగాళు ృతరచుగాపెట్టుబడిదారులను మోసం చేయడానికి పేరు పొందిన కంపెనీల పేర్లను దుర్వినియోగం చేస్తారు. అట్టి కంపెనీని గుర్తించడానికి కంపెనీ యొక్క అధికారిక అవుట్‌లెట్ లేదా కార్యాలయాన్ని సందర్శించండి. చేరింగ్ చైన్‌లను నివారించండి ఆదాయం సంపాదించడానికి కొత్త సభ్యులను నియమించుకోవాల్సిన ఏ పథకంలోనూ పెట్టుబడి పెట్టవద్దు.విజ్ఞాపన సెమినార్లు లేదా కార్యక్రమాలకు హాజరు కావద్దు మోసగాళ్ళు సంభావ్య పెట్టుబడిదారులను తప్పుదారి పట్టించడానికి ప్రేరణాత్మక చర్చలు, ఆకట్టుకునే ఈవెంట్‌లు మరియు ప్రెజెంటేషన్‌లను ఉపయోగిస్తారు. సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉండండి వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ లేదా అటువంటి పథకాలను ప్రోత్సహించే ఇతర సమూహాలలో చేరకుండా ఉండండి. ఈ ప్లాట్‌ఫారమ్‌లు బాధితులను తారుమారు చేయడానికి మరియు ఉచ్చులోకి లాగడానికి ఉపయోగించబడతాయి. మీ వ్యక్తిగత డేటాను రక్షించుకోండి.అటువంటి పథకాలతో అనుసంధానం చేయబడిన అనుమానాస్పద ఫైల్‌లు, లింక్‌లు లేదా యాప్‌లపై క్లిక్ చేయవద్దు. వీటిలో మీ సున్నితమైన సమాచారాన్ని దొంగిలించడానికి రూపొందించబడిన మాల్వేర్ ఉండవచ్చు. క్రిప్టోకరెన్సీని పూర్తిగా పరిశోధించండివిలువలేని క్రిప్టోకరెన్సీలకు కృత్రిమ డిమాండ్‌ను సృష్టించే మోసపూరితపంప్-అండ్-డంప్ స్కీమ్‌లలి గురించి తెలుసుకోండి. క్రిప్టోకరెన్సీలకు ప్రోత్సహించే, గుర్తించబడిన వినియోగదారులపై కేసులు నమోదు చేయడం జరిగింది. నియంత్రణ వెబ్‌సైట్‌లలో చట్టబద్ధతను క్రాస్-చెక్ చేయండిలి:- సమ్మతిని నిర్ధారించడానికి కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ లేదా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాతో పథకాలను ధృవీకరించండి. ధృవీకరణ లేకుండా ఎప్పుడూ డబ్బును డిపాజిట్ చేయవద్దువారి విశ్వసనీయతను పూర్తిగా



ధృవీకరించకుండా ఏ వ్యక్తి లేదా ఖాతాకు డబ్బును బదిలీ చేయవద్దు.ఎర్ర జెండాల పట్ల అప్రమత్తంగా ఉండండిఉత్పత్తి లేదా సేవా అమ్మకాల కంటే సభ్యుల నియామకాన్ని నొక్కి చెప్పే ఏదైనా పథకం పిరమిడ్ పథకం కావచ్చు.నిధుల మోసపూరిత వినియోగంఅటువంటి పథకాలు చట్టవిరుద్ధమైన లేదా దేశ వ్యతిరేక కార్యకలాపాలకునిధులుసమకూర్చవచ్చని గుర్తుంచుకోండి, ఇది జాతీయ భద్రతకు ముప్పు కలిగిస్తుంది.ఇతరులకు అవగాహన కల్పించండి కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో ఈ మోసాల నుండి కూడా రక్షించబడ్డారని నిర్ధారించుకోవడానికి ప్రమాదాలను చర్చించండి.ఇటువంటి పథకాలలో పెట్టుబడి పెట్టమని ప్రజలను ఆకర్షిస్తున్న నేరస్థులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.ఈ తరహా మోసాలలో (సైబర్ క్రైమ్స్) కొన్ని ప్రైవేట్ సంస్థలు యాప్ లను తయారు చేసి, సభ్యులను చేర్పించడం, పెట్టుబడులు పెట్టడం తద్వారా నగదు కొట్టేయడం చేస్తాయి. తస్మాత్ జాగ్రత్త. అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం ఇవ్వండిలి:- మీ చుట్టూ ప్రక్కల ఏదైనా మోసం జరుగుతున్నట్లు గుర్తించినట్లయితే, వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి

## గజ్వేల్ మండలం అక్కారంలో గ్రామసభ...




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 21, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ మండల పరిధిలోని అక్కారం గ్రామంలో మంగళవారం ప్రజా పాలన గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా అకారం గ్రామస్తుల నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులైన వారి నుంచి అప్లికేషన్లను, లబ్ధిదారుల పేర్లు తీసుకున్నారు. ఈ ప్రజా పాలన గ్రామ సభకి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, గజ్వేల్ వ్యవసాయ కమిటీ డైరెక్టర్ బుడిగె యాదగిరి ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులతో కలిసి హాజరయ్యారు. అధికారులకు గ్రామస్తులు తమకు కావలసిన పథకాల కోసం దరఖాస్తులను అందజేశారు. గజ్వేల్ మండల అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ప్రమాదవశాత్తు పేలిన ట్రాన్స్ఫార్మర్



**- ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలు ఆర్పివేత**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22.పట్టణంలోని సిరిసిల్ల రహదారిలో రాజీవ్ పార్క్ పక్కన ఉన్న 33/11 సబ్‌స్టేషన్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదవశాత్తు పేలింది. ఈ సబ్‌స్టేషన్ సిరిసిల్ల కరీంనగర్ కు వెళ్లే రోడ్డు కు పక్కనే ఉండడంతో వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఒకవైపు రోడ్డును మూసివేశారు. సబ్ స్టేషన్‌కు అరకిలోమీటర్ మేర వాహనదారులను, పాదచారులను ఎవరినీ వెళ్లనివ్వలేదు. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఆయిల్ వస్తూ మంటలు ఎగిసి పడుతుండడంతో ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలు అర్పేశారు. ఈ సబ్‌స్టేషన్ పక్కనే రైస్‌మిల్ ఉండడంతో మంటలు అటువైపు వ్యాపించకుండా ఫైర్ సిబ్బంది జాగ్రత్తలు తీసుకున్నారు.

## ఫిబ్రవరి 2 న. జరిగే మాదిగ విద్యార్థి యువ గర్జన ను జయప్రదం చేయండి...



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) జనవరి 21.ములుగు జిల్లా వెంకటాపురం మండలం మరికాల గ్రామపంచాయతీ ఆవరణంలో జరిగిన మాదిగ జేఏసీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాదిగ జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షులు అంబాల మురళి ముఖ్యఅతిథిగా పాల్గొని ఫిబ్రవరి 2న ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఆర్ట్ కాలేజీ మైదానంలో జరిగే మాదిగ విద్యార్థి యువగర్జన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం అంబాల మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు 12% రిజర్వేషన్ డిమాండ్ చేస్తూ డా"పిడమర్తి రవి నాయకత్వంలో ఉద్యమిస్తున్నామని తెలిపారు అలాగే వెంకటాపురం మండల మాదిగ జేఏసీ అధ్యక్షుడిగా మరికాలకు చెందిన యాసం సతీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రం అందించారు.భద్రాచలం అసెంబ్లీ అధ్యక్షుడిగా తోకల అంజి ని ప్రకటించారు ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు %ష్ట్ర%అంబాల మురళి తోపాటు సంఘం జిల్లా కార్యదర్శి మండల ఇన్చార్జి యాసం శ్రీను యాసం బతకయ్య శ్రీరామ్ మూర్తి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో గందరగోళం..!

- తప్పులతడకగా ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డుల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితా
- జాబితాలో పేర్లు లేని అర్హుల ఆగ్రహం, ఆందోళన
- అన్ని జాబితాలలో అనర్హులకే చోటు కల్పించిన అధికారులు
- అర్హులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించిన అధికారులు

తొగుట, జనవరి 21, (తెలంగాణ పత్రిక)ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, రైతు భరోసా పథకం, నూతన రేషన్ కార్డుల ఎంపిక ప్రక్రియ తప్పులతడకగా తయారైంది. తొగుట మండల పరిధిలోని లింగాపూర్ లో మంగళవారం నిర్వహించిన గ్రామ సభ గందరగోళంగా మారింది. వివిధ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో అనర్హులకు జాబితాలో చోటు కల్పించడం పట్ల అర్హులు ఆగ్రహం వ్యక్తం చేసి అధికారులను నిలదీశారు. అనర్హులతో జాబితాను తప్పుల తడకగా రూపొందించారని అర్హుల సంగతి ఏంటిదని ఆందోళన చేపట్టారు. అర్హులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అర్హులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని అధికారులు చెప్పడంతో ఆందోళన సద్దుమణిగింది. ఇండ్లు లేని, కిరాయి ఇండ్లలో నివాసం ఉంటున్న లబ్ధిదారులకు జాబితాలో చోటు కల్పించకపోవడం, భూమిలేని వ్యవసాయ నిరుపేద కూలీలకు చోటు కల్పించాల్సిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో 90 శాతం లబ్ధిదారులు వ్యవసాయ భూములు ఉన్న వారికి చోటు కల్పించారని, అర్హులకు రేషన్ కార్డు జాబితాలో స్థానం కల్పించలేదని నిజమైన అర్హులు ఆందోళన చెంది, ఆవేదం వ్యక్తం చేసి అధికారులను ప్రశ్నించడంతో గ్రామ సభలో గందరగోళం నెలకొంది. గ్రామ సభలో అధికారులు చదివి వినిపించిన అనర్హుల జాబితా ప్రకారం అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు అయితే, అర్హులకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉంది. అదేవిధంగా రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు స్థానిక సంస్థల ప్రతినిధులు అధికారులు ప్రచారం చేస్తున్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు దూరమయ్యే ప్రమాదం పొంచి ఉంది. అర్హుల ఆగ్రహ జ్వాలలు గ్రామస్థాయి నుండి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయికి వ్యాపించి ప్రభుత్వ మనుగడకే ప్రమాదకరంగా మారే అవకాశం లేకపోలేదు. ఇలాంటి తప్పులతడక జాబితాతో అధికారులు ముందుకెళ్తే మాత్రం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం ఎదురు కాక తప్పదు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు, అధికారులు సమన్వయంతో ముందుకెళ్లి గ్రామ, పట్టణ స్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి పథకానికి పారదర్శకంగా అర్హుల జాబితాను రూపొందించి అమలు చేస్తే ప్రభుత్వానికి, అధికారులకు ప్రజల్లో ప్రతిష్ట పెరుగుతుంది. ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ఆ దిశగా ఆలోచించి ముందుకెళ్తే ప్రజల్లో అర్హులైన లబ్ధిదారులకు మేలు చేకూరడంతో పాటు గ్రామాలలో, పట్టణాలలో నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అభిమానులకు ప్రజల్లో ఆదరణ, నమ్మకం పెరిగే అవకాశం ఉంది. మంగళవారం లింగాపూర్ లో నిర్వహించిన





గ్రామసభలో తహసిల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ అశోక్ కుమార్, రికార్డు అసిస్టెంట్ సందీప్, ఏఈఓ సాయికుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాములు, టెక్నికల్ అసిస్టెంట్ తిరుపతిరెడ్డి, పీసీలు పరమేశ్వర్, భాను, రికార్డ్ అసిస్టెంట్లు హరి, బాబు, అంగన్వాడీ టీచర్లు దేవమ్మ, బాలమణి, ఆశా వర్కర్లు శారద, సునంద, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సురేందర్ రెడ్డి, భాను, బిక్షపతి, పద్మ, లక్ష్మి మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మీ పాలనలో ఎప్పుడైనా గ్రామ సభలు పెట్టారా..!?

- ప్రతాప్ రెడ్డికి దమ్ముంటే కేసీఆర్ ను గజ్వేల్ కు రప్పించాలి..!
- నమ్మి ఓటేస్తే ఫాంహౌజ్ లో పడుకోవడమేంటి..!?
- కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ఇక్కడి సమస్యలు పరిష్కరించాలి..!
- ప్రజలకు అందుబాటులో ఉండకుండా ప్రభుత్వ సదుపాయాలు పొందుతున్న కేసీఆర్..!
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 21, (తెలంగాణ పత్రిక):పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎప్పుడైనా గ్రామసభలు పెట్టారా అని, గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు కేసీఆర్ ను నమ్మి ఓట్లు వేస్తే ఆయన ఫామ్ హౌస్ లో పడుకోవడమేంటని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ నిలదీశారు. గజ్వేల్ ప్రజలు ప్రతాపరెడ్డిని చీకొట్టినప్పటికీ అతనిలో మార్పు రాలేదని, స్వయం ప్రకటిత నేతగా ప్రతిరోజు గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జినని చెప్పుకుంటూ కాంగ్రెస్ పార్టీని విమర్శించడంలో అర్థం లేదని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. మంగళవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతాపరెడ్డి ఏ పార్టీలో అడుగుపెడితే ఆ పార్టీ భూస్థాపితం అవుతుందని, గతంలో జరిగిన పలు సంఘటనలను సర్దార్ ఖాన్ గుర్తు చేశారు. ముఖ్యంగా గజ్వేల్ ప్రజలు కేసీఆర్ కు నమ్మి ఓటేస్తే పత్తా లేకుండా పోయినట్లు ఎద్దేవా చేశారు. ఇక్కడి సమస్యలు పరిష్కరించాల్సిన కేసీఆర్ ఫాంహౌజ్ కే పరిమితం కాగా, ఎలాంటి అర్హత లేని ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూర్చొని రాష్ట్ర అభివృద్ధిని జీర్ణించుకోలేక, ప్రజా పాలన నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించడం నిత్య కృత్యమైందని ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గజ్వేల్ కు ఒరగబెట్టిందేమీ లేదని, కేవలం కమీషన్ల కోసమే భవనాలు రోడ్లు నిర్మించి పేదల సంక్షేమాన్ని పక్కన పెట్టినట్లు చెప్పారు. పేదలు గత పదేండ్లుగా డబల్ బెడ్ రూం ఇండ్ల కోసం ఎదురుచూస్తుండగా, మున్సిపల్ పై అధికారం, పెత్తనం కోసం లాటరీ పద్ధతిలో కేటాయించి కూడా ఇండ్లు ఇవ్వలేని దుస్థితి ఏర్పడడానికి ప్రధాన కారకుడు ప్రతాపరెడ్డి అని తెలిపారు. అంతేకాకుండా రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయినప్పటికి బాధితులను ఆదుకున్న పాపాన పోని హరీష్ రావు, ప్రతాపరెడ్డి ఏ ముఖం పెట్టుకొని ఊకదంపుడు ఉపన్యాసాలు మాట్లాడుతున్నారని నిలదీశారు. గజ్వేల్ ను అన్ని రకాల



దోచుకున్న ఈ నేతలు స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఊసరవెల్లుల్లాగా విమర్శలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఏడాది దాటినా ప్రజల్లోకిరాని కేసీఆర్ ప్రభుత్వ సదుపాయాలు పొందుతున్నారని, ప్రతాపరెడ్డికి దమ్ముంటే కేసీఆర్ ను బయటకు రప్పించి గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటనలు చేయించాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతుండడంతో బిఆర్ఎస్ నేతలు ఆత్మ రక్షణలో పడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే వారు జైలుకెళ్లడం ఖాయమని పేర్కొన్నారు. పద్ధతి మార్చుకోని పక్షంలో త్వరలోనే ప్రతాపరెడ్డి అవినీతి, అక్రమాల బండారం బయటపెడతామని సర్దార్ ఖాన్ హెచ్చరించారు.

# ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 21రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ,ఆర్డీవో కృష్ణా రెడ్డి,డిఆర్ డివో నాగిరెడ్డి తో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు.రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు.మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు,అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు.కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు.అదేవిధంగా గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు,ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, ఇస్తామన్నారు.గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి 12000 ఇవ్వబోతున్నాము.మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతోకట్టిస్తామన్నరు.ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలోఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి, ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు.ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయి ఈ జనవరి 26 కు కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం.ఎలక్షన్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం.గ్యాస్



సిలిండర్లు 500 కే ఇస్తున్నామన్నారు.ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సోనియా గాంధీ,రాహుల్ గాంధీ ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు.

## ప్రజా పాలన వార్డు సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 21యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని మొదటి వార్డులో నిర్వహించిన ప్రజా పాలన వార్డుసభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ళు,రైతు భరోసా,ఆత్మీయ భరోసా,రేషన్ కార్డుల కు సంబంధించిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందజేయాలని సంకల్పం తో ఈ ప్రజా పాలన ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు..

## ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక



### - అధ్యక్షులుగా బర్కుటం తిరుపతి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 21 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీని మంగళవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుమండల అధ్యక్షులుగా బర్కుటం తిరుపతి ప్రధాన కార్యదర్శిగా శనిగరపు నరేష్ ఉపాధ్యక్షులుగా జోగు జగన్ ఇరిగి సందీప్ అక్కి మహిపాల్ కార్య దర్శులుగా ఇరిగి పర్శ రాములు గద్దల గణేష్ సంయుక్త కార్యదర్శులుగా గుండెల్లి కళ్యాణ్ కుమార్ పంగా బాలరాజు ప్రచార కార్యదర్శిగా కుడెల్లి భరత్ కుమార్ లను నియమించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు అవునూరి ప్రభాకర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ ఎలాగందుల బిక్షపతి ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కనపురం లక్మన్ జిల్లా నాయకులు మంగలి చంద్రమౌళి ఇరిగి బాను ఎర్రోళ్ల శంకర్ తోపాటు అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన...

**-గడిచిన 10 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం**

**-ఈనెల 26 నుండి 4 పథకాలు**

**-త్వరలో రెండు కోట్ల రూపాయలతో చిత్తలూరు నుండి హైవే వరకు రహదారి**

**- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్**

తెలంగాణ పత్రిక, నల్లగొండ జనవరి 21:సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు.రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు లబ్ధిదారుల ఎంపికకై నిర్వహిస్తున్న గ్రామసభలలో భాగంగా, మంగళవారం ఆయన శాలిగౌరారం మండలం ,వంగమర్తి లో నిర్వహించిన గ్రామసభకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల కు గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశించిన నేపధ్యంలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.ఈ గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఏర్పాటైన సమయంలో 17,000 కోట్ల రూపాయల మిగులు బడ్జెట్ ఉండేదని, అయితే గడిచిన 10



సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని,ఒక్కరికి కూడా రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు ,యువత, రైతులు ,విద్యార్థులు ఇలా సమాజంలోని అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని ప్రజాపాలన కొనసాగించాలని నిర్ణయించడం జరిగిందని ,అందుకే అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన చేస్తున్నట్లు చెప్పారు.ఇందులో భాగంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి ఆయా పథకాలకు దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని, అర్హులైన వారి పేర్లను గ్రామసభల ద్వారా చదివి వినిపించి గ్రామసభల ఆమోదం పొందిన తర్వాత వారికి ఆయా పథకాల కింద లబ్ధి చేకూరుస్తున్నట్లు తెలిపారు. జాబితాలో ఎవరి పేర్లైనా రాకుంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ఆయా పథకాలకు మళ్ళీ



దరఖాస్తు చేసుకోవచ్చని, గ్రామసభలోనే దరఖాస్తు సమర్పించవచ్చని, ఒకవేళ ఎవరైనా గ్రామ సభకు రానివారు ఉంటే ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజాపాలన మీ- సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, ఆత్మీయ భరోసాను అర్హులైన అందరికీ ఇవ్వడం జరుగుతుందని,అందువల్ల ఎవరు చింతించాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.అభివృద్ధిలో భాగంగా చిత్తలూరు నుండి హైవే వరకు రెండు కోట్ల రూపాయలతో రహదారి మంజూరు అయిందని త్వరలోనే పనులు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, శాలిగౌరారం ప్రత్యేక అధికారి ,ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మన్య నాయక్, ఎంపీడీవో ఇతర అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జగదాంబ తండా లో గ్రామ సభ...

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 21 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం జగదాంబ తండా గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున గ్రామసభ నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మండల తహసిల్దార్ భూపతి ఏ ఈ ఓ ఏఎంసి చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి డైరెక్టర్ భూక్య విఠల్ మరియు పాక్స్ డైరెక్టర్ రాగుల అంజిరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిశెట్టి తిరుపతి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జగదాంబ తండా గ్రామంలో నిర్వహించిన గ్రామసభ ముఖ్య ఉద్దేశం జనవరి 26 రోజున రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ పథకాలు కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 భరసో పతకాలపై ప్రజల అనుమానాలను నివృత్తి చేశారు ఇట్టి పథకాలు అర్హులైన వారికి కులగణన సర్వే ఆధారంగా దక్కనున్నాయని పేర్కొన్నారు అర్హులు



అయి ఉండి కూడా పథకాలు రానివారు నిరుత్సాహ పడకుండా మళ్లీ గ్రామ పంచాయతీ కార్యాలయాలలో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించిందని వారు అన్నారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# కవలల మగ దూడలను జన్మనిచ్చిన ఆవు...

కోటగిరి (తెలంగాణా పత్రిక) జనవరి 21.కోటగిరి మండలంలోని సుద్దులం గ్రామానికి చెందిన కడపల లక్ష్మణ్ అనే పాడి రైతు ఆవు మంగళవారం తెల్లవారుజామున రెండు కవల మగ దూడలు జన్మనిచ్చింది.రెండు దూడలతో పాటు తల్లి ఆరోగ్యంగా ఉందని రైతు తెలిపారు. ఈ ఆవు ఓకే ఈతలో రెండు మగదూడలు ఒకే రంగుతో పుట్టడంతో చుట్టు పక్కల గ్రామాల పాడి రైతులు చూసి చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఈ రెండు మగధూడలు వ్యవసాయానికి పనికొస్తాయని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ ఆవు ఈ ఈతతో 5 ఈత ఉంటుందని రైతు అన్నారు. రైతు ఆవు తెల్లవారుజామున ఈనిందని రెండు మగదూడలు ఓకే ఇతలో రెండు మగదూడలు జన్మనిచ్చిందని సమాచారం ఇవ్వడంతో ఆ రైతు ఇంటికి వెళ్లి ధనుర్వాతం రాకుండా పుట్టిన దూడలకు 24 గంటల్లోపు టీటీ ఇంజక్షన్ ఇవ్వాలి కాబట్టి ఈ దూడలకు మండల పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ సలహా



సూచనల మేరకు టీటీ ఇంజక్షన్ ఇవ్వడం జరిగిందని గోపాలమిత్ర గాయక్వాడ్ రాము తెలిపారు. రెండు కవలల మగ దూడల ఆవు యజమాని లక్ష్మణ్ పాత్రికేయులతో మాట్లాడుతూ... రెండు కవలల మగ దూడలు ఆవు ఆరోగ్యంగా ఉన్నాయని పాత్రికేయులతో తెలిపారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ మూర్తుల కళ్యాణోత్సవం నిర్వహించిన భక్తులు

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22.మాచారెడ్డి మండలంలోని చుక్క పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ మూర్తుల కళ్యాణోత్సవం మంగళవారం భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించరు. ఈ ఉత్సవ మూర్తుల కళ్యాణ మహోత్సవానికి హైదరాబాదుకు చెందిన భక్తులు తాము మొక్కుకున్న కోరికలు నెరవేదినందున మొక్కుబడిగా ఈ కల్యాణోత్సవాన్ని జరిపించుకున్నారనీ ఆలయ ఈవో శ్రీధర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కు పాలాభిషేకం చేసిన మున్సిపల్ కార్మికులు...

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22. కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ లో పనిచేసే కార్మికులకు ఈ.పీ.ఎఫ్, ఈ.ఎస్.ఐ లు, అలాగే వేతనం ఇచ్చారని, అందరికీ సమాన పనికి సమాన ఇచ్చారని సి.ఐ.టి.యు మున్సిపల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజనర్సు జిల్లా కార్యదర్శి మహబూబ్, ప్రభాకర్,మాట్లాడుతూ వారం రోజుల క్రితమే, చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి స్పందించి సుమారు నాలుగు సంవత్సరాల నుంచి బకాయిపడ్డ ఇపిఎఫ్, ఇఎస్ఐ లు, అందరికీ మూడు నెలల జీతం ఇవ్వడం జరిగింది. అలాగే పాత కొత్త తేడా లేకుండా అందరికీ సమాన వేతనం చేశారని. మున్సిపల్ కార్మికుల తరఫున చైర్ పర్సన్ కు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి, సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, కాట్రియాల ప్రభు, దీపక్, దీవెనమ్మ, శివ రాజవ్వ, భూలక్ష్మి, ఎల్లవ్వ, లక్ష్మి కార్మికులందరూ పాల్గొన్నారు సుమారు 400 మంది కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి వధువుల పాలిట వరం...

### - ఎమ్మెల్యే మురళీ నాయక్.

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 21: ప్రభుత్వం అందజేసే కళ్యాణ లక్ష్మి సహాయం వధువుల పాలిట వరమని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన16 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ నాన్న కోట తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం ఎప్పటికప్పుడు పెళ్లింటిలో సంతోషాలు నింపడానికి కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ ఏఎంసీ డైరెక్టర్లు కొట్టం మహేందర్,కొట్టం రాము జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్,



చిన్నాల కట్టయ్య యాదవ్,ఇనుగుర్తి గ్రామా ధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి,వల్లంల మురళి,వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న 71 సెల్‌ఫోన్ల అప్పగింత...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 21ప్రతిఒక్కరూ సెల్‌ఫోన్ల వాడకంలో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని అదనపు పోలీస్ కమిషనర్ బస్వారెడ్డి సూచించారు. ఇటీవల సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు సోమవారం నగరంలోని సీపీ కార్యాలయంలో 71 ఫోన్లను తిరిగి అప్పగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరైనా సెల్‌ఫోన్లు పోగొట్టుకుంటే వెంటనే స్థానిక పోలీసులకు పిర్యాదు చేయాలని సూచించారు. ఫోన్లను రికవరీ చేయడంలో కృషి చేసిన కానిస్టేబుల్ మాన్‌సింగ్, మహిళా కానిస్టేబుళ్లు అనూషా, సుష్మలకు ప్రశంసాపత్రాలు అందజేశారు



## అర్హత కలిగిన ప్రతి ఒక్కరు గ్రామసభలు దరఖాస్తు సమర్పించవచ్చు



ఎలిగేడు, జనవరి21, (తెలంగాణ పత్రిక)- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గ్రామసభలు ఎలిగేడు మండలంలో మంగళవారం రోజున లోకపేట, లాలపల్లి, బురహాన్ మియాపేట, నారాయణ పల్లి, గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలు రైతు భరోసా, కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నాలుగు పథకాల అరుపులైన లబ్ధిదారులను గుర్తించి వారి పేరులను చదివి వినిపించడం ప్రజా పాలన గ్రామసభలో చదివిన జాబితాలో వివిధ పథకాల కింద పేర్లు రాణి వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖాస్తులపై తక్షణమే విచారణ జరిపి వారిని ఎంపిక చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. దరఖాస్తుదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ రావు, ఎమ్మార్వో బషీరుద్దీన్, ఎంపీఓ ఆరిఫ్, డిప్యూటీ ఎమ్మార్వో కిరణ్, ఆర్ ఐ శైలజ, ఈజీఎస్ టిఏ, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్థాయి అధికారులు, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం



మఠంపల్లి, జనవరి 22,(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు మంగళవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది.

## ఈ నెల 26 వ తేదీ నుండి ప్రారంభం కానున్న



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 211.రైతు భరోసా2.కొత్త రేషన్ కార్డుల జారీ3.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా4.ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుపై నిజామాబాద్ అర్బన్ నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రతి డివిజన్ లో జనవరి 21 నుండి జనవరి 24 వరకు అధికారులు గ్రామ సభలు వార్డ్ సభలు నిర్వహిస్తారు..కావున ప్రజల అందరూ గ్రామ సభలో పాల్గొనాలి. నగర పార్టీ నాయకులు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,నాయకులు,మాజీ ప్రజప్రతినిధులు,కార్యకర్తలు అందరూ కలసి గ్రామ సభలో అందరు పాల్గొనేలా చూడాలి..కేశ వేణు నుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోరారు.

## కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం... ఈ నెల 24 వరకు గ్రామసభలు

**- గ్రామ సభల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేయనున్న ప్రభుత్వం**

ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయడానికి తెలంగాణవ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు జరుగుతున్నాయి. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు... ఈ నాలుగు పథకాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. దరఖాస్తులను స్వీకరించి గ్రామసభల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు.దరఖాస్తుల స్వీకరణ కోసం ఈ నెల 24వ తేదీ వరకు గ్రామ సభలు, వార్డు సభలు కొనసాగనున్నాయి. గ్రామసభల్లో ప్రభుత్వ సంకల్పం, పథకాల వివరాలను ప్రజలకు తెలిపి అభిప్రాయాలను సేకరిస్తున్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం వార్డు సభలు ప్రారంభం కావాల్సి ఉంది. జీహెచ్ఎంసీ పరిధిలో లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారుల సర్వే ఇంకా పూర్తి కాలేదు. ఈ సర్వే పూర్తయ్యాక ఫిబ్రవరి 1 నుంచి వార్డు సభలను నిర్వహించనున్నారు.

# పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక...

**- జాబితాలో పేర్లు లేని వారు గ్రామ సభలో, ప్రజాపాలన సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలి.**
**- అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు**
**- వేపాలసింగారం ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న.**
**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



హుజూర్ నగర్ జనవరి 21,(తెలంగాణ పత్రిక)పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం వేపాలసింగారం గ్రామం లో ప్రజాపాలన గ్రామ సభలో ఆర్ డి ఓ శ్రీనివాసులు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా జనవరి 26 నుండి అమలు చేయబోయే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి నాలుగు సంక్షేమ పథకాల గురించి ప్రజలకి తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించటానికి ఈ గ్రామ సభలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.ఈ నాలుగు పథకాలకి అర్హులైన లబ్దిదారులకి అన్ని పథకాలు అందించటమే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు.

### రైతు భరోసా....

వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమం కొరకు రైతు భరోసా పథకం ద్వారా సేద్యం చేయు ప్రతి ఎకరానికి పెట్టుబడి సహాయానికి 12,000 రూపాయలను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. వేపాలసింగారం గ్రామం లో సాగు చేయని భూములని 15:12 ఎకరాలు సిబ్బంది సర్వే చేసి గుర్తించటం జరిగిందని అట్టి భూములకి రైతు భరోసా పథకం వర్తించదని తెలిపారు.

### ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ...

ప్రజపాలనలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీలకి సంవత్సరానికి రెండు విడతలుగా 12,000 ఆర్థిక సహాయం చేయటానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయబడుతుందని తెలిపారు. ఈ పథకం కొరకు మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో నమోదు అయి ఉండి 2023-24 ఆర్థిక సంవత్సరం లో కనీసం 20 రోజులు పని చేసి భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకి ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని ఈ గ్రామం లో 93 మందిని గుర్తించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

### నూతన రేషన్ కార్డులు...

రేషన్ కార్డు లేని వారు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న, ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన 648 దరఖాస్తులను సిబ్బంది సర్వే చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయటం జరిగిందని ఈ గ్రామ సభ ద్వారా లబ్ధిదారుల జాబితా ను వివరించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

### ఇందిరమ్మ ఇల్లులు ...

ఇండ్లు లేని వారు ప్రజాపాలన సభ లో దరఖాస్తు లు స్వీకరించటం జరిగిందని ఈ దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి గుడిసెలు, రేకులు, పెంకుటిల్లులు, పక్కా ఇల్లులు, కిరాయి ఇండ్లలో ఉంటున్న వారిని గుర్తించి వారిలో అర్హులైన సొంత స్థలం ఉండి ఇండ్లు లేని నిరుపేదలను 356 మందితో ఒక జాబితా, స్థలం లేని నిరుపేదలను 226 మందితో మరో జాబితాతో ఎంపిక చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ప్రజాపాలన గ్రామసభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు కొరకు ప్రకటించిన లబ్ధిదారుల జాబితా లో పేర్లు లేకపోయినా,ఏమైనా అధికారుల తప్పిద్దాల వల్ల జాబితాలో అర్హులని అనర్హులుగా గుర్తించిన గ్రామ సభలో కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అలాగే ఎంపిడిఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవకేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తదుపరి సిబ్బంది క్షేత్ర స్థాయి లో పరిశీలించి అర్హులైన నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా చూస్తామని కలెక్టర్ అన్నారు.నేడు నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో రైతు భరోసా పథకం కొరకు 2 దరఖాస్తులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు 163 దరఖాస్తులు, కొత్త రేషన్ కార్డులు 63 దరఖాస్తులు ,ఇందిరమ్మ ఇండ్ల కొరకు 134 దరఖాస్తులు వచ్చాయని ఇట్టి దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించిన తర్వాత అర్హులని గుర్తిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మండల వ్యవసాయ అధికారి స్వర్ణ, జి పి ప్రత్యేక అధికారి మౌనిక, ఏ పి ఓ శైలజ,సివిల్ సప్లై డి టి నాగేందర్,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ అచ్చివ్మెంట్ సర్వేలో పాల్గొన్న గంభీరావుపేట డిగ్రీ విద్యార్థులు...



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 21రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల చదువుతున్న 36 మంది విద్యార్థులు ఇటీవల భారత కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నేషనల్ అచీవ్మెంట్ సర్వే లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని వివిధ గ్రామాలలో ని పాఠశాలలో విద్యా ప్రామాణికతను తెలుసుకోవడానికి నిర్వహించిన పరీక్షలలో డిగ్రీ విద్యార్థులను ఇన్విజిలేటర్ గా నియమించారు వీరు తమ సమర్థతతో తమకు అప్పజెప్పిన పనిని సమర్థవంతంగా నిర్వహించారు వీరికి కళాశాలలో ఎన్ ఏ ఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ జె మనోహర్ రెడ్డి జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటేశ్వర్లు మరియు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి చేత ఒక్కొక్కరికి 3000 రూపాయల చొప్పున గౌరవ వేతనం అందించారు వీరిని కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక బృందం అభినందిస్తూ ఇటువంటి కార్యక్రమాల వలన డిగ్రీ విద్యార్థులకు పాఠశాల విద్యా విధానం మరియు సమాజం పట్ల అవగాహన కలుగుతుందని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ ఎన్ఎస్ఎస్ పిఓ పాక ధర్మపురి ఐక్యూ ఏసి ఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు టి ఎస్ కే సి కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్ డాక్టర్ ఆది విష్ణువు తోపాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు .

## శత శాతమే లక్ష్యంగా పనిచేయాలి...



తెలంగాణ పత్రిక జనవరి 21 దండేపల్లి దండేపల్లి మండల కేంద్రంలో పదో తరగతి పరీక్షలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి చిన్నయ్య అన్నారు స్థానిక కాంప్లెక్స్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాస్ సూచించారు. మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాలలో జరిగిన దండేపల్లి, లక్షెట్టిపేట్ , జన్నారం మండలాల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశంలో వారు ప్రసంగిస్తూ పరీక్షలు దగ్గరలో ఉన్నందున ఇప్పటినుంచే పరీక్షలకు అనుగుణంగా ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులకు మాదిరీ ప్రశ్న పత్రాలపై సాధన తో పాటు ప్రయోగాలు, బొమ్మల గీయడం అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ కార్యదర్శి అప్పాల మనోహర్, రిసోర్స్ పర్సన్ లు పాత రమేష్, బొలిశెట్టి రాజన్న, సిఆర్పి నర్సయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.,

## ధర్మసాగర్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలు...






ధర్మసాగర్ జనవరి 21 (తెలంగాణ పత్రిక ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు కు సంబంధించిన గ్రామ సభలు ధర్మసాగర్ మండలం లోని ధర్మపురం ధర్మసాగర్ మల్లక్ పల్లి ఎల్కుర్తి ముప్పారం నారాయణగిరి తాటికాయల రాయి గూడెం గ్రామ పంచాయతీలలో విజయవంతంగా మంగళవారం ఎంపీడీవో అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఉమ్మడి వరంగల్ జిల్లాల ప్రత్యేక అధికారి వినయ కృష్ణ రెడ్డి ఐ.ఏ.ఎస్ విచ్చేసి గ్రామ సభలో పాల్గొని ప్రజల సందేహాలను నివృత్తి చేశారు. మండలంలో జరిగిన గ్రామ సభల నిర్వహణ పై సంతృప్తి వ్యక్తం చేశారు. మల్లక్ పల్లి గ్రామ పంచాయతీ గ్రామ సభలో హనుమకొండ డి ఆర్ డి ఓ మేన శ్రీను పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో హనుమకొండ ఆర్ డి ఓ రమేష్ మండల ప్రత్యేక అధికారి మండల తహసీల్దార్ సదానందం సంబదిత గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నటీనటులపై వ్యాఖ్యలు...

తెలంగాణ మహిళా కమిషన్ కార్యాలయానికి వచ్చిన ప్రముఖ జ్యోతిష్కుడు వేణుస్వామి క్షమాపణలు చెప్పారు. నటీనటుల వ్యక్తిగత జీవితాలపై గతంలో తాను చేసిన వ్యాఖ్యలకు గాను ఆయన క్షమాపణలు కోరారు. వారిపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు చెప్పారు. నటీనటులపై వేణుస్వామి చేసిన వ్యాఖ్యలకు గాను రాష్ట్ర మహిళా కమిషన్ నోటీసులు ఇచ్చింది. మహిళా కమిషన్ నోటీసులను వేణుస్వామి హైకోర్టును ఆశ్రయించారు. అయితే మహిళా కమిషన్ ఎదుట హాజరు కావాల్సిందేనని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఈరోజు తెలంగాణ మహిళా కమిషన్‌కు వచ్చిన వేణుస్వామి క్షమాపణలు చెప్పారు.

## మాజీ ఎమ్మెల్యే సతీమణి మరణం

**- సోదరి అంత్యక్రియలో పాల్గొన్న కొండూరి గాంధీరావు రవీందర్ రావు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 21 సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే కీర్తి శేషులు జువ్వడి నర్సింగరావు సతీమణి జువ్వాడి స్వర్ణలత తంగళ్ళపల్లి గ్రామ వాస్తవాలు ఆమె కొండూరి రవీందర్ రావు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ (నాస్స్ కబ్ చైర్మన్ బొంబాయి) కొండూరి గాంధీరావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు వీరి యొక్క పెద్ద సోదరి సోమవారం రోజున మరణించగా మంగళవారం రోజున హైదరాబాదులోని పంజాగుట్ట స్మశాన వాటికలో అంతక్రియలు నిర్వహించారు అనంతరం వారి గృహమునందు కుటుంబ సభ్యులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ గంభీరావుపేట మాజీ ఎంపిటిసి ఎగదండి స్వామి నర్మల గ్రామ మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజ్ వీర్ ఉమెన్ రైట్స్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గడ్డి హరీష్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు సయ్యద్ జుబేర్



రచయిత వేదికల అధ్యక్షులు బారా ధనరాజ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వహీద్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండి పరం ప్రేమ్ కుమార్ తదితరులు ఉన్నారు

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి





## -జిల్లా కలెక్టర్ హనుమంత రావు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 2 ప్రతి విద్యార్థినీ,విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.మంగళవారం రోజు రాజా పేట మండలం లో ని నెమిలె గ్రామం లో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు.పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపైఉపాధ్యాయులుప్రత్యేకదృష్టిసాధించాలన్నారు.ప్రత్యేకతరగతులునిర్వహించాలన్నారు.విద్యార్థులకు గణిత శాస్త్రంలో బోర్డు పై లెక్కలు చెప్పడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పదవ తరగతి విద్యార్థులకు గణిత శాస్త్రం క్లాసులు కలెక్టర్ చెప్పించడం జరిగింది.ప్రతి రోజు అందించే మెనూ ఎలా ఉంటుందనివిద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.పదవ తరగతిలో భువనగిరి జిల్లా మంచి ఫలితాలు సాధించి మెరుగైన స్థానంలో నిలిచేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం రాజపేట మండలం లోని నెమిల అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు.అంగన్వాడి సెంటర్ లో ఉన్న పోషకాహార నిల్వలను,వాటి నాణ్యత,వినియోగమును పరిశీలించారు. పిల్లల చేత ప్రీ స్కూల్ యాక్టివిటీస్ చేయించి. వారితో ముచ్చటించారు.బాలామృతం గడువు తేదీని పరిశీలించి,బుక్ బ్యాలెన్స్ ప్రకారం నిల్వను పరిశీలించడం జరిగింది.మెనూ ప్రకారం అరోగ్య లక్ష్మీ భోజనం చేస్తున్నారా అని లబ్ధి దారులను అడిగి తెలుసుకున్నారు.అంగన్వాడి కేంద్రానికి వాష్ రూమ్ కు మిషన్ భగీధర ద్వారా వచ్చే నీటిని సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ అంగన్వాడి టీచర్ పద్మ పిల్లలకు అర్థం అయ్యే విధంగా విద్యని అందిస్తున్నారని ఆమెను సన్మానం చేసి అభినందించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ లబ్ధిదారులే..!

## -జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 21 (తెలంగాణ పత్రిక): అర్హులైన ప్రతి ఒక్కరినీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కొండపాక మండలం దర్గా గ్రామంలో మరియు చేర్యాల మండలం వేచరేణి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో పాల్గొన్నారు. గ్రామ సభల సందర్భంగా ప్రజా పాలన గ్రామ సభ ఉద్దేశాలను గ్రామ పంచాయతీ కార్యదర్శులు చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో నేటినుండి 24 వ తేదీ వరకు మూడు రోజులు ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు అధికారులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడం జరిగిందని... అట్టి వెరిఫికేషన్ జాబితాను గ్రామసభలలో సభ్యులకు వినిపించి అనర్హులు మరియు అర్హత ఉండి జాబితాలో లేని వారి గురించి ఇక్కడ ఏర్పాటు చేసిన కౌంటర్లో దరఖాస్తులను స్వీకరించి మళ్లీ ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి తుది జాబితాను రూపొందించడం జరుగుతుంది అని అన్నారు. 2023 -24 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఈజీఎస్ లో కూలీలుగా పనిచేసే భూమిలేని రైతు కూలీలను ఎంపిక చేసి సంవత్సరానికి 12,000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తించి రైతు భరోసా కింద సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయలు చొప్పున అందించడం జరుగుతుందని అదేవిధంగా వ్యవసాయ యోగ్యం కానీ రాళ్లు రప్పలు ఉన్న భూమి, వివిధ ప్రాజెక్టుల కింద పైన భూమి, రహదారులు, వెంచర్లు తదితర భూములకు రైతు భరోసా ఇవ్వడం కుదరదని తెలిపారు. ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల జారీకి మరియు కార్డులో మార్పులు చేర్పుల కోసం ప్రజా పాలన కార్యక్రమం మరియు సోషియో ఎకనమిక్ సర్వే ద్వారా సేకరించిన డాటా ఆధారంగా దరఖాస్తు చేసుకున్న వారి జాబితా సిద్ధం చేయడం జరిగిందని... ఆ జాబితాలో అభ్యంతరాలు మరియు అర్హత ఉండి జాబితాలో పేర్లు లేని వారు సభలలో ఏర్పాటు చేసిన కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవాలని గ్రామ/ వార్డు సభల సమావేశానికి రానివారు మండల కేంద్రాల్లో/ మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇల్లు లేని వారిలో సొంత ఇంటి జాగా ఉండి కొంత మంది సొంత ఇంటి జాగా లేని వారు మరియు నివాసానికి యోగ్యం కానీ ఇండ్లలో ఉంటున్న వారు చేసుకున్న దరఖాస్తుల ఆధారంగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిలిస్టు తయారు చేయడం జరిగిందన్నారు. లిస్టులో పేరు లేని వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. మొత్తానికి ఇల్లు లేని వారు, పూరి గుడిసెలు, పెంకుటిన్లలో నిర్వహించే వారికి, వితంతువులకు, దివ్యాంగులకు, ట్రాన్స్ జెండర్ లకు మరియు వ్యవసాయ కూలీలకు ప్రాధాన్యత క్రమంలో ఇల్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియ కాబట్టి గ్రామ/వార్డు సభలో చదివే లిస్టులో పేర్లు లేని వారు ఎవరు ఆందోళన చెందకుండా గ్రామ/పట్టణ సభలు మరియు మండల కేంద్రాల్లో/ మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రాలు, కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమాలలో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దారులు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో పాల్గొన్న మాజీ ఎంపీపీ విద్యాల జయమ్మ శ్రీనివాస్...



రాజేంద్ర నగర్ ప్రతినిధి,జనవరి 21,తెలంగాణ పత్రిక.రాజేంద్ర నగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం లోని పెద్దతూప్ర తాండలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నా ప్రత్యేక గ్రామసభలో ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డు ల అబ్యర్థుల ఎంపీకలో బాగంగా ఈ యొక్క గ్రామ సభను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో శంషాబాద్ మాజీ ఎంపిపి మాట్లాడుతు అర్హులు అయిన ప్రతి పేద వారికి ఇంద్రమ్మ ఇల్లు ఇవ్వాల్సిందిగా తెలియజేయడం జరిగింది. ప్రభుత్వం ఈ ప్రక్రియను పరదర్శకముగా జరుపవలసిందిగా కొనియాడారు. ఈ కార్యక్రమములో మాజి సర్పంచ్ బిక్యా నాయక్, బీఆర్ఎస్ ప్రార్టీ గ్రామాధ్యక్షుడు రాంజా నాయక్, సీనియర్ నాయకులు వర్యా నాయక్, మరియూ గ్రామస్థులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అపహరణకు గురైన గ్రామపంచాయతీ ట్రాక్టర్ యొక్క హైడ్రాలిక్ రాడ్



ఎలిగేడు, జనవరి21, (తెలంగాణ పత్రిక) - ముప్పిరితోట గ్రామపంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్ యొక్క హైడ్రాలిక్ రాడ్ అపహరణకు గురి అయినదని గ్రామపంచాయతీ కార్యదర్శి శిరీష పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి శిరీష మాట్లాడుతూ గ్రామ ప్రయోజనాల అవసరాల నిమిత్తం గవర్నమెంట్ గ్రామ గ్రామాన గ్రామపంచాయతీకి వాహనాలను అందజేయడం జరిగిందని ఆ వాహనాల ద్వారా గ్రామంలో ప్రతిరోజు ఇంటింటా తిరిగి చెత్త , చెదారం తీసుక వెళ్లడానికి అలాగే గ్రామంలో ఎవరైనా చనిపోయిన తరువాత స్నానాల కార్యక్రమాల అవసరాల నిమిత్తం వాటర్ ట్యాంక్ తీసుకు వెళ్లడానికి కొరకు, ఇలా ఎన్నో గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం వాహనాలు ఉపయోగపడుతున్నాయని. ఇలాంటి వాహనాలను కాపాడుకోవాల్సిన అవసరం గ్రామంలో ప్రతి పౌరుడు పైన ఉందని, అపహరణకు గురైన హైడ్రాలిక్ రాడ్ రూ, 4000/- రూపాయలు ధర విలువ చేస్తుందని, తెలిపారు. గ్రామంలో తిరిగి మళ్ళీ ఇలాంటి పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ సిబ్బందితోపాటు గ్రామంలో ప్రతి పౌరుడు పైన ఉందని కోరారు.

# యువచైతన్య దీపం ఫౌండేషన్, వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జిగా కాసర్ల భాస్కర్...



వేములవాడ, జనవరి 21,(తెలంగాణ పత్రిక) యువత సామాజిక సేవలో ముందుండాలన్న సేవా సంకల్పానికి, పిలుపులో భాగంగా, యువకుడు నిస్వార్థ సమాజ సేవకుడు, మన వేములవాడ అర్బన్ గ్రామమైన రుద్రవరం వాస్తవ్యులు కాసర్ల భాస్కర్ , ఫౌండేషన్ వ్యవస్థాపకులు శేఖర్ సేనాపతి ఈ రోజు యువచైతన్య దీపం ఫౌండేషన్ , వేములవాడ, నియోజకవర్గ ఇన్చార్జిగా సభ్యత్వం ఇవ్వడం జరిగింది. కాసర్ల భాస్కర్ చిన్ననాటి నుండి, ఎన్నో కష్టాలు, బాధలు, అనుభవించి ప్రైవేట్ రంగంలో చిన్నపాటి జాబ్ చేస్తున్న భాస్కర్ గురించి తెలుసుకున్న శేఖర్ సేనాపతి, భాస్కర్ నీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా శేఖర్ సేనాపతి ఉద్దేశం ఏంటంటే, ఫౌండేషన్ లో ముఖ్యమైన సభ్యులకు, చిన్నప్పటినుండే కష్టసుఖాలు, సామాజిక అవగాహన, డిసిప్లేన్ ఉన్న వ్యక్తులకు కీలక సభ్యత్వాలు ఇస్తానని తెలియజేయడం జరిగింది.

# నా భూమిని సాగు చేసుకోకుండా అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## -జిల్లా ఎస్పీకి గూట్రాజ్ పల్లె గంగయ్య వేడుకోలు



జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 21-012025నేను గత కొన్నేళ్లుగా సాగు చేసుకుంటున్న భూమిని కొందరు వ్యక్తులు అడ్డుకుంటూ ఈసారి నాటువేయకుండా చేస్తున్నారని నేను మొఖాపైకి వెళ్లేలా చూడాలని జగిత్యాల రూరల్ మండలం గూట్రాజ్ పల్లె గ్రామానికి చెందిన దళిత రైతు కల్లేపల్లి గంగయ్య జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను వేడుకున్నారు.ఈ మేరకు గంగయ్య ఎస్పీకి వినతిపత్రం అందజేశారు.కల్లేపల్లి గంగయ్య తెలిపిన వివరాల ప్రకారం... గూట్రాజ్ పల్లి గ్రామంలో నాకు 439/12 సర్వేనంబర్ లో 19 గుంటల పట్టభూమి ఉండగా దానికి అనుకుని ఉన్న కొంత భూమిని తహసీల్దార్ సూచించి మ్యాప్ ఇచ్చిన ప్రకారం చదును చేసుకుని కొన్నేళ్లుగా సాగుచేసుకుంటున్నా అడ్డు వస్తున్నారని వాపోయాడు.కానీ ఇట్టి భూమికి కల్లేపల్లి లచ్చయ్య, గంగాధర్, గంగవ్వ, గౌరవ్వలు నేను సాగుచేసుకోకుండా అడ్డు వస్తున్నారని వీరికి మా గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిది సహకరిస్తు ఇబ్బందులకు గురి చేస్తుందడంతో నేను పొలం నాటువేసుకోలేదని తెలిపారు.అడ్డుకుంటున్న విషయమై జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో పిర్యాదు చేసిన ఆ నాయకుడి ప్రోధ్భలంతో భూమిని ట్రాక్టర్ యూనియన్ నాయకులకు చెప్పి ఎవరిని దున్నకుండా చేస్తున్నాడని గంగయ్య ఎస్పీకి వివరించారు.అట్టి భూమిపై ఆధారపడి మా కుటుంబం జీవనం సాగిస్తున్నామని, అట్టి భూమిని సాగుచేసుకునేలా చూడాలని గంగయ్య ఎస్పీని వేడుకున్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపాలి

## -నేరాల నియంత్రనకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

## -బుగ్గారం ఎస్ఐ మాడ శ్రీధర్ రెడ్డి

జగిత్యాల తెలంగాణ దినపత్రిక ప్రతినిధి :21ം01ം2025ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపాలని, హెల్మెట్ తప్పనిసరి ధరించి ప్రాణాలు రక్షించుకోవచ్చని బుగ్గారం సబ్ ఇన్స్పెక్టర్ మాడ శ్రీధర్ రెడ్డి అన్నారు.త్రిబుల్ రైడ్, మద్యం తాగి, సెలఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు.రోడ్డు భద్రతా మాసం సందర్భంగా మంగళవారం ఎస్సై శ్రీధర్ రెడ్డి బుగ్గారం మండలంలోని చందయ్యాపల్లెలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించి ప్రజలకు అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే నేరాలు నియంత్రించవచ్చని తెలిపారు.గ్రామాల్లో దొంగతనాలు, మరే ఇతర నేరాలు జరిగిన సీసీ కెమెరాల ఏర్పాటుతో వాటిలో నిక్షిప్తమైన ఆధారాలతో వ్యక్తులను గుర్తించి పట్టుకోవచ్చని ఎస్సై తెలిపారు.మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని పేరెంట్స్ కు సూచించారు.మైనర్లు వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగినట్లయితే పేరెంట్స్ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.వాహనాధారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి డ్రైవింగ్ చేయాలనీ ఎస్సై శ్రీధర్ రెడ్డి సూచించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్ రెడ్డి, రాచెర్ల మల్లయ్య, మ్యాకల భీమేష్, బియ్యాల మల్లయ్య, లక్ష్మారెడ్డి,వెంకటేష్,కొండ్ర లక్ష్మణ్,కొమురయ్య, చల్ల తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# బదిర విద్యార్థిని ఉన్నత చదువుకు ప్రభుత్వం అండ

## -రూ. లక్ష 40 వేల చెక్కును అందించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



వీర్నపల్లి,జనవరి21,(తెలంగాణ పత్రిక)బదిర విద్యార్థిని ఉన్నత విద్యాభ్యాసానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన దోమకొండ లహరి తండ్రి పోచయ్య. ఈమె కరీంనగర్ జిల్లాలోని బధిరుల పాఠశాలలో 10వ తరగతి వరకు చదివారు. ఉన్నత విద్యాభ్యాసం చేసేందుకు ఆర్థిక స్థోమత లేక ఇంటి వద్దే ఉంటున్నారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ దృష్టిలోకి వచ్చింది.దీంతో ఆయన ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థి వివరాలు సేకరించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించగా, రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్ష 40 వేల ఆర్థిక సహాయాన్ని సీఎం ఆర్ఎఫ్ సహాయం కింద పంపింది. మంగళవారం దోమకొండ లహరికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ చెక్కు అందజేశారు. ఉన్నత విద్య అభ్యసించి అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ కూతురు చదువుకు ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వం, సహకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకు దోమకొండ లహరి తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వార్డు సభలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి నుడా చైర్మన్..



నిజామాబాద్ తెలంగాణ (పత్రిక జిల్లా ప్రతినిధి జనవరి 21నగరంలో నిర్వహిస్తున్న వార్డు సభలను కాంగ్రెస్ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని నుడా చైర్మన్ కేశవేణు పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వార్డు సభల్లో నాయకులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. సభల్లో పాల్గొనని నాయకులపై పార్టీ పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ





**-జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 21సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ గా కొనసాగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు స్పష్టం చేశారు.మంగళవారం రోజు భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెంలో నిర్వహించిన ప్రజాపాల గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈనెల 26 వరకు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల గురించి కలెక్టర్ గ్రామస్తు లకు వివరించారు. ఈ పథకాల క్రింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించడం జరిగిందని తెలిపారు.వచ్చిన ప్రతి దరఖాస్తులు తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని భరోసా కల్పించారు.వ్యవసాయ సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా గుర్తించామని అన్నారు.పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు. అదేవిధంగా సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఒక్కో విడత 6 వేల రూపాయలు చొప్పున రెండు విడుదలకు 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో నమోదు చేయబడి 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తు సమగ్ర పరిశీలన జరిపి ప్రభుత్వం మార్గదర్శకాలు అనుగుణంగా నిర్ధారించమని తెలిపారు.ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని వారితో పాటు అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చుని,దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన దరఖాస్తులు గ్రామ సభల ద్వారా ఆమోదించుకొని, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడం జరుగుతుందన్నారు.ఈ విషయంలో అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గత గ్రామ సభ లో ఇళ్ళు లేని వారి నుంచి దరఖాస్తులను స్వీకరించి, క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని అన్నారు.వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభల్లో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఎలాంటి అభ్యంతరాలు లేకుండా గ్రామసభ వీటికి ఆమోదం తెలిపింది.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, స్థానిక అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీసీల రాజ్యాధికారం కోసం ఐక్యంగా పోరాడుదాం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



నర్సంపేట జనవరి 21( తెలంగాణ పత్రిక ప్రతినిధి) హన్మకొండ జిల్లా కేంద్రంలోని హెూటల్ అశోక కాన్ఫరెన్స్ హాల్ లో గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ వరంగల్ ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి హన్మకొండ జిల్లా అధ్యక్షులు తోటకూర రాంధాస్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రో.కట్టగాని రవీందర్ గౌడ్, ప్రో కూరపాటి వెంకట్ నారాయణ పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, పై నాయకులు మాట్లాడుతూ:- తెలంగాణ రాష్ట్ర జనాభలో 50 శాతం పైగా ఉన్న బీసీలు ఎస్సీ, ఎస్టి లను కలుపుకోని 2029 సాధారణ న్నికలలో బీసీ ముఖ్య మంత్రి అయ్యే విధంగా అన్ని కుల సంఘాలు ఐక్యంగా ఉద్యమించి రాజ్యాధికారం సాధించాలని అదిశగా మోకుదెబ్బ నాయకులు కార్యకర్తలు కల్లు గీత వృత్తి రక్షణ తో పాటు బీసీ లకు రాజ్యాధికారం కోసం పనిచేయాలని పిలుపునిచ్చార రాజ్యాధికారం ద్వారనే అన్ని సమస్యలకు పరిస్కారం దొరుకుతుంది అన్నారు అనంతరం మోకుదెబ్బ జాతీయ కమిటీ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను పై నాయకులు ఆవిష్కరించడం జఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజు యాదవ్, బీసీ నాయకులు భీమగాని యాదగిరి గౌడ్, హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు తోటకూర రాందాస్ గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, తెలంగాణ గౌడ మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనంతుల కవిత గౌడ్, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల నాయకులు పెరుమాండ్ల శ్రీరాం గౌడ్, తిప్పని రవీందర్ గౌడ్, టి వి రాజు గౌడ్, బొమ్మగాని శ్యాం గౌడ్, పొలాగాని జితేందర్ గౌడ్, గుంటి విద్య సాగర్ లతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా లోని గౌడ కులస్తులు గీత కార్మికులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం...
# అనర్హుల ప్రకటనతో గ్రామసభ రసాభాస..!

ముస్తాబాద్ జనవరి 21 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన పథకాలు అమలుకై ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభకు ముఖ్యఅతిథిగా తాసిల్దార్ సురేష్, మండల స్పెషల్ అధికారి శ్రీలత, కాంగ్రెస్ పార్టీ ఎల్ల బాల్ రెడ్డి విచ్చేసి గ్రామ కార్యదర్శి నేతృత్వంలో పథకాల అర్హులైన జాబితాను గ్రామ సభలో ప్రకటించారు. రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో 101 మంది లబ్ధిదారులను ప్రకటించగా ఎక్కువగా అనర్హులకు వచ్చాయని గ్రామస్తులు గ్రామసభ రసాభాస గా మారింది. వెంటనే తాసిల్దార్ సురేష్ పూర్తి ప్రకటన కాదని మళ్లీ సర్వే చేయించి అర్హులైన లబ్ధిదారులకే ఇస్తామని తెలపడంతో గ్రామస్తులు శాంతించారు. అంతేగాక గ్రామంలో నాలుగు పథకాలకు రానివారు ఉంటే మళ్లీ అప్లై చేసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లా బాల్రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా పేదలకు అందిస్తున్న పథకాలన్నీ నిరంతర ప్రక్రియ అని అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి పథకాలు అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ కరెట్ల కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభను అడ్డుకున్న రత్నంపేట గ్రామస్థులు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి,21)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంరత్నంపేట గ్రామంలో గ్రామసభని అడ్డుకున్న గ్రామ ప్రజలు.మంత్రులు ఇప్పటికే రుణమాఫీ మొత్తం అయిపోయింది అంటున్నరు. కాని నాకు రుణమాఫీ అవ్వలేదు?.దీనికి భాధ్యత ఎవరు తీసుకుంటారు? అని అధికారులను ప్రశ్నించిన గ్రామస్తులు.కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,ని తలపైన పెట్టి గెలిపించుకుంటే నేడు కనిసం మా ఊరికి రావడం లేదు పట్టించుకోవడం లేదు నేడు మా పరిస్థితి గిట్ల అయ్యింది.ఒక సంవత్సరం అయినా రుణమాఫీ లేదు ఆనాడు ఎన్నో హామీలు చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు,మంత్రులు పట్టించుకోవడం లేదు కనిసం ఊర్లోకి వచ్చి మాట్లాడడం లేదు మా ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు అని ఆవేదన వ్యక్తపరుస్తున్న గ్రామస్తులు.



# పట్టణంలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు
# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్

జనవరి 21 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల పట్టణ 11,12,29,30 వార్డులలో టియుఎఫ్ఐడిసి నిధులు 85 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం,కమిషనర్చిరంజీవి,%రాజు%శరన్,కౌన్సిలర్లు,నాయకులు,వార్డుప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



# పథకాల కోసం అర్హులు దరఖాస్తు చేసుకునేలా ప్రజలందరికి అవగాహన కల్పించాలి...

**-ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ**

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



నర్సంపేట జనవరి 21( తెలంగాణ పత్రిక ప్రతినిధి)కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ళు4 పథకాలు అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా నేడు దుగ్గొండి మండలం చాపలబండ గ్రామ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అప్లికేషన్లు స్వీకరించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులతో కలిసి కాంగ్రెస్ కుటుంబ సభ్యులు నేటి నుంచి మొదలయ్యే గ్రామ సభలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి మాట్లాడుతూ.ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోస,రైతు భరోస,నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ క్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు.నేటి నుంచి ఈ నెల 26 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చుని లబ్ధిదారులకు సూచించారు. దీనిపై అర్హులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం,భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం,గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు.గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు.పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హుల గుర్తింపు పకడ్బందీగా నిర్వహించాలి





**-రేషన్ కార్డు ల జారీ, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు నిరంతర ప్రక్రియ**

**-పారదర్శకంగా లబ్ధిదారుల గుర్తింపు**

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-జిల్లాలో మొదలైన ప్రజా పాలన గ్రామ, వార్డ్ సభలు**

సిరిసిల్ల, జనవరి21(తెలంగాణ పత్రిక)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం అర్హుల గుర్తింపు పకడ్బందీగా నిర్వహిస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో గ్రామ, వార్డ్ సభలకు ఈ నెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా గ్రామాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డ్ ల్లో మంగళవారం పథకాల కోసం సభలు నిర్వహించారు. తంగళ్ళపల్లి మండలం గండిలచ్చపేటలో నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై పరిశీలించారు. అర్హుల గుర్తింపు కోసం చేపట్టిన సభలో కూర్చుని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం జిల్లాలోని ఆయా గ్రామాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డ్ ల్లో అర్హుల గుర్తింపు సభలు నిర్వహిస్తున్నామని వివరించారు. అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందుతాయని వెల్లడించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు అనేవి నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. వివిధ కారణాలతో దరఖాస్తు చేసుకొని వారు సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల నమోదు కు అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఆయా పథకాలు అర్హులైన వారికి అందుతాయని, ఎంపిక పారదర్శకంగా చేపడుతామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉదయం 9 గంటలకు మొదలు.. జిల్లాలోని రుద్రంగి, బోయినపల్లి, చందుర్తి, కోనరావుపేట, వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్, ఇల్లంతకుంట, గంభీరావుపేట, ముస్తాబాద్, తంగళ్ళపల్లి, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట తదితర మండలాల్లో 75 గ్రామాలు, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 4, 5, 6, 8, 9, 16, 17, 18, 19, 28 వార్డ్ ల్లో, వేములవాడ మున్సిపల్ పరిధిలోని 1, 2, 8, 12, 18, 21, 22, 25 వార్డ్ ల్లో మొదటిరోజు గ్రామ, వార్డ్ సభలు నిర్వహించారు. ఉదయం 9.00 గంటల నుంచి 12.00 గంట వరకు అలాగే మధ్యాహ్నం 01.00 గంటల నుంచి 04.00 గంటల దాకా సభలు చేపట్టారు.

# నర్సాయిగూడెంలో ప్రజా పాలన గ్రామసభ...

**-సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక.**

**-డిటి పుష్ప మేడం సమక్షంలో.**



తెలంగాణ పత్రిక ఒలిగొండ మండలం జనవరి 21.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని. నరసాయగూడెం గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ లో మండల అధికారులు డిప్యూటీ తహసిల్దారి పుష్ప పాల్గొని. గ్రామసభ నిర్వహించినారు. మీడియా ద్వారా గ్రామ పెద్దలు ఆరోగ్యం, తుమ్మల శ్రీను, మాజీ ఎంపీటీసీ పసల జ్యోతి మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు,మా గ్రామంలో అర్హులైన వారిని ఎంపిక గ్రామసభ ద్వారా చేసినామని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దామోదర్, సంతోష్ విన్సెట్, బాలరాజు, ఇన్నయ్య, జోజప్ప, బాలశౌరి, గ్రామ సెక్రెటరీ మౌనిక, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 29వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్

జనవరి 21 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల పట్టణ 29వ వార్డు లో ప్రజా పాలన కార్యక్రమం లో భాగంగా వార్డు సభ కార్యక్రమం లో పాల్గొని రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో అర్హుల గుర్తింపు,దరఖాస్తు ప్రక్రియ తదితర అంశాల పై ప్రసంగించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్,కమిషనర్ చిరంజీవి, వైస్ చైర్మన్ గొలి శ్రీనివాస్,స్థానిక కౌన్సిలర్ పంబాల రాం కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, నాయకులు వార్డుప్రజలు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# స్పెషల్ అధికారుల ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. జనవరి 21.తెలంగాణ పత్రిక 2025 సంవత్సరం క్యాలెండర్ ను చందుర్తి మండలం కిష్టంపేట గ్రామ కార్యదర్శి స్పెషల్ అధికారి గొర్రె పర్శరాములు, రామారావు పల్లి గ్రామ కార్యదర్శి స్పెషల్ అధికారి గంగుల వినోదా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా, కిష్టంపేట,రామారావు పల్లె, స్పెషల్ అధికారులు మాట్లాడుతూ,తెలంగాణ పత్రిక సి ఈ ఓ బుర్ర వెంకటేశం,తెలంగాణ పత్రిక రాష్ట్ర ఇంచార్జ్, కాముని శ్రీను,రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ గూడ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచురించిన ఆరు పేజీల గోడ క్యాలెండర్ ను తెలంగాణ గవర్నమెంట్ , సెలవులు, పండగ ల తో పాటు భారతీయ క్యాలెండర్ ను మిళితం చేసి ప్రచురించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం లో కారోబార్ జెల, నారగుల సాగర్, మొకానపెల్లి సతీష్,నల్ల మల్లారెడ్డి,వుగిలే నాగేశం,నాగుల నరేష్, నాగుల రవీ, సత్తి రెడ్డి, అంబిరి లింగం,అంబిరి నందయ్య,పెద్దిగారి మహేష్,హైదర్, మల్లారెడ్డి, కేశవేణి కొమురయ్య,పాల్గొన్నారు.



# ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లాకలెక్టర్ నారాయణరెడ్డి...

రాజేంద్రనగర్ ప్రతినిధి,జనవరి 21,తెలంగాణ పత్రిక..రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం కాచారం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నాల్గు హామీలు రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు ఆత్మీయ భరోసా రేషన్ కార్డు పథకాలను ఈనెల 26వ తేదీ నుంచి అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.అర్హులైన లబ్ధిదారులకు జాబితాలో పేర్లు రాని వాళ్ళు అప్లై చేసుకోవాలని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ పొగాకు రాంగోపాల్ రాజేంద్రనగర్ ఎంపీడీవో, శంషాబాద్ ఎమ్మార్వో, ఎంపీడీవోలు అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.



# స్టాఫ్టువేర్ ఇంజనీర్ డ్రగ్స్ వ్యాపారం...

ఎక్సైజ్ పోలీసులకు పట్టుబ డిన నిందితుడు. (తెలంగాణ పత్రిక సంగారెడ్డి స్టాపర్ జనవ120 మిల్లీ గ్రాముల ఎండిఎంఎ కిస్టల్స్ స్వాధీనం.వాహనంలో తరలిస్తు ఉండగా పట్టివేత.పట్టుబ డిన డ్రగ్ విలువ రూ. 21. లక్షలు.రూ. లక్షలకు లక్షల జీతాలు. సంఘంలో స్టాఫ్టువేర్ ఇంజనీర్ అనే గౌరవం. వస్తున్న లక్షల జీతాలు, సంఘంలో లభించే గౌవరం కాదని, డ్రగ్స్ వ్యాపారం చేసి మరింతగా సంపాదించాలనే అలోనచలతో డ్రగ్స్ అమ్మకాలు చేపడుగతూ తోటి సాఫ్ట్వేర్ ఉద్యోగులకు డ్రగ్స్ను సరపరా చేయడానికి పూణే నుంచి హైదరాబాద్‌కు వాహనంలో ఎండిఎంఎ కిస్టల్స్ డ్రగ్స్ను తీసుకవస్తున్న సాఫ్ట్వేర్ ఇంజనీర్ సోమవారం సంగారెడ్డి, డి టి ఎఫ్ , ఎక్సైజ్ పోలీసులకు పట్టుబ డిన ఉద్యోగి ఉదంతమిది.జమ్ముకాశ్మీర్‌కు చెందిన హర్జత్ సింగ్ (35) అనేవ్యక్తి హైదరాబాద్‌లో సాఫ్ట్వేర్ ఇంజనీరు తొలుతగా డ్రగ్స్‌కు అలవాటు పడ్డాడు. సాఫ్ట్వేర్ ఉద్యోగంలో వస్తున్న జీతామంతా డ్రగ్స్‌కే ఖర్చువుతుండడంతో తానే డ్రగ్స్ వ్యాపారీగామారి తోటి సాఫ్ట్వేర్ ఉద్యోగులకు, ఇతరులకు డ్రగ్స్ను సరపరా చేసే స్థాయికి ఎదిగాడు. డ్రగ్స్ కోసం మహారాష్ట్ర పూణే ప్రాంతానికి టాటా కారులో వెళ్లి అక్కడి నుంచి 120 మీల్లీ గ్రాముల ఎండిఎంఎ క్రిస్టల్స్ డ్రగ్స్ను తీసుకొని దరాబాద్‌కు వస్తున్న క్రమంలో సంగారెడ్డి డీటీఎఫ్, ఎక్సైజ్ పోలీసులు కలిసి సంగారెడ్డి మల్కాపూర్ ఫ్లైఓవర్ తనిఖీలు



నిర్వహించి వాహనాన్ని పట్టుకున్నారు. వాహనంలో తనిఖీలు నిర్వహించగా వాహనంలో 120 మిల్లీ గ్రాముల ఎండిఎంఎ క్రిస్టల్ డ్రగ్స్ లభించాయి. డ్రగ్స్, వాహనం విలువ రూ. 21.06 లక్షలు ఉంటుందని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ కె.శ్రీనివాసరావు తెలిపారు. డ్రగ్స్ పట్టుకున్న టీమ్‌లో సీఐ సిహెచ్. చంద్రశేఖర్, ఎస్సైలు బి.యాదయ్య,జి .హన్మంత్, పి.శ్రీనివాసరెడ్డి, కానిస్టేబుల్ ప్రభాకరరెడ్డి ఉన్నారు.డ్రగ్స్ను పట్టుకున్న డీటీఎఫ్, ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్‌డ్కెరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి, మెదక్ డిప్యూటి కమిషనర్ హరికిషన్, అసిస్టేంట్ కమిషనర్ జి .శ్రీనివాసరెడ్డిలు అభినందించారు.

# అనర్హులకు జారీ చేసిన పట్టాపాసు పుస్తకాలు రద్దు చేయాలి

## -ఎంపీ రఘునందన్ రావు

(తెలంగాణ పత్రిక సంగారెడ్డి స్టాపర్‌జనవరి21)రామచంద్రాపురం మండలం వెలిమల రెవెన్యూ గ్రామ పరిధిలోని 85 ఎకరాల గ్యాఫ్ ల్యాండ్. బిల్లాదాఖల భూములలో అనర్హులకు జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలు రద్దు చేయాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. సోమవారం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై బ్లాక్ షర్ట్ ధరించి వచ్చిన ఎంపీ రఘునందన్ రావు కలెక్టర్ వల్లూరు క్రాంతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% వెలిమెల గ్రామ పరిధిలోని బిల్లాదాఖల భూమిలో 80 గిరిజన కుటుంబాలు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. సాగు చేసుకుంటున్న ఈ భూముల కోసం గిరిజన రైతులు 1994లో హైకోర్టులో రిట్ పిటిషన్ వేయగా హైకోర్డు గిరిజన రైతులకు న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చిందన్నారు.కానీ ఆనాటి నుంచి ఈనాటి వరకు రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు సమర్పించిన వారి నుంచి ఎలాంటి స్పందన లేదని ఆరోపించారు. దశాబ్దాల కాలంగా ఈ బిల్లాదాఖల భూములలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజనులను కాకుండా స్థానికేతర భూస్వాములకు గత సంవత్సరం డిసెంబర్ 21, 2024న సర్వే నెంబర్ 632 నుంచి 643 వరకు నూతన సర్వేనంబర్లు వేసి అక్రమ పట్టా పాస్ పుస్తకాలు



జారీ చేశారని ఆరోపించారు. అర్హులైన వారికి కాకుండా చట్టవిరుద్ధంగా జారీ చేయబడిన అక్రమ పట్టాపాసు పుస్తకాలను రద్దు చేసి గిరిజనులకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్నారన్నారు. ఈ విషయాలు స్థానిక పార్లమెంట్ సభ్యునిగా నాకు తెలియగా వెలిమెల రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వేనంబర్ 632 నుంచి 643 వరకు గల సర్వేనంబర్లలో అక్రమంగా చట్టవిరుద్ధంగా అనర్హులకు జారీ చేసిన పట్టాపాసు పుస్తకాలు రద్దు చేయాలని కోరారు

# సిరిసిల్ల నేత కార్మికులకు అండగా ప్రజా ప్రభుత్వం

**-సిరిసిల్ల నేతన్నలకు ఇందిరా మహిళా శక్తి చీరల కోసం 4.24 కోట్ల మీటర్ల ఆర్డర్**
**-ఇప్పటికే పెండింగ్ లో ఉన్న 500 కోట్ల బకాయిలు విడుదల**
**-మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ**

సిరిసిల్ల,జనవరి21,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల చేనేత కార్మికులకు ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం స్వయం సహాయక సంఘాలకు అందించే యూనిఫాం చీరల ఆర్డర్ ఇచ్చి పెద్ద ఎత్తున పని కల్పించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు అందించే ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా అందరికీ ఒకే రంగు గల ఒక్కొకరికి ఒక్కో చీరను అందజేసేందుకు 4.24 కోట్ల మీటర్ల చీరల ఆర్డర్స్ అందజేసినట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 30 వ తేది లోపు ఈ చీరలు సిద్ధం కానున్నాయని ఆకాంక్షించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సిరిసిల్ల కి 50 కోట్లతో యార్న్ బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు



తెలిపారు.స్కూల్ యూనిఫాం మరమగ్గాల సంఘాలకు 65.67 లక్షల మీటర్స్ ఆర్డర్ ఇచ్చామని గుర్తు చేశారు. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న వివిధ శాఖలకు సంబంధించి 500 కోట్ల బకాయిలు విడుదల చేశామని తమ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని వెల్లడించారు. గత ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యలను విస్మరించిందని బకాయిలు కూడా చెల్లించకుండా చేనేత కార్మికులను ఇబ్బందులకు గురి చేసిందని తెలిపారు.

# పటాన్ చెరులో కాంగ్రెస్ పార్టీ ని కనుమరుగు చేసే ప్రయత్నంలో గూడెం మహిపాల్ రెడ్డి

తెలంగాణ పత్రిక సంగారెడ్డి స్టాపర్ జనవరి21)అసలు పటాన్ చెరులో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందా బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉందా అని అయోమయంలో ప్రజలు పటాన్ చెరు క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటో ఇప్పటి వరకు లేకపోవడం సిగ్గుచేటు ఇంకా మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ గారి ఫోటోలు, బీఆర్ఎస్ పార్టీ కలర్ కుర్చీలు ఉన్నాయి అంటే మహిపాల్ రెడ్డి గారికి బీఆర్ఎస్ పార్టీ పైన ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందిపటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో క్యాంప్ కార్యాలయంలో రివ్యూలు, నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో శంకుస్థాపనలు అసలు పటాన్ చెరు లో కాంగ్రెస్ పార్టీ పవర్ లో ఉందాబీఆర్ఎస్ పార్టీ పవర్ లో ఉందాఏమ్మెల్యే గారి ఆస్తులు, వారి పైన ఉన్న కేసులు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆస్తులు కాపాడుకోవడానికి వచ్చి కాంగ్రెస్ పార్టీ ని కనుమరుగు చేస్తున్నారు అసలు కాంగ్రెస్ పార్టీ అదిష్టానం ఏమి చేస్తుంది అటు ఇటు కానీ ఈ బీఆర్ఎస్ ఏమ్మెల్యే పైన చర్యలు తీసుకుంటారా లేదాపటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా ఇంకా ఓపిక పడుతున్నాంఅన్ని భరిస్తూ



కార్యకర్తలాంత మౌనంగా ఉన్నాంఓపిక నశించింది అనుకో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పవర్ ఏంటో చూపిస్తాం

# ప్రజల సమస్యలకు పరిష్కారం - ప్రధాన లక్ష్యం

## -కలెక్టర్ క్రాంతి వల్లూరు.

(తెలంగాణ పత్రిక సంగారెడ్డి స్టాపర్ జనవరి 21)ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలను ఖచ్చితంగా షెడ్యుల్ ప్రకారం నిర్వహించాలిగ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలిలబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియఅర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యంలిప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి.జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 56 మంది తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ , అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి తో కలిసి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జిల్లాలోని ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) పై ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యుల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని, ఎక్కడ కూడా



నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. గ్రామ సభలలో ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్ లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, గ్రామ సభలలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, గ్రామ సభలను ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో నిర్వహించాలని, గ్రామ సభలకు స్రుత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో లబ్దిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని, అభ్యంతరాలుంటే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎలాంటి అపోహలు తలెత్తకుండా ప్రజలకు స్పష్టంగా వివరించాలని, ఈ మొత్తం సంక్షేమ పథకాల రోజు వారీ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హైడ్రా పోలీస్ స్టేషన్ కార్యాలయ ఏర్పాట్లను పరిశీలించిన ఏవీ రంగనాథ్...

**- బుద్ధభవన్ పక్కనే ఉన్న కార్యాలయంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు**
**- పోలీస్ స్టేషన్‌కు ఉద్దేశించిన భవనాన్ని పరిశీలించిన రంగనాథ్**
**పలు సూచనలు చేసిన హైడ్రా కమిషనర్**

– హైదరాబాద్‌లోని బుద్ధ భవన్ పక్కన హైడ్రా పోలీస్ స్టేషన్ కార్యాలయ ఏర్పాట్లను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. బుద్ధ భవన్‌లో హైడ్రా కార్యాలయం ఉంది. ఈ పక్కనే హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని గతంలోనే ప్రకటించారు. ఈ క్రమంలో బుద్ధ భవన్ పక్కనే ఉన్న భవనంలో హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నారు.ఈ క్రమంలో పోలీస్ స్టేషన్‌కు ఉద్దేశించిన భవనాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. హైడ్రా పోలీస్ స్టేషన్‌లో కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్ తరహాలోనే లోపల గదులు, క్యాబిన్ల నిర్మాణాలు ఉండాలని సూచనలు చేశారు.స్టేషన్ అధికారుల క్యాబిన్లతో పాటు ఫిర్యాదుదారులకు కల్పించాల్సిన వసతులపై కూడా రంగనాథ్ సమీక్ష నిర్వహించారు. హైడ్రా పోలీస్ స్టేషన్ సైన్ బోర్డులు బాగా కనిపించేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల వాహనాల పార్కింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని సూచన చేశారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపు..

## చిన్నకోడూర్ మండలంలో మొదలైన ప్రజా పాలన గ్రామసభలు



చిన్న కోడూర్. జనవరి. 21.( తెలంగాణ పత్రిక). సిద్దిపేట జిల్లా, చిన్నకోడూర్ మండలం, రామంచ గ్రామంలో, తెలంగాణ వ్యాప్తంగా నాలుగు పథకాలలో భాగంగా, చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలో నాలుగు పథకాలను ప్రారంభించిన అధికారులు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన అర్హులకే ప్రభుత్వ పథకాలను వివరిస్తూ. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, లబ్ధిదారుల జాబితా ప్రకారం ఎంపిక చేసిన చిన్న కోడూర్ తహసిల్దార్ జయలక్ష్మి, నాలుగు పథకాలను ప్రారంభించారు, తహసిల్దార్ మాట్లాడుతూ జాబితాలో పేర్లు రానివారు దరఖాస్తు చేసుకోవాలని ఎవరు కూడా ఆందోళన చెందవద్దని తాసిల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ జయదేవ్ ఆర్య, తహసిల్దార్ జయలక్ష్మి, వ్యవసాయ అధికారిని, సాత్విక, సెక్రటరీ శేఖర్ చారి, ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గయ్య, పలువురు అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, వివిధ పార్టీల నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, లబ్ధిదారుల ఆశావాహులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అర్హుల గుర్తింపు పకడ్బందీగా నిర్వహించాలి

### - రేషన్ కార్డు ల జారీ, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు నిరంతర ప్రక్రియ
### - పారదర్శకంగా లబ్దిదారుల గుర్తింపు-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జనవరి 21:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం అర్హుల గుర్తింపు పకడ్బందీగా నిర్వహిస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో గ్రామ, వార్డ్ సభలకు ఈ నెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు శ్రీకారం చుట్టింది.ఇందులో భాగంగా తంగళ్ళపల్లి మండలం గండిలచ్చపేటలో నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై పరిశీలించారు. అర్హుల గుర్తింపు కోసం చేపట్టిన సభలో కూర్చుని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం జిల్లాలోని ఆయా గ్రామాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డ్ ల్లో అర్హుల గుర్తింపు సభలు నిర్వహిస్తున్నామని వివరించారు. అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందుతాయని వెల్లడించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు అనేవి నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. వివిధ కారణాలతో దరఖాస్తు చేసుకొని వారు సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల నమోదు కు అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఆయా పథకాలు అర్హులైన వారికి అందుతాయని, ఎంపిక పారదర్శకంగా చేపడుతామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్వో జయంత్ కుమార్, ఎంపీడీవో కే.లక్ష్మీనారాయణ తదితర అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు ద్వారా మరో అభివృద్ధి

### డిసిసి ఓబీసీ ఛైర్మన్ శెట్టి రామచంద్రరావు





సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 21: సూర్యాపేట జిల్లా మేళ్లచేర్వు మండలం రేవురు గ్రామం గంగపాలెంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు ద్వారా మంజూరు చేసిన సీసీ రోడ్డులను సూర్యాపేట జిల్లా డీసీసీ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ శెట్టి రామచంద్రరావు పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాత్రమే హుజూర్ నగర్ నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని,జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని,రేవూరు గ్రామం ఇంకా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు,అరమాస శ్రీనివాస రావు, మాజీ ఎంపీటీసీ బొమ్మ కంటి కొండలు,విప్పకుంట్ల సుధాకర్ రెడ్డి, సాధం సత్యనారాయణ,పసుపులేటి హనుమంతురావు,రంగా లక్ష్మి నారాయణ, సీతారామయ్య, సాధం కోటయ్య, బొమ్మకంటి బ్రహ్మయ్య, కొమ్ము కొండయ్య, మాజీ ఎంపీటీసీ డొక్కా శంబయ్య, మేగడ సీతయ్య, జూనేబోయిన అచ్యుంతరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ 5వ డివిజన్లో ప్రజాపాలన సమావేశం

## అర్హులందరూ ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 21 (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ ఐఐసిటి కమ్యూనిటీ హాల్లో స్థానిక కార్పొరేటర్ సింగరెడ్డి పద్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన వార్డు సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ మున్సిపల్ అధికారులు పాల్గొని అర్హులైన వారి నుండి రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరు రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇల్లు కోసం మున్సిపల్ కార్యాలయంలో గాని,మీసేవ కేంద్రంలో గాని దరఖాస్తు చేసుకొని అవకాశాన్ని వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విశ్వగుప్త సింగిరెడ్డి రాజు రెడ్డి,పబ్బు సత్యనారాయణ పూర్ణిమ డివిజన్ నాయకులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పెంచిన ఎంబీఏ సెమిస్టర్

# పరీక్షల ఫీజులను వెంటనే తగ్గించాలి

### -ఎ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి శివకుమార్ గౌడ్



రంగారెడ్డి జనవరి 21 (తెలంగాణ పత్రిక):-పెంచిన ఎంబీఏ సెమిస్టర్ పరీక్షల ఫీజులను వెంటనే తగ్గించాలి అని ఎ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి శివకుమార్ గౌడ్ అన్నారు.అఖిల భారత యువజన సమాఖ్య (ఎ ఐ వై ఎఫ్)రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పి శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ఓయూ పరిధిలోని ఎంబీఏ కోర్సులకు సెమిస్టర్ ఫీజును 5000 రూపాయలను వసూలు చేయడం పేద విద్యార్థులకు తుది భారంగా మారిందని అన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు విడుదల చేయకుండా, ఏటా విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్స్ ఇవ్వకుండా సెమిస్టర్ ఫీజులు పెంచడం ఎంతో విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎంబీఏ వృత్తి విద్య కోర్సు చేయడం భారంగా మారిందని, పేదల పాలిట అందని ద్రాక్షగా ఎంబీఏ కోర్సు ఉందని అన్నారు. సెమిస్టర్ కు 5000 రూపాయల ఫీజులు వసూలు చేయడం అంటే సంవత్సరానికి 10000 రూపాయలు పేద విద్యార్థులకు భారంగా ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా ఓయూ అధికారులు,రాష్ట్ర ప్రభుత్వం ఎంబీఏ విద్యార్థుల గోస అర్థం చేసుకుని పెంచిన ఎంబీఏ పరీక్ష ఫీజులను వెంటనే తగ్గించాలని అఖిల భారత యువజన సమాఖ్య గా (ఎ ఐ వై ఎఫ్) వారు డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలి

### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామ్యేలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 21: ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డుల కు సంబంధించిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందజేయడం జరుగుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామ్యేలు అన్నారు.మంగళవారం రోజు మోత్కూర్ మండలం పాలడుగు లో నిర్వహించిన ప్రజాపాల గ్రామ సభలో ఎమ్మెల్యే తో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 26 వరకు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి వివిధ పథకాల క్రింద అర్హులను గుర్తించేందుకు గ్రామ సభలో పరిశీలన నిర్వహించడం జరిగిందని తెలిపారు.వచ్చిన ప్రతి దరఖాస్తులు తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని భరోసా ఇచ్చారు.వ్యవసాయ సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా గుర్తించామని అన్నారు.పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు.అదే విధంగా సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఒక్కో విడత 6 వేల రూపాయలు చొప్పున రెండు విడుదలకు 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో నమోదు చేయబడి 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు.కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తు సమగ్ర పరిశీలన జరిపి ప్రభుత్వం మార్గదర్శకాలు అనుగుణంగా నిర్ధారించమని తెలిపారు.ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని వారితో పాటు అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారినుండి ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని,దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన దరఖాస్తులు గ్రామ సభల ద్వారా ఆమోదించుకొని, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడం జరుగుతుందన్నారు.ఈ విషయంలో అనవసర ఆందోళ నకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గత గ్రామ సభలో ఇళ్ళు లేని వారి నుంచి దరఖాస్తులను స్వీకరిం చి, క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని అన్నారు.వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభల్లో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఎలాంటి అభ్యంతరాలు లేకుండా గ్రామసభ వీటికి ఆమోదం తెలిపింది.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి యాదయ్య,స్థానిక అధికారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వ్యవసాయ మోటార్ వైర్

# చోరీలకు పాల్పడుతున్న నిందితుడు అరెస్టు

### డిఎస్పి- కె.శివరాం రెడ్డి



తెలంగాణ పత్రిక, నల్లగొండ జనవరి 21:నల్లగొండ జిల్లాలో వ్యవసాయ భూముల వద్ద దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చెయ్యడం జరిగింది.అందులో బాగంగా 2025 జనవరి 21 తేదీన ఉదయం సుమారు 10 గంటల ప్రాంతములో పక్కా సమాచారముతో నార్కెట్ పల్లి పోలీసు వారు నార్కెట్ పల్లి బస్ స్టాండ్ వద్ద అనుమానాస్పదంగా వున్న లావుద్య తిరుమలేష్ ని ఆపి తనని విచారించగా తిరుమలేష్ తన స్నేహితులు అయిన సైదా శ్రీను అను వారు పట్ట పగలు రక్కి చేసి వ్యవసాయ భూముల వద్ద ఎలెక్ట్రికల్ వైర్ చోరీలకు పాల్పడినాడని తెలిపినాడు.లావుద్య తిరుమలేష్ ప్రస్తుత నివాసం బంజారా కాలనీ, హయాత్ నగర్, రంగా రెడ్డి జిల్లా తనకి హైదరాబాద్.లావుద్య తిరుమలేష్ తన స్నేహితులు అయిన సైదా శ్రీను అను వారు జనవరి 15 తేదీన సాయంత్రం 07:30 గంటలకి నార్కెట్ పల్లి నుండి ఏనుగులదొరి వెళ్ళ దారి లో నార్కెట్ పల్లి గ్రామ శివారులో సామ కొండల్ రెడ్డి వ్యవసాయ పొలం వద్ద మోటార్ బోర్ వైర్ ని కట్ చేసి చోరి.పైన పట్టుబడిన నేరస్థడు అయిన లావుద్య తిరుమలేష్ (21) చెడు వ్యసనాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆశతో తాను అనుకున్న పథకం ప్రకారముగా వ్యవసాయ భూముల వద్ద ఎలెక్ట్రికల్ వైర్ చోరీలకు పాల్పడుతున్నాడు.అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు.ఇట్టి నేరస్తులను పట్టుకోవడములో నల్గొండ డి.ఎస్.పి. కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో నార్కెట్ పల్లి సిఐ నాగరాజు ఆద్వర్యములో నార్కెట్ పల్లి ఎస్ఐ క్రాంతి కుమార్,హెడ్ కానిస్టేబుల్ రాము,కానిస్టేబుల్ శివ శంకర్, గిరిబాబు, తిరుమల్, సత్యానారాయణ, అఖిల్, మహేశ్, సాయి కుమార్ ఇతర సిబ్బంది సహకారముతో నేరస్థుడిని పట్టుకోవడము జరిగినది.ఇట్టి నేరస్థుడిని చాకచక్యంగా పట్టుకోవడములో ప్రతిభ కనభర్చిన సిబ్బందిని జిల్లా ఎస్పి ప్రత్యేకముగా అభినంధిచినారు.

## పేదలకు సొంత ఇంటి కల నిజం

# చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### - ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూలీల జీవితానికి భరోసా- అర్హులందరికీ రేషన్ కార్డులను అందజేస్తాం-టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 21, (తెలంగాణ పత్రిక): పేదలకు సొంత ఇంటి కల నిజం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూలీల జీవితానికి భరోసాగా మారుతుందని, అర్హులందరికీ రేషన్ కార్డులను మంజూరు చేసి పంపిణీ చేస్తామని టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు పేర్కొన్నారు. గజ్వేల్ మండలంలోని జాలిగామలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో శ్రీకాంత్ రావు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమంనిరుపేదలకు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం, భూమిలేని నిరుపదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అలాగే రేషన్ కార్డు నమోదు ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా నేరుగా లబ్ధిదారులను గ్రామ సభ ద్వారా నిర్వహించి గ్రామ ప్రజల సమక్షంలోనే ఎంపిక చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని ఆయా పథకాలకు అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఏదైతే హామీలు ఇచ్చిందో హామీలకు కట్టుబడి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో పది సంవత్సరాలు గడిచిన ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒక్కొక్కటి నెరవేర్చుతున్నామన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# వర్జినల్ పాస్‌పోర్ట్ మిస్సయినది

తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరో: నేను, దువ్వూరి గీతంష్, తండ్రి దువ్వూరి కుమార్ రెడ్డి, వయస్సు సుమారు 21 సంవత్సరాలు, వృత్తి: విద్యార్థి, ఆర్/ఓ. ఇంటి నెంబర్: 4-6, సుచిర్ ఇండియా టింబర్‌లీఫ్, సతంరాయ్ గ్రామం, శంషాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500052, భారతదేశం, గంభీరంగా ప్రమాణం చేస్తూ కింది విషయాలను ధృవీకరిస్తున్నాను: 1. ఈ అఫిడవిట్‌లోని వాస్తవాలు నాకు పూర్తిగా తెలుసునని నేను ఇక్కడ డిపోనెంట్‌గా సమర్పిస్తున్నాను. 2. నేను నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ నం. M 9972604, 20-01-2025 తేదీ, సుమారు 02:20 %ా.వీ% సమయంలో శంషాబాద్ బస్టాండ్ ఆవరణలో, ఫోటోకాపీలు తీసుకుంటున్నప్పుడు కోల్పోయినట్లు సమర్పిస్తున్నాను. నేను ఎంత ప్రయత్నించినా, నా పాస్‌పోర్ట్ ట్రేస్ చేయలేకపోయాను. అది తిరిగి దొరకదు. 3. నేను S.H.O, RGIA పోలీస్ స్టేషన్, శంషాబాద్ గారిని, దయచేసి నా పాస్‌పోర్ట్ నం. M 9972604 ను కనుగొని, వీలైనంత త్వరగా నాకు అందజేయమని వినమ్రంగా అభ్యర్థిస్తున్నాను. 4. నా జ్ఞానం మరియు నమ్మకం మేరకు పైన పేర్కొన్నది నిజం మరియు సరైనదని నేను ధృవీకరిస్తున్నాను.

స్థలం: శంషాబాద్
తేదీ: 21-01-2025
డిపోనెంట్ సంతకం
(దువ్వూరి గీతంష్)
మొబైల్ నంబర్: 7702291193

## వివేకానంద ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత. ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్..



కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 21.కోటగిరి మండల కేంద్రంలోని శ్రీరామకృష్ణ సేవాసమితి ఆవరణలో స్వామి వివేకానంద విగ్రహానికి మంగళవారం నిజామాబాద్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యపు అధ్యక్షులు కొడాలి కిషోర్ (టాస్మా) ఆధర్వంలో పూలమాలలు అర్పించి , శ్రీ వివేకా నంద ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత, ఆయన అడుగుజాడలలో ప్రతి ఒక్కరు నడవాలని పేర్కొన్నారు, తిథి ప్రకారం వివేకానంద జన్మదినం జరుపుకోవడం ఆనందం కలిగిస్తుందన్నారు , గురుదేవులు రామకృష్ణ పరమహంస అడుగుజాడలలో వివేకానంద నడుచుకుని ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని, సనాతన ధర్మాన్ని కాపాడారని, వివేకానంద బలమే జీవనం, బలహీనతే మరణమని , యువకులను ఉత్తేజపరిచిన దార్శని కుడు వివేకానంద అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ నాయకులు తెల్ల రవికుమార్,జిల్లానాయకులు వినోద్,జి.హనుమంతరావు ,యార్లగడ్డ శ్రీనివాసరావు, బోధన్ డివిజన్ అధ్యక్షులు హరికృష్ణ, పి. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జనవరి 21 :అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్టు తంగళ్ళపల్లి ఎస్సై బి.రామ్మోహన్ తెలిపారు.ఎస్సై మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం వేణుగోపాల్ పూర్ సమీపంలో గల వాగులో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు దాడి చేయగా టీఎస్23టి 9333 నెంబర్ గల ట్రాక్టర్‌లో ఇసుకను నింపడానికి ప్రయ త్నిస్తున్న వ్యక్తులు పోలీసులు వస్తున్నారని గమనించి ట్రాక్టర్ ని వదిలిపెట్టి పారిపో యారని, ఇట్టి టాక్టర్ ను పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.





జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిది (జనవరి 21):జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి మరియు జహీరాబాద్ టౌన్ సిఐ శివలింగం గారి ఆద్వర్యంలో జహీరాబాద్ పట్టణం మరియు సర్కిల్ పరిది లో గల బ్యాంక్ అధికారులుమరియు ఏటీఎం లొ నగదు నింపే ఏజెన్సీ వారితో బ్యాంకులవద్ద మరియు ఏటీఎంల వద్ద తీసుకోవల్సిన సెక్యూ రిటీ మెలుకువలు అలారం సిస్టమ్ అలెర్ట్నెస్ గూర్చి అనుమానిత వ్యక్తుల పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి క్లుప్తంగా వివరించి పాటించాల్సిందిగా తెలిపడం జరిగిందిటౌన్ ఎస్ఐ కాశీనాథ్ రూరల్ ఎస్ఐ ప్రసాద్ రావు కోహీర్ ఎస్ఐ సతీష్ లు పాల్గొన్నారు

# ఆర్ టి ఏ నియమ నిబంధనలు భాధ్యతయుతంగా పాటించాలి
## రాష్ట్ర రీజనల్ ట్రాన్స్పోర్ట్ ఆథారిటీ సభ్యులు పడాల రాహుల్

చొప్పదండి, తెలంగాణ పత్రిక, జనవరి 21 జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా మంగళవారం కరీంనగర్ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో చొప్పదండిలోని నవోదయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా తెలంగాణా రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా పడాల రాహుల్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జనవరి మాసంలో దేశ వ్యాప్తంగా అవగాహన సదస్సులు ఎర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. ప్రభుత్వాలు అవగాహన కల్పిస్తాయి, ప్రమాదాలను నియంత్రించే చర్యలు చేపట్టగలుగుతారు కానీ అందరి కన్నా ఎక్కువ బాధ్యత వాహన దారుల పైనే ఉంటుంది అన్నారు. ఆర్ టి ఏ నియమ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవరించాలని కోరారు. కార్యక్రమం ముగింపులో పడాల రాహుల్ వాహన విద్యార్థిని విద్యార్థులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డి టి ఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఎం వీ ఐ రవి కుమార్ , ఏ



ఎం వీ ఐ హరిత, రిటైర్డ్ డి టి ఓ జైపాల్ ( ట్రైనింగ్ ) అధికారులు, వాహనదారులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చందు, మార్కెట్ చైర్మన్ మహేష్,కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి లో అందరూ భాగస్వామ్యులు కావాలి
## అందరూ కలిసిమెలిసి జీవించడం సూర్యాపేట సంస్కృతి



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 21:సూర్యాపేట పోరాటాల పురిటిగడ్డ ఇక్కడ వ్యాపారులు ఉద్యమాలలో పాల్గొని తిరుగుబాటు చేసిన చరిత్ర ఉందిఅభివృద్ధి లో అందరూ భాగస్వామ్యులు కావాలని,సూర్యాపేట పట్టణంలో శాంతియుత వాతావరణంలో ఇప్పటి మాదిరిగానే ప్రజలు మున్ముందు కూడ అందరూ కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవించాలని, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు జరిగిన సూర్యాపేట మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని పదవి కాలం ముగింపు సందర్భంగా కౌన్సిలర్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో సూర్యాపేట మున్సిపాలిటీకి పెద్దఎత్తున నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి చేసినట్లు చెప్పారు. సూర్యాపేట పోరాటాల గడ్డ అని, ఇక్కడ వ్యాపారులు కూడ పోరాటాలలో పాల్గొన్న చరిత్ర వుందని, ఆ చైతన్యంతోనే దళిత మహిళను మున్సిపల్ చైర్మన్ గా నియమించామని అన్నారు. గతంలో సద్దల చెరువు ను మినీ ట్యాంక్ బండ్ గా నిర్మాణం చేసుకున్నామని, పుల్లారెడ్డి చెరువు వద్ద పనులు పూర్తి కాలేదని, అలాగే నల్లచెరువు వద్ద కూడ మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం చేయడానికి సూర్యాపేట ఎమ్మెల్యే గా తనవంతు కృషి చేస్తానని అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ కార్మికులు, సిబ్బంది మెరుగైన పనితీరుతోనే మున్సిపాలిటీ కి జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయని, ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కూడా కొనసాగించి, పట్టణ అభివృద్ధి లో శాంతి భద్రతలను కాపాడడంలో సమన్వయంతో కలిసిమెలిసి వనిచేయాలని అన్నారు. వాడివేడిగా మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంపట్టణంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్ లు ప్రశ్నించారు. బస్తీలలో నీటి సరఫరా ను మెరుగు పరచాలని, పేదలు నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నారని పలువురు కౌన్సిలర్ లు కమీషనర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, 42 వ వార్డు కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటి సరఫరా పెంచాలని, అనేక మార్లు కౌన్సిల్ సమావేశంలో చెప్పినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఫ్లోర్ లీడర్ లు, కౌన్సిలర్ లతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
## నిజమైన అర్హులకు సంక్షేమ ఫలాలను అందజేస్తాం

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) జనవరి21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. మంగళవారం ములుగు మండలంలోని జీవింతరావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రం లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ తొ కలసి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఇప్పటికే పలు పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం మరో నాలుగు పథకాలను ఈ నెల 26 నుండి అర్హులకు అందించడానికి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. గ్రామ సభలు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు నిజమైన అర్హులను గుర్తించడానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామసభల అనంతరం ఎంపిక చేసిన అర్హులపై ఎలాంటి అభ్యంతరాలను అధికారులకు తెలియజేయాలని, పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరమే సంబంధిత పథకాల అర్హులను ప్రకటించడం జరుగుతుందని స్పష్టం చేశారు. సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. సంబంధిత అధికారులు నిర్వహిస్తున్న గ్రామ సభలకు ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి కొమురయ్య, ఎంపీ ఓ రహీం పంచాయితి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు గ్రామపంచాయతీల్లో గ్రామసభలు నిర్వహణ
## గ్రామపంచాయతీ ల్లో గ్రామ సభలో నిర్వహించామని తెలిపిన ఎంపీడీవో ధారావత్ శ్రీను

తెలంగాణ పత్రిక: జనవరి 21: ఆళ్లపల్లి మండలం:మండల పరిధిలోని నాలుగు గ్రామపంచాయతీలలో కొత్త రేషన్ కార్డుల గురించి ఇందిరమ్మ ఇండ్ల గురించి రైతు భరోసా గురించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా గురించి గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధారావత్ శ్రీను,ఎంపీ ఓ సీతారామరాజు మాట్లాడుతూ ఈనెల జనవరి 26 నుంచి నాలుగు పథకాల అమలు కై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గ్రామసభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు ఇందిరమ్మ ఇల్లు,కొత్త రేషన్ కార్డు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలు అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా అమలవుతాయని తెలిపారు ఎవరు ఆందోళన చెందవద్దని అర్హులైన వారందరికీ పథకాలు వస్తాయని అన్నారు పథకాలు రానివారు ఎవరైనా ఉంటే దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో.ఆర్ ఐ బుల్లి బాబు, ఏ ఈ ఓ విజయ్, ఏపీవో



రఘునాథ్, టి ఏ శంకర్, ఎఫ్ ఎ రాములు,అడవి రామవరం సెక్రెటరీ తంబాల పుష్ప రాజ్,దొంగతోగు కార్యదర్శి నడిమిగూడెం కార్యదర్శి,అన్ని పార్టీల నాయకులు పంచాయతీల సిబ్బంది గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు ఆటల పోటీలు

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 21, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీచెన్ రాజ్ పండరి ఆధ్వర్యంలో గజ్వేల్ న్యాయవాదులకు మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రియాంక చెస్, క్యారం ఆటలను ఆడి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రియాంక మాట్లాడుతూ న్యాయవాదులు ఎప్పుడు కేసులు వాదిస్తుంటారు, కాబట్టి సంవత్సరానికి ఒకసారైనా ఇలా అందరూ న్యాయవాదులు కలిసి చెస్, క్రికెట్, వాలీబాల్, షటిల్, క్యారం లాంటి ఆటలు ఆడటం వల్ల మానసికంగా ఉత్సాహాన్నిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సెక్రెటరీ కనకయ్య, జాయింట్ సెక్రటరీ కరుణాకర్, సీనియర్ న్యాయవాదులు వి శ్రీనివాస్, బాలముకుందరెడ్డి, వి వి రమణ, హరిశంకర్, వనం భాస్కర్, కిరణ్ సాగర రావు, సుదర్శన్, ఎల్లం, బి భాస్కర్, అశోక్, ఇర్ఫాన్, రామకృష్ణ, స్వామిలతో పాటు మరికొందరు న్యాయవాదులు పాల్గొన్నారు.



# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి..



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి : కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని బండాపల్లి, బోల్లక్ పల్లి , గౌరారం జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు 14 సంవత్సరాల లోపు బడి బయట పిల్లల సర్వే నిర్వహిస్తున్నమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ గోపాల్ ఠాకూర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ బడికి వెళ్లకుండా గ్రామాలలో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు, పిల్లలకు కౌన్సెలింగ్ నిర్వహించి సమీప పాఠశాలలో చేర్పిస్తున్నామని తెలిపారు.

# అన్నీ వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం- కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 21 ,తెలంగాణా రాష్ట్రంలోని అన్నీ వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా సాగిస్తున్నదని. తెలంగాణా ప్రభుత్వం ఈ నెల 26 తేదీ నుండి అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా ఆరు గ్యారంటీల ను ప్రకటించిందని, వాటిలో ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విధ్యుత్ వంటి పథకాలను నిర్విఘ్నంగా అమలులి చేస్తున్నదన్నారు. ఇటీవల రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నార న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఆదరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్ కోరారు.

# ఆందోళన వద్దు..అర్హులకు పథకాలు..ఆఫీసర్స్ కృష్ణవేణి, రవి.

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 21: ఎవరూ ఆందోళన చెందవద్దని అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి,తాసిల్దార్ రవి. వేర్వేరు గ్రామాలలో అన్నారు. మండలంలో రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మ భరోసా, రైతు భరోసా పథకాల లబ్ధిదారు లబ్ధిదారుల ఎంపిక,దరఖాస్తుల స్వీకరణ గ్రామసభలు చిన్న ముప్పారం,లక్ష్మీపురం, అయ్యగారి పల్లి,కోమటిపల్లి గ్రామాలలో మంగళవారం నిర్వహించారు. అయ్యగారి పల్లి కోమటిపల్లి స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి విజిట్ చేశారు. తాసిల్దార్ రవి చిన్న ముప్పారం,లక్ష్మీపురం లలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోమటిపల్లిలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా జరగలేదని ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి,జి పి సిబ్బందిపై అధికారులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల స్పెషలాఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు రూపా రాణి,బొమ్మెరవాణి,ముఖేష్,జాఫర్,ఏ ఈ ఓ ముజాహిద్,జూనియరసిస్టెంట్ వినయ్,ఐలేష్ ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# పోలీస్ పహారాలో గ్రామసభలు



నంగునూరు, జనవరి 21 (తెలంగాణ పత్రిక):తమ పార్టీపైనా, కేసీఆర్, హరీశ్ రావు తదిర నాయకులపైన అసత్య ప్రచారాలు ఆపి ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బిఆర్ఎస్ పార్టీ గట్లమల్యాల గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్ర బాబు, నాయకులు వేణుగోపాల్, బుద్ధి తిరుపతి, పరుశురాములు, శ్రీనివాస్, డిమాండ్ చేశారు. గట్లమల్యాలలో వారు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 13 నెలల నుండి అబద్దాలతో కాలం గడుపుతోంది అన్నారు. కాంగ్రెస్ పాలన పట్ల ప్రజా వ్యతిరేకత మొదలయిందని చెప్పారు. పోలీసు పహారాలో గ్రామ సభలు నిర్వహించడమే దీనికి సాక్ష్యం అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు కేసీఆర్, హరీశ్ రావుల నాయకత్వంలో ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 21, (తెలంగాణ పత్రిక):ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి వాహనాలను నడిపితేనే క్షేమంగా గమ్యస్థానాలను చేరుకుంటారని గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా పేర్కొన్నారు. మంగళవారం పోలీస్ ఇన్స్పెక్టర్ సైదా సిబ్బందితో కలిసి గజ్వేల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో యువకులకు, వాహనదారులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ బానోతు సైదా మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రతా మసోత్సవాల సందర్భంగా వాహనదారులకు, ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహణం నడిపేటప్పుడు వాహణంకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై
# ఎవ్వరు ఆందోళన చెందవద్దు

### -అర్హులందరికీ న్యాయం జరుగుతుంది -తహసిల్దార్ సరిత - జాబితాలో అర్హుల పేర్లు లేవని గ్రామస్తులు ఆందోళన



నంగునూరు, జనవరి 21 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 4 పథకాలపై ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని అర్హులందరికీ న్యాయం జరుగుతుందని తహశీల్దార్ జి. సరిత పేర్కొన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారులకు పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే నాలుగు పథకాలు రేషన్ కార్డు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి ప్రజలకు వివరించారు. అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ సూచించారు. పాలమాకుల గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో వివిధ పథకాల్లో లబ్ధిదారుల జాబితాలో ఉన్న పేర్ల ను అధికారులు చదివి వినిపించారు. దీంతో అక్కడున్న గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఎవరిని అడిగి ఈ జాబితాను తయారు చేశారు. తమకు అన్యాయం జరుగుతుందని అందరూ అనర్హత కలిగిన వారే జాబితా లోపేర్లు నమోదు చేశారని అర్హులైన మాకు అన్యాయం జరుగుతుందని ఆందోళనకు దిగారు. అక్కడున్న తహసిల్దార్ సరిత, రాజగోపాల పేట పోలీసులు గ్రామస్తులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఎంతకు వినకుండా వాదోపవాదాలు చేయడంతో పోలీసులు పెద్ద ఎత్తున అదనపు బలగాలను రప్పించారు. ఆందోళనకారులను అదుపు చేసి దరఖాస్తు చేసుకోవాలే తప్ప, గ్రామసభలో అల్లరి చేయవద్దని వారించారు. దరఖాస్తు చేసుకున్న వారు అర్హుల అయితే తప్పకుండా ప్రభుత్వ పథకం అందుతుందని తహసిల్దార్ వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం

### - కౌన్సిలర్ వరలక్ష్మి కనకయ్య- మూడవ వార్డు గ్రామసభలో పాల్గొన్న కౌన్సిలర్ వరలక్ష్మి కనకయ్య - ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 21, (తెలంగాణ పత్రిక): రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని మూడవ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోని మూడో వార్డులో మంగళవారం ఏర్పాటుచేసిన గ్రామసభలో పాల్గొన్న కౌన్సిలర్ వరలక్ష్మి కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విచ్చలవిడిగా హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని 13నెలలు అయినా ఏ ఒక్క హామీ పూర్తిగా అమలు చేయడం లేదన్నారు. అదే కేసీఆర్ ప్రభుత్వం ప్రజల ప్రక్షాన ఉండి ప్రజలకు ఎంతో ఉపయోగపడే పనులను చేసారని, రైతులకు రైతు బందు, రైతు బీమా, నిరంతర విద్యుత్, రైతులకు ఉచిత కరెంట్, సాగునీరు, తాగునీరు, ప్రాజెక్టులు, రోడ్డులు, చెట్లు పెంచడం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, న్యూట్రిషియాన్ కిట్లు, బతుకమ్మ చీరలు, మైనారిటీ వాళ్లకు బట్టలు, వృద్దులకు పింఛన్లు, వితంతు పింఛలు, వికలాంగుల పింఛన్లు, బీడీ పింఛన్లు, ఒంటరి మహిళాకు పింఛన్లు, డబుల్ బెడ్రూంలు, చెరువుల అభివృద్ధి, కేసీఆర్ కిట్లు, అలాగే 33 జిల్లాలను ఏర్పటూ చేసి జిల్లా కాలక్టరేట్లు జిల్లా పోలీస్ ఆఫీసులు, ఆర్డీవో ఆఫీసులు కొత్తగా నిర్మాణం చేపట్టారన్నారు. ఇలా చెప్పుకొంటూ పోతే ఎన్నో అభివృద్ధి పనులను కేసీఆర్ చేపట్టారని, దేశంలోనే తెలంగాణాను అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. తెలంగాణాను నంబర్ వన్ స్థానంలో నిలిపారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటాల కోసం గ్రామసభలు చేయడం తప్ప, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారులు చిత్తశుద్ధితో పనిచేసే అర్హులకు అన్ని పథకాలను అందజేయాలని సూచించారు.

# ఏఎంసి చైర్మన్, వైస్ చైర్మన్‌కు ఘన సన్మానం



కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 21.నిజామాబాద్ ఉమ్మడి జిల్లా, కోటగిరి ఉమ్మడి మండలాల ఎమ్మార్పీఎస్ నాయకులు కోటగిరి మార్కె ట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హన్మంతు కు, వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి డైరెక్టర్ శ్రీకాంత్ కు నూతన పదవి బాధ్యతలు స్వీకరించినందుకు గాను వారికి పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.... ఎమ్మార్పీఎస్ నాయకులంతా ఐక్యంగా ఉండి హైదరాబాద్ లో జరగబోయే లక్ష డబ్బుల 1000 గొంతుకల సభను విజయవంతం చేయాలని కోరారు.మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాఢ్ హనుమంతు మాట్లాడుతూ... నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులందరూ మర్యాదపూర్వకంగా కలిసి కార్యాలయానికి వచ్చి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలపడం చాలా సంతోషంగా ఉందన్నారు. నా తరుపున ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరం ఐక్యంగా ఉండి ముందుకు నడుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో గన్నారం మాజీ సర్పంచ్ దేగం హనుమంతు ఎమ్మార్పీఎస్ జుక్కల్ అధ్యక్షులు యాదవరావు, ఎస్ఎంసి మాజీ చైర్మన్ మారుతి, బిర్కూర్ రవి,కోటగిరి మండల ఎంఆర్పీఎస్ ఉపాధ్యక్షులు కన్నం శ్రీనివాస్, జెండా దినేష్, యాదవ్ నక్కేవారు డ్రైవర్ సాయిలు, జల్లపల్లి రాములు , లాలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అమలు

### - రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపు నిరంతర ప్రక్రియ
### - పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక తహసిల్దార్ కృష్ణ వెల్లడి



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం జనవరి21 తెలంగాణ పత్రిక:వెల్దుర్తి మండలంలో శెట్టిపల్లి కలాన్, బండ పోసాని పల్లి, ఎదులపల్లి, రామయ్య పల్లి, చర్లపల్లి, జలాల్పూర్, యసంతరావుపేట్, అందుగులపల్లి, హస్తాల్పూర్, గ్రామాలలో మంగళవారం తాసిల్దార్ కృష్ణ ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న నాలుగు ప్రతిష్టాత్మక పథకాలకు సంబంధించి అర్హులను గుర్తించేందుకు గ్రామ సభలు నిర్వహించారు ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కోసం గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు ఈ సమావేశంలో లబ్ధిదారుల వివరాలను సభకు వివరించారు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహిస్తామని తహసిల్దార్ కృష్ణ తెలిపారు ఆర్ఐ నర్సింగ్ యాదవ్ మరియు రెవెన్యూ వ్యవసాయ అధికారులు ఆయా గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# పొనుగోడు ప్రజా పాలన గ్రామ సభలో రచ్చ రచ్చ
# అధికారుల ఎంపికపై తిరగబడ్డ జనం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– జనవరి 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రం పరిధిలోని, పొనుగోడు గ్రామ పంచాయితీలో మంగళవారం రోజున, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు గ్యారెంటీల అమలులో భాగంగా ఏర్పాటుచేసిన ప్రజాపాలన గ్రామసభలో, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన, లబ్ధిదారుల వివరాలను పొనుగోడు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి జే. రవికుమార్ ప్రస్తావించిన నేపథ్యంలో, లబ్ధిదారుల ఎంపిక ఆగమ్య గోచరంగా, హాస్యాస్పదంగా ఉందని గ్రామస్తులందరూ మూకుమ్మడిగా అధికారులపై విరుచుకుపడ్డారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఆర్థికంగా స్థిరపడ్డ వారిని, గతంలో ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన వారిని, పక్కా గృహాలు కలిగి ఉన్న 12 మందిని, అధికారులు అర్హులుగా నిర్ణయించడంపై, ప్రజా పాలన గ్రామసభలో విస్మయానికి గురైన ప్రజలందరూ రచ్చ రచ్చ చేశారు. ఒక్కో సమయములో అధికారుల తీరుపై మండిపడ్డ జనం, వారిపై తిరగబడ్డారు.

## ఆపన్నహస్త మిత్ర బృందం
# రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 21, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ మండలం బంగ్ల వెంకటాపూర్ గ్రామంలో రెండు నిరుపేద కుటుంబాలకు ఆపన్నహస్త మిత్ర బృందం మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. 100వ కార్యక్రమం బంగ్లా వెంకటపూర్ గ్రామంలోని ఇటీవల ఒక నిరుపేద కుటుంబానికి చెందిన నర్సింలు అనే వ్యక్తి చనిపోవడం జరిగింది, తన భార్య అయినటువంటి స్వప్నకి కూడా ఆరోగ్యం సహకరించక ఇంటిపట్టునే ఉంటుంది, వృద్ధుడైనటువంటి తన తండ్రిని, సాత్విక అనే చిన్న కుమారుడిని చూసుకుంటూ జీవిస్తుంది, తన ఆరోగ్యం సహకరించక బయటికి వెళ్లలేని పరిస్థితి తండ్రీ కూడా మంచాన పడ్డాడు, వీరికి ఎటువంటి ఆస్తులు లేవని, నిరుపేదలైన వీరికి మా మిత్ర బృందం తరుపున నెలకి సరిపడ కిరాణం, నగదు 11వేలు మొత్తం 15 వేల రూపాయల వరకు అందజేసి అండగా నిలిచారు. 101 వ కార్యక్రమం ఇటీవల సోషల్ మీడియాలో బంగ్లా వెంకటాపూర్లో తల్లి మరణంతో అనాధలైన ముగ్గురు చిన్నారులు అనే కథనం చాలామందికి తెలిసిన విషయమే, వీరికి పలు సంస్థల నుండి ఎంతో స్పందన వచ్చి ఎవరికి తోచిన సహాయం వాళ్ళు చేస్తున్నారు. ఆపన్నహస్త మిత్ర బృందం తరుపున కూడా వీరికి నగదు రూపంలో ముగ్గురు పిల్లలకు 15 వేల రూపాయలు అందజేశారు. బయట నుండి వచ్చే డబ్బులు పోగు చేసి వీరికి రేపటి భవిష్యత్తు కోసం ఫిక్స్ డిపాజిట్ చేసే ఆలోచనలో వారు ఉన్నారు. కావున మా డబ్బులు కూడా దాంట్లో జమ చేసి ఫిక్స్ చేయమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాశికంటి బాలచంద్రం, ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్, సభ్యులు కొలిచెలిమే స్వామి, మంగళ సాయి, శైలజ, సత్యనారాయణ, గిరిబాబు, మల్లేశం, అరవింద్, భాస్కర్ రెడ్డి, అభినవ్ కృష్ణ, రాజు తో పలువురు గ్రామస్తులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

### ఆరూరు నుండి అప్పిరెడ్డిపల్లికి వెళ్లే బీటీ రోడ్డును మరమ్మతు చెయ్యాలి.
### మండల నాయకులు బండారు మైపాల్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు.



వలిగొండ మండలం తెలంగాణ పత్రిక జనవరి 20. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరూరు గ్రామం నుండి అప్పిరెడ్డిపల్లికి వెళ్లే బీటీ రోడ్డు గుంతలమయం రోడ్డు అధ్వాన పరిస్థితి ఉన్నందున ప్రయాణికులకు బ్యాంకుకు వచ్చే అధికారులకు కస్టమర్లకు ఇబ్బందిగా ఏర్పడుతుంది కెనరా బ్యాంకు కు రావాలంటే చాలామంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు దయచేసి ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి. రోడ్డును మరమ్మతులు చేయవలసిందిగా కోరుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి జినుకల మల్లేశం మాజీ సర్పంచ్ చెమ్మయ్య ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు కనకాచారి పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి-కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 21:– మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశమందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శాఖల వారిగా చేపట్టవలసిన పనులను అధికారులకు వివరించారు. పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో పరేడ్ నిర్వహణకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. దేశభక్తిని ప్రతిబింబించేలా విద్యార్థులచే వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలోని స్వాతంత్ర సమరయోధులను, ప్రముఖులను గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించాలన్నారు. పలు శాఖల ఆధ్వర్యంలో శకటాలు, స్టాళ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమం జరుగుతున్నంతసేపు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సభా వేదిక సమీపంలో అంబులెన్స్, అత్యవసర మందులు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులకు, అధికారులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్ లు, అదనపు ఎస్పి ఉపేంద్రా రెడ్డి, నిర్మల్, బైంసా ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డిలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్చి నిర్మాణానికి శంకుస్థాపన

### - భారీగా తరలివచ్చిన కాలనీవాసులు- వార్డు అభివృద్ధికి నిరంతర కృషి చేస్తాం- 19 వ వార్డు కౌన్సిలర్ అట్లూరి మంజుల హరిబాబు



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 21 హుజూర్ నగర్ పట్టణంలోని,19 వార్డులో శ్రీనగర్ కాలనీ నామకరణం చేస్తూ సుమారు 8 లక్షల వ్యయంతో ఆర్చి నిర్మాణానికి శంకుస్థాపన 100 కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ మున్సిపల్ చైర్పర్సన్ గెల్లి అర్చన రవి,మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి,దొంతగాని శీను,కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. 19వ వార్డు ప్రముఖులు డాక్టర్స్,రిటైర్ ఉద్యోగస్తులు,వార్డు ప్రజలు భారీ సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పలువురు ఈ సందర్భంగా పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో 19 వార్డు కౌన్సిలర్ అట్లూరి హరిబాబు మంజుల,ఎండి. అజీజ్ పాషా,డాక్టర్ మనోహర్, కాంగ్రెస్ ఫోర్ లీడర్ కస్తాల శ్రవణ్ కుమార్, చిలక బత్తిని సౌజన్య,గుండా ఫణి కుమారి, మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు,సమ్మెట సుబ్బరాజు, ఎం ఈ ఎఫ్ సీనియర్ నాయకులు బయ్యారపు రామారావు,రాజా, చింత్రియాల నాగయ్య,శాఖమూరి రవి, యూసుఫ్,కోల శీను,జహీర్, దొంతగాని జగన్, కోలపూడి యోహాన్, నారాయణ,మీరా,మురళి తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ పై అవగాహన
# కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే జారె




దమ్మపేట జనవరి 21 (తెలంగాణ పత్రిక)పైలట్ ప్రాజెక్టుగా గండుగులపల్లి గ్రామంలో సోలార్ విద్యుత్వ్యవసాయానికి గృహవినియోగానికి 100% రాయితీతో లబ్ధిదారులకు ఒక్కరూపాయి ఖర్చు లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చును భరించి సోలార్ విద్యుత్ సిస్టం అమర్చుతుంది సోలార్ విద్యుత్ ద్వారా మిగులు విద్యుత్ ను ప్రభుత్వమే కొనుగోలు చేసి డబ్బులు చెల్లెస్తుంది గండుగులపల్లి గ్రామంలో సోలార్ విద్యుత్ సిస్టం విజయవంతం అయిన వెంటనే నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి ఈ పథకం విస్తరిస్తాంఉమ్మడి ఖమ్మంజిల్లా మంత్రులు భట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని రాబోయే నాలుగు సంవత్సరాలలో అన్ని విధాల అభివృద్ధి చేస్తావిద్యుత్ శాఖ పనితీరు బాగుంది ఆ శాఖకు సంబంధించిన సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తున్నందుకు వారికి ప్రత్యేక అభినందనలునియోజకవర్గ వ్యాప్తంగా 4 వేలకు పైగా కరెంట్ పోల్స్ ఏర్పాటు చేయటం జరుగుతుంది ఇంకా ఏవైనా సమస్యాత్మకంగా ఉన్న విద్యుత్ లైన్లు కరెంట్ పోల్స్ ఉంటే మా దృష్టికి తీసుకురండి వెంటనే పరిష్కరిస్తాం గండుగులపల్లి సోలార్ విద్యుత్ అవగాహన కార్యక్రమంలో తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎస్ సి డి మహేందర్ , డి ఇ నందయ్య ,ఎడి ఇ వెంకటరత్నం ,ఎ ఇ లు రమేష్, రవి, సంతోష్, సాయి కిరణ్ , వెంకటేశ్వర్లు,విజయ్,శివశంకర్ , రత్నాజీ , ఎల్ ఐ లు సురేష్, జి వెంకటేశ్వరరావు, బి వెంకటేశ్వరరావు , విద్యుత్ సిబ్బంది ప్రసాద్ , పాషా , రాజేష్ , మహేందర్ , శ్రీకాంత్ , శ్రీను , రవి , కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర కాలనీ గ్రామ సభను

# బహిష్కరించిన ప్రజలు

కొత్తగూడెం ఆర్ సి జనవరి 21 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం కేంద్రంలోని. వెంకటేశ్వర కాలనీ గ్రామపంచాయతీలో, ప్రభుత్వ నిర్వహించిన గ్రామ సభను అక్కడి ప్రజలు బహిష్కరించారు. అక్కడ ప్రజలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇళ్ల కేటాయింపులో 1/70 లో ఉన్న మాకు ఇక్కడ ఇల్లు కట్టుకోవడానికి అర్హత లేదని చెప్పి అప్పటి ప్రభుత్వం మాకు ఇల్లు మంజూరు చేయలేదు. ఒకవే ళ డబ్బులు పెట్టుకొని స్థలం కొనుక్కొని ఇల్లు కట్టుకుందాం అంటే ప్రభుత్వ అధికారులు వచ్చి నోటీసు ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ లేదని చెప్పి ఇంటి నెంబర్ గాని కరెంట్ మీటర్ గాని ఇవ్వడం లేదు. ఇప్పుడు మరలా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేర్లలో నాన్ ట్రైబ్ ఉండడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని చెప్పి వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మా గురించి ఆలోచించి గత ప్రభుత్వం చేసిన విధంగా కాకుండా పకడ్బందీగా ఇందిరమ్మ ఇల్లు నాన్ ట్రైబ్ అయిన మాకు కూడా కేటాయించాలి అప్పటివరకు ఇక్కడ గ్రామసభ నిర్వహించ వద్దని చెప్పి వెంకటేశ్వర కాలనీ గ్రామ ప్రజలు గ్రామ సభను బహిష్కరించడం జరిగింది. ఇట్టి విషయంలో అధికారులు స్పందిస్తూ మీరు చెప్పిన సమస్యని



కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పి హామీ ఇవ్వడం జరిగింది. మా సమస్యని కచ్చితంగా పరిష్కరించా కే గ్రామ సభ నిర్వహించాలని ప్రజలు చెప్పడం జరిగింది. 251 మంది దరఖాస్తు చేసుకుంటే దాన్లో 56 మందికే ఇల్లు మంజూరు చేయడం ఏంటని ప్రజలు నిలదీశారు మా గ్రామంలో అందరూ నిరుపేదలే ఉన్నారు అందులో చాలామందికి నివసించడానికి ఇల్లు కూడా లేవు అలాంటి మాకు 54 ఇల్లులు మంజూరు చేయడం చాలా దారుణమని వచ్చిన అధికారులను ప్రజలు నిలదీసి గ్రామ సభను బహిష్కరించారు.

## సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తాం

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 21:– సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. మంగళవారం నిర్మల్ పట్టణంలోని నాయిడివాడ, నిర్మల్ గ్రామీణ మండలం న్యూ పోచంపాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన వార్డు, గ్రామ సభలలో కలెక్టర్ పాల్గొని ప్రజలకు, అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, కనీసం 20 రోజులు ఉపాధి హామీ పథకంలో పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమాలలో ఆర్డీవో రత్నకల్యాణి, డిఎస్ఓ కిరణ్ కుమార్, తహసిల్దార్లు రాజు, సంతోష్, ప్రజలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డిపై జనాగ్రహం..





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 21 పల్లెపల్లెనా అడ్డుకుంటున్న ప్రజలు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదని నిలదీత మా ఊరికి ఎందుకు వచ్చావ్ అంటూ ఛీత్కారాలు కుద్వాన్పూర్ లోనూ తిరగబడ్డ మహిళలు మరికొన్ని గ్రామాల్లో నూ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి తప్పని పరాభవం ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిపై గ్రామగ్రామాన జనాగ్రహం పెల్లుబికుతోంది. పల్లెపల్లెనా ప్రజలు అడ్డుకుంటూ ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదని నిలదీస్తున్నారు. జనం బాధలు పట్టించుకోకుండా మా ఊరికెందుకొచ్చా వంటూ ఆయనను నిలదీస్తు న్నారు. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మంగళవారం ప్రజా పాలన లో భాగంగా నిర్వహించిన గ్రామసభలలో పాల్గొనేందుకు పలు గ్రామాలకు వెళ్లిన సందర్భంగా ఆయనకు చేదు అనుభవాలు ఎదురయ్యాయి. అమ్రాత్ ఆంధ్ర నగర్ కుద్వాన్పూర్ ప్రజలు ఆయనపై తిరగ బడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమైనా యని ప్రజలు ప్రశ్నల వర్షం కురిపించారు. నందిపేట మండలం కుద్వాన్పూర్ గ్రామ సభలో పాల్గొన్న రాకేష్ రెడ్డిపై మహిళలు. పెద్ద ఎత్తున తిరగబడ్డారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఊరికి 10 ఇండ్లను సొంత ఖర్చుతో కట్టిస్తానని చెప్పిన మాటను మర్చిపోయారా? అంటూ మహిళలు మండిపడ్డారు. ఒక్క ఇల్లు అయినా కట్టించారా అని పలువురు యువతులు వాగ్వాదానికి దిగారు. ఎమ్మెల్యేగా గెలిచి ఏడాది దాటుతున్నా ఇంటి హామీ నెరవేరలేదని మహిళలు ఆయనపై ఆగ్రహ జ్వాలలు కురిపించారు. ఏ గ్రామం వెళ్లినా ప్రజల నుంచి ఛీత్కారాలు ఎదురుకావడంతో బిక్క మొహం వేసుకున్న ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఏమి చెప్పాలో అర్థం కాక గ్రామసభల నుంచి అర్ధాంతరంగా వెళ్లిపోయారు. ఆ సమయంలో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ గ్రామసభల్లో పాల్గొన్న మహిళలు, ప్రజలు నినాదాలు చేశారు. ఇలా గ్రామాల్లో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి పరాభవం ఎదురుకావడం ఆర్మూర్ నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.

## విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేందుకు కృషి

### గజ్వేల్ మండల విద్యాధికారి కృష్ణా

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 21, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ మండలం అహ్మదీపూర్ కాంప్లెక్స్ పరిధిలో ప్రాథమిక స్థాయి పాఠశాల సముదాయ సమావేశంను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమములో మండల విద్యాధికారి కృష్ణా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలలో విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించే దిశగా అందరం కలిసి కట్టుగా ఉండి కృషి చేద్దాం అన్నారు. ప్రతిరోజు విద్యార్థుల హాజరు శాతం పెంచడానికి గాను ఎఫ్ఆర్ఎస్ కార్యక్రమం సక్రమంగా అమలు చేయాలని కోరారు. విద్యార్థులలో విద్య లక్ష్యాలను సాధించదానికి గాను ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా సమీక్షలు నిర్వహించి వాటి అమలుకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులలో పఠన సామర్థ్యాలను సాధించడానికి వ్యూహాలను అనుసరించాలని తెలిపారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అపార్ కార్డులు విద్యార్తి తల్లిదండ్రుల అనుమతితో ప్రతి ఒక్కరికి అపార్ కార్డు ఆవశ్యకతను తెలుపుతూ ప్రతి విద్యార్థికి కార్డు ఉండేలా చూడాలని సూచించారు. మధ్యాహ్న భోజనం సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని, రైస్ నిల్వ ఉండే ప్రదేశం క్రిమి కీటకాలు చేరకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ టీచర్ హాఫిజ్, ఆర్పీలు రవీందర్, లింగం టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతీ ఒక్కరికి ఆరు గ్యారెంటీ పథకాలు

**-ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి**
**-ప్రభుత్వం పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తుంది**
**-అవినీతిని ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించేదిలేదు**



ఇబ్రహీంపట్నం జనవరి 21 (తెలంగాణ పత్రిక):–అర్హులైన ప్రతీ ఒక్కరికి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తాం అని ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత,శాసనసభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆదిబట్ల,చర్ల పటేల్ గూడా గ్రామసభల్లో ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ప్రజాపరిపాలనని కోరుకుని కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని అన్నారు. ప్రభుత్వం పేదరిక నిర్మలనే లక్ష్యంగా పనిచేస్తుందని ప్రజలకు సేవ చేయటానికె రాజాకీయాల్లోకి వచ్చాను అన్నారు. గత ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు రాష్ట్ర ప్రజలపై భారం వేసిందని,ఎంత అప్పు ఉన్న పేద ప్రజలకు 6 గ్యారంటీలను అందిస్తాం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారెంటీ లను అందిస్తామని,అభివృధి విషయం లో రాజకీయాలు చేయమని,రాజాకీయాలకు అతీతంగా పరిపాలన చేస్తామన్నారు. మొదటి విడతలో సపాయి కార్మికులకు ప్రాధాన్యం ఇస్తున్నామని,వితంతువులకు ,వికాలాంగులకు అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తాం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తామని,నియోజకవర్గం లో 6 గ్యారంటీ లు అమలు చేసే బాధ్యత తనదని,ఇచ్చిన మాటను నిలపెట్టుకుని తీరుతానన్నారు. రేషన్ కార్డు జారీ విషయంలో ప్రభుత్వ విధివిధానాలు అధికారులు ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలన్నారు. 6 గ్యారెంటీలా అమలులో అపోహలకు తావివ్వొద్దని,మొదటి విడతలు రానివారు అధైర్య పడొద్దని మరో విడతలో వారికి అవకాశం వస్తుందన్నారు. అవినీతిని ఎట్టి పరిస్తుతుల్లో ప్రోత్సహించవద్దని,అవినీతి నిర్మూలన చేయాలి అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాధ్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ మఠ్రి నిరంజన్ రెడ్డి,పిఏసీఎస్ చైర్మన్ పాండు రంగారెడ్డి,స్పెషల్ ఆఫీసర్ నవీన్ రెడ్డి,ఎంపీడీఓ వెంకటమ్మ,అగ్రికల్చర్ ఆఫీసర్ సుజాత,కమీషనర్ బాల కృష్ణ,వివిధ శాఖల అధికారులు,స్థానిక కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు

# విద్యార్థులను సన్నద్ధం చేయాలి

### -కలెక్టర్ అభిలాష అభినవ్





నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 21:– మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలపై సమీక్ష సంబంధిత శాఖల అధికారులతో సమావేశం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేలా సన్నద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలలో మొత్తం 9127 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలువడం జరిగిందని, ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు మధ్యంతర సన్నద్ధ పరీక్షలు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. గణితం, ఇంగ్లీష్, సైన్స్, ఫిజిక్స్ సబ్జెక్ట్ లలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలని, ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నిరంతరం ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలని పరీక్షలకు సన్నద్ధం చేయాలనీ సూచించారు. ప్రతి పాఠశాలలో ఈ నెల చివరి నాటికీ 10వ తరగతి సిలబస్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులను మానసికంగా దృఢంగా చేసి పరీక్షలపై భయాన్ని తొలగిం చాలని, పాఠాలను సులభంగా గుర్తుంచుకునే విధంగా మెలుకువలు నేర్పించాల న్నారు. సబ్జెక్టుల వారిగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులచే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాల న్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున ప్రతి విద్యార్థి తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు అధికారులు, ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతానికి సంబంధించిన వివరాల నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. పాఠశాలల వారిగా పదవ తరగతి విద్యార్థుల సం ఖ్య, ఇప్పటివరకు పూర్తి చేసిన సిలబస్, ప్రత్యేక తరగతుల నిర్వహణ, పరీక్షలకు సన్నద్ధమవుతున్న వివరాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయు లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, సంక్షేమ శా ఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, అంబాజీ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ లు పద్మ, సలోమి కరుణ, ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు, కేజీబీవి ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాలయాపనకే...ప్రజా పాలన సభలు.!

**- అనర్హులను అర్హులుగా.., అర్హులను అనర్హులుగా ప్రకటించడానికి కారణం చెప్పాలి - మున్సిపల్ కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 21 (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సభలు, గ్రామసభలు, వార్డు సభలు అంటూ కాలయాపన చేయడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని మున్సిపల్ కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం ఆరోపించారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రజా పాలన సభలో దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డులు ఇప్పటివరకు మంజూరు చేయకుండాపక్కన పెట్టి.. ఇప్పుడు మళ్లీ దరఖాస్తు తీసుకోవడం ఎందుకని ప్రశ్నించారు. ప్రజా పాలన, వార్డు సభలలో వచ్చిన ప్రతి దరఖాస్తులు ఆన్లైన్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లకు గాని, రేషన్ కార్డులో గాని అనర్హులుగా గుర్తించిన వారిని.. ఎందుకు అనర్హుల్గా గుర్తించారో అందుకు గల కారణాలను సభలో చెప్పాలన్నారు. అనర్హులను అర్హులుగా, అర్హులను అనర్హులుగా ప్రకటించారని... వీటిని మార్చకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మణిదీప్ రెడ్డి, పెర్క బాబు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన సంక్షేమ గ్రామసభలు..





(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు జనవరి 21: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల ఎంపిక, దరఖాస్తుల స్వీకరణ గ్రామసభలు తొలిరోజు మంగళవారంమండల కేంద్రం నెల్లికుదురుతో పాటు,కాచికల్, మేచరాజుపల్లి, మునిగల వీడు,ఆలేరు,హేమ్ల తండలలో సంబంధిత అధికారులు పాల్గొని నిర్వహించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మ భరోసా, రైతు భరోసా తదితర పథకాల జాబితాను అధికారులు హాజరైన ప్రజలకు చదివి వినిపించారు. కాచికల్ లో తహసిల్దార్ కోని చింతల రాజు, మేచరాజు పల్లి లో ఎంపీడీవో బాలరాజు ఆయా గ్రామాల్లోని అధికారులు మాట్లాడుతూ..ఎవరు ఆందోళన చెందవద్దని అర్హులందరికీ ప్రభుత్వం పథకాలు అందిస్తుందన్నారు. జాబితాలో పేర్లు రానివారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆయా కార్యక్రమాలలో ఉపతహసిల్దార్ త్రివేణి,ఎంపీ ఓ బానోతు పద్మ,ఎం ఏ ఓ షేక్ యాస్మిన్ ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు ఆయా పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలి

### గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 21, (తెలంగాణ పత్రిక):ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి వాహనాలను నడిపి క్షేమంగా గమ్యస్థానాలను చేరుకోవాలని గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎస్సై కరుణాకర్ రెడ్డి సిబ్బందితో కలిసి వర్గల్ మండలం నాచారం గ్రామ ప్రజలకు, గ్రామ యువకులకు, వాహనదారులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాల సందర్భంగా వాహనదారులకు, ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహణం నడిపేటప్పుడు వాహణంకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభను పరిశీలించిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట జనవరి 21 (తెలంగాణ పత్రిక) దమ్మపేట మండలం మొండివర్రె గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరుగుతున్న గ్రామ సభలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని అధికారులు నమోదు చేస్తున్న సమాచారాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేస్తూ నిష్పక్షపాతంగా పారదర్శకంగా గ్రామస్తుల సలహాలు సూచనలు మేరకు నిజమైన అర్హులకు నష్టం లేకుండా ప్రభుత్వం అందించే పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం

### -ఎమ్మార్వో హరిబాబు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 21: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు భరోసా ఇందిరమ్మ భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ఉద్దేశించి ప్రారంభమైన తడకమళ్ళ గ్రామ సభకు మిర్యాలగూడ తాసిల్దార్ హరిబాబువారు మాట్లాడుతూ మిర్యాలగూడ మండల పరిధిలో మొదటి రోజు 12 గ్రామపంచాయతీలో నాలుగు పథకాలకు సంబంధించి గ్రామసభలు ద్వారా 1371 దరఖాస్తులను స్వీకరించారు. అదేవిధంగా గతంలో వచ్చిన జాబితాలో పేర్లు రానివారు మరల దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిరంతరం ప్రక్రియ అందువల్ల ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలకు వివరించారు.

## గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య

తెలంగాణ పత్రిక ప్రతినిధి (జనవరి 21): ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య సూచించారు అందులో భాగంగా మండలంలోని అల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 24 వరకు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డు పథకాలను నిజమైన లబ్ధిదారులకు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాలలో గ్రామ సభలు జరుగుతున్నాయి ఈ నేపథ్యంలో రాయికోడ్ మండల కేంద్రంలో ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పకడ్బందీగా గ్రామసభలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ తాహసిల్దార్ విజయ్ కుమార్ మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సతీష్ కుమార్ పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ మరియు తదితరులు పాల్గొన్నారు



## ప్రజల బాగోగుల కోసం ప్రజా శ్రేయస్సు కోసమే

# పార్టీ మారాం-దయాల లక్ష్మణ్ రావ్

### గత ప్రభుత్వం పదేళ్లలో ప్రజలకి చేసిందేమీ లేదు-మమ్మాయి రమేష్ బాసర మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు

### కాంగ్రేస్ పార్టీ లో చేరిన సందర్భంగా మాజీ సర్పంచ్-ప్రస్తుత కాంగ్రేస్ మండల అధ్యక్షుడిగా ఉన్న మమ్మాయి రమేష్





నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 21:- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అడుగుజాడల్లో, మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి దిశా నిర్దేశాలతో ముథోల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి పేద ప్రజల గడప వరకు పథకాల అమలులో దూసుకెళ్తోందని. ప్రజల వైపు నిలబడి ప్రజల సమస్యలను తీర్చే దిశగా అడుగులు వేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు.. బాసర మాజీ సర్పంచి దయాల లక్ష్మణ్ రావ్ తన అభిప్రాయాన్ని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగు తుంది.నిన్నటి నుండి గ్రామాల్లో గ్రామ సభలు, వార్డు సభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి అధికారుల వద్దకు రేషన్ కార్డులు రానివారు కానీ ,ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయనున్నారు. ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ సభలో అప్లికేషన్ లు పెట్టుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దన్నారు. వారు గత 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా.. అని రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగింది. దాంతో పాటు దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్ ఆరోగ్యశ్రీ ని 5-10 లక్షలకు పెంపు మరియు రైతులకు 2 లక్షల లోపు రైతు రుణమాఫీ మరియు ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. సన్న వడ్లకు 500 బోనస్ గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తున్న విషయం గుర్తుచేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇప్పటికే అమలు చేస్తున్న పథకాల మాదిరి ఈనెల లోనే మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయి అనే విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలు ఎవరు అధైర్యపడవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయన్నారు.

గ్రామాల్లో నిన్నటి నుండి గ్రామ సభలు జరుగుతుండడంతో ఎవరికైనా అర్హత ఉండి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు ఉంటే అధికారులకు మీ పూర్తి సమాచారాన్ని ఇవ్వాలన్నారు. కింది స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేషన్ కార్డుల , ఇందిరమ్మ ఇళ్ల పై జరుగుతున్న తప్పుడు సమాచారంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఇలా ప్రజలకోసం పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా నిలబడాలి అంటూ వారిరువు సామాజిక మాధ్యమాల్లో తెలుపుతూ వారి మనోగతాన్ని తెలియజేసారు.

## వైకల్యం కలిగిన వికలాంగులకు ఉపకారణాల పంపిణీ

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22.వివిధ రకాల వైకల్యం కలిగిన వికలాంగులకు ఉపకరణాలు అలీమ్ కో వారిచే పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.స్థానిక కేవిఎస్ గార్డెన్ లో వికలాంగులకు ఉపకరణాల పంపిణీ కోసం ఎంపిక శిబిరాన్ని మంగళవారం అలీం కో హైదరాబాద్, జిల్లా సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి శిబిరానికి 572 మంది కామారెడ్డి నియోజక వర్గంలోని దివ్యాంగులు హాజరైనారు. ఇందులో ఎంపికచేయబడిన వారికి అలీం కో వారు ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేస్తారని తెలిపారు. ఇట్టి శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. అర్హత కలిగిన వారికి ఉపకరణాలు అందించాలని తెలిపారు. అనంతరం భేటీ బాచావు భేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి పదేళ్లు అయిన సందర్భంగా సంతకాల సేకరణలో భాగంగా కలెక్టర్ సంతకం చేశారు.అనంతరం పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ఏ.ప్రమీల, దోమకొండ, కామారెడ్డి సి.డి. పి. ఒ.లు, సిబ్బంది పాల్గొన్నారు.



## నగదుతో సహా ద్విచక్ర వాహనం చోరీ కేసు నమోదు

ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, జనవరి 21 ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన ఓ వ్యక్తికి సంబంధించినటువంటి నగదు తో పాటు ద్విచక్ర వాహనం చోరీకి గురైనట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రమకాంత్ కేసు నమోదు చేశారు. వారి వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన సయ్యద్ జావిద్ అనే వ్యక్తి TS23 c4875 నెంబర్ గల తన ద్విచక్ర వాహనంతో కిష్టం పల్లి దారిలో ఉన్న గొల్లపల్లి వైన్స్ వద్దకు వెళ్లాడు. మద్యం కొనుగోలు చేసి వచ్చేసరికి ఇతర వాహనం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. ద్విచక్ర వాహనం ట్యాంక్ కవర్లు 84 వేల రూపాయలను ఉన్నాయని ద్విచక్ర వాహనంతో పాటు నగదును గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకుపోయినట్లు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## దొంగతనం కేసులో మూడు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు రూ.200/- జరిమానా

ముస్తాబాద్ జనవరి 21 (తెలంగాణ పత్రిక) దొంగతనం కేసులో మూడు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు 200/- రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ మంగళవారం తీర్పు వెల్లడించినట్లు ముస్తాబద్ ఎస్.ఐ సిహెచ్. గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల మేరకు.. తేదీ 4-05-2024 రోజున ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలోని పెద్దమ్మ గుడిలో పెద్దమ్మతల్లి యొక్క పుస్తె మట్టెలు దొంగతనం జరిగాయి.ఈ మేరకు తేదీ 5 మే 2024న గ్రామ ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడు గాడిచర్ల రామచంద్రం ముస్తాబాద్ పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయగాఅప్పటి ఎస్ ఐ శేఖర్ రెడ్డి దర్యాప్తు చేసి దొంగతనం చేసిన వేములవాడ మండలం ఫాజిల్ నగర్ గ్రామంకి చెందిన శివరాత్రి సంపత్ ని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. అనంతరం ప్రస్తుత ఎస్ ఐ సిహెచ్. గణేష్ కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలిమల సందీప్ వాదించగా కోర్టు సి.ఎం.ఎస్. ఎస్.ఐ. రవీందర్ నాయుడు ,కోర్టు కానిస్టేబుల్ ఆడేపు దేవేందర్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగాకేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ నిందితుడికి మూడు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు 200/- రూపాయల జరిమానా విధించినట్లు ముస్తాబద్ ఎస్.ఐ సిహెచ్ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.




## ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు



తంగళ్ళపల్లి, జనవరి 21,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి లోని శ్రీ సరస్వతీ శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో మంగళవారం రోజు రోడ్డు ప్రమాదాలపై మరియు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా తంగళ్ళపల్లి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు వారు వాహనమును నడపకూడదు, విధిగా ట్రాఫిక్ రూల్స్ మరియు సిగ్నల్స్ పాటించాలి అని చెప్పారు. టూవీలర్స్ పై త్రిబుల్ రైడింగ్ చేయకూడదు, మద్యం తాగి వాహనం నడపరాదు అని వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ వాడరాదు అని అలాగే తప్పకుండా హెల్మెట్ ధరించాలి చెప్పారు "సేఫ్టీ ఇస్ గేమ్ ఫుల్ యాక్సిడెంట్ ఇస్ పెయిన్ ఫుల్"అనే నినాదంముందుకు వెళ్ళాలి అని చెప్పారు. పాఠశాల క రెస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ ప్రిన్సిపాల్ మాధవి లతా రెడ్డి ప్రీపెయిమరి ఇంచార్జ్ పద్మశ్రీ సరిత కవిత వాణి కీర్తన స్రవంతి శిరీష అఖిల పీఈటి ప్రణయ్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సొంత ఖర్చులతో విద్యార్థులకి తోచిన సహాయం

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 21:- లోకేశ్వరం మండలంలోని రాజారా గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గ్రామానికి చెందిన అయిటి అనిల్ తన సొంత ఖర్చులతో ఉచితంగా టై, బెల్ట్, గుర్తింపు కార్డులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల మరికొంత మంది ముందుకు వస్తే గవర్నమెంట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకి అండగా నిలిచిన వారు అవుతారని భావిస్తున్నానన్నారు. అనిల్ అందించిన సహాయక నిర్ణయాన్ని ఎస్సై అభినందించారు. తెలిపారు. కార్యక్రమంలో స్థానిక లోకేశ్వరం మండల ఎస్సై అశోక్, ముత్త గౌడ్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

తెలంగాణ పత్రిక ప్రతినిధి (జనవరి 21) ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలంలోని హల్గేరా గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేదార్నాథ్ పటేల్ మండల దేవాలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్( సతీష్) సూచించారు అందులో భాగంగా మండలంలోని గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 24 వరకు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డు పథకాలను నిజమైన లబ్ధిదారులకు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాలలో గ్రామ సభలు జరుగుతున్నాయి ఈ నేపథ్యంలో రాయికోడ్ మండల కేంద్రంలో ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పకడ్బందీగా గ్రామసభలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మాజీ సర్పంచులు వివిధ వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ మరియు తదితరులు పాల్గొన్నారు



## ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుంది

### కంచన పెళ్లి గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 21, మీడియా ద్వారా మాట్లాడుతూ ,తెలంగాణా రాష్ట్రంలోని అన్నీ వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా సాగిస్తున్నదని.తెలంగాణా ప్రభుత్వం ఈ నెల 26 తేదీ నుండి అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆరు గ్యారంటీల ను ప్రకటించిందని, వాటిలో ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్ వంటి పథకాలను నిర్విఘ్నంగా అమలులి చేస్తున్నదన్నారు. ఇటీవల రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటు న్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఆదరించాలని కంచనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి కోరారు.



# మట్టితో గట్టి నిర్మాణాలు!

భద్రాచలం: నాణ్యతతో కూడిన సంప్రదాయ మట్టి నిర్మాణాల తయారీపై భద్రాచలం యువజన శిక్షణ కేంద్రం (వైటీసీ)లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నారు. బెంగుళూరుకు చెందిన నిపుణులు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి ముగించనున్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ సూచించారు. మట్టిని బలంగా కుదిపి.. మట్టి పొరలతో భూమి ఆధారంగా పునాది, గోడలు నిర్మిస్తారు. దీన్ని రామ్మెడ్ ఎర్త్ ఫౌండేషన్ విధానం అంటారు. కుదిపి స్థిరీకరించిన మట్టితో ఇటుకలు తయారుచేసే విధానాన్ని కంప్రెస్డ్ స్టెబిలైజ్డ్ ఎర్త్ బ్లాక్స్ (సీఎస్ఈబీ) అని పిలుస్తారు. ఈ మట్టిలో సిమెంట్ లేదా సున్నం కలిపి అధిక పీడనంలో కుదించి ఇటుకలు తయారుచేస్తారు. ఇందుకు చేతితో ఉపయోగించే మిషన్ వాడతారు. వీటిని బట్టీలలో కాల్చాల్సిన అవసరం ఉండదు. వీటి ద్వారా ఎన్ఆర్ఈజీఎస్ నుంచి మరుగుదొడ్లు, స్వయం సహాయక సంఘాలకు షెడ్లు, గ్రామీణ మార్కెట్లు నిర్మించుకోవచ్చునని భావిస్తున్నారు. అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ భవనాలు, విద్యాలయాల్లో అదనపు తరగతి గదుల నిర్మాణాలకు ఈ పద్ధతి ఉపయోగపడనుంది. కలప లేదా జీఐ షీటు పైకప్పుతో ఇళ్లు నిర్మించే విధానం ఇందులో భాగం కానుంది. మట్టి నిర్మాణాలకు ఖర్చు తక్కువ.. మన్నిక ఎక్కువ ఉంటుందని కరపత్రాల రూపంలో ప్రచారం చేపట్టారు. జిల్లాలోని ఐదు శాసనసభ నియోజకవర్గాల పరిధి నుంచి సుమారు సైతం పాల్గొంటారు. ఇప్పటికే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివిధ చోట్ల సంప్రదాయ మట్టి నిర్మాణాలు ఉన్నాయి. దీనికి ఆధునికతను జోడించనున్నారు. చిన్న యంత్రాలను ఉపయోగించి మరింత ప్రగతి సాధించాలనే ఉద్దేశంతో ఈ తరహా ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. జిల్లాలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతుంటాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరంగా అనుకూలమైన భవనాలు నిర్మించేందుకు మట్టి ఉపకరిస్తుందని యోచిస్తున్నారు.

# అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక

### జాబితాలో పేర్లు లేని వారు గ్రామ సభలో, ప్రజాపాలన సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలి

### వేపాలసింగారం ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్నజిల్లా కలెక్టర్తేజస్ నంద్ లాల్ పవార్



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 21: అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాల అందాలని పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ మండలం వేపాలసింగారం గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభలో ఆర్ డి ఓ శ్రీనివాసులుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా జనవరి 26 నుండి అమలు చేయబోయే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి నాలుగు సంక్షేమ పథకాల గురించి ప్రజలకి తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించటానికి ఈ గ్రామ సభలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ నాలుగు పథకాలకి అర్హులైన లబ్దిదారులకి అన్ని పథకాలు అందించటమే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు.

రైతు భరోసా

వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమం కొరకు రైతు భరోసా పథకం ద్వారా సేద్యం చేయు ప్రతి ఎకరానికి పెట్టుబడి సహాయానికి 12,000 రూపాయలను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. వేపాలసింగారం గ్రామంలో సాగు చేయని భూములని 15:12 ఎకరాలు సిబ్బంది సర్వే చేసి గుర్తించటం జరిగిందని అట్టి భూములకి రైతు భరోసా పథకం వర్తించదని తెలిపారు. గ్రామ సభలో ప్రకటించిన సాగు చేయని భూముల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ధరఖాస్తు చేసుకోవాలని అట్టి దరఖాస్తులను క్షేత్ర స్థాయి లో పరిశీలించి రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితాను జనవరి 26 నుండి విడుదల చేయటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

ప్రజపాలనలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీలకి సంవత్సరానికి రెండు విడతలుగా 12,000 ఆర్థిక సహాయం చేయటానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయబడుతుందని తెలిపారు. ఈ పథకం కొరకు మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో నమోదు అయి ఉండి 2023-24 ఆర్థిక సంవత్సరం లో కనీసం 20 రోజులు పని చేసి భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకి ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని ఈ గ్రామం లో 93 మంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు దరఖాస్తు చేసుకున్నారని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కి సంబందించిన ఏమైనా అభ్యంతరాలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. తదుపరి సిబ్బంది క్షేత్ర స్థాయి పరిశీలిన చేసి అర్హులైన వారి జాబితాను జనవరి 26 నుండి ఎంపిక చేయటం జరుగుతుందని తెలిపారు.

నూతన రేషన్ కార్డులు

రేషన్ కార్డు లేని వారు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న, ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి 648 దరఖాస్తులు వచ్చాయని కొత్త రేషన్ కార్డులకి సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియపర్చాలని తదుపరి అర్హులైన లబ్ధిదారులను జనవరి 26 నుండి ఎంపిక చేయటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లులు

ఇండ్లు లేని వారు ప్రజాపాలన సభ లో దరఖాస్తు లు స్వీకరించటం జరిగిందని ఈ దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి గుడిసెలు, రేకులు, పెంకుటిల్లులు, పక్కా ఇల్లులు, కిరాయి ఇండ్లలో ఉంటున్న వారిని గుర్తించి వారిలో అర్హులైన సొంత స్థలం ఉండి ఇండ్లు లేని నిరుపేదలను 356 దరఖాస్తులతో ఒక జాబితా, స్థలం లేని నిరుపేదలను 226 దరఖాస్తులతో మరో జాబితా తయారు చేయటం జరిగిందని ఇందిరమ్మ ఇల్లులకి సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియపర్చాలని తదుపరి జనవరి 26 నుండి ఇల్లులేని అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయటం జరుగుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

ప్రజాపాలన గ్రామసభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు కొరకు ప్రకటించిన లబ్ధిదారుల జాబితా లో పేర్లు లేకపోయినా,ఏమైనా అధికారుల తప్పిద్దాల వల్ల జాబితాలో అర్హులని అనర్హులుగా గుర్తించిన గ్రామ సభలో కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అలాగే ఎంపిడిఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవకేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తదుపరి సిబ్బంది క్షేత్ర స్థాయి లో పరిశీలించి అర్హులైన నిరుపేదలను



గుర్తించి జనవరి 26 నుండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా చూస్తామని కలెక్టర్ అన్నారు. మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో రైతు భరోసా పథకం కొరకు 2 దరఖాస్తులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు 136 దరఖాస్తులు, కొత్త రేషన్ కార్డులు 63 దరఖాస్తులు ,ఇందిరమ్మ ఇండ్ల కొరకు 134 దరఖాస్తులు వచ్చాయని ఇట్టి దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించిన తర్వాత అర్హులని జనవరి 26 నుండి గుర్తిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మండల వ్యవసాయ అధికారి స్వర్ణ, జి పి ప్రత్యేక అధికారి మౌనిక, ఏ పి ఓ శైలజ,సివిల్ సప్లై డి టి నాగేందర్,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట మండల ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక.

ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక జనవరి 21ఆటో యూనియన్ వ్యవస్థాపకులు మరియు గౌరవ అధ్యక్షులు కట్టెల బాలయ్య అధ్యక్షతన. అధ్యక్షులు.గా భోగ శ్రీనివాస్ (ఎల్లారెడ్డిపేట)ఉపాధ్యక్షులు. రేండ్ల దేవయ్య (దుమాల).క్యాషియర్ గా దేవానందం (నారాయణపూర్). రైటర్..సిహెచ్ పరశురాములు (బండలింగంపల్లి)కార్యవర్గ సభ్యులు హనుమ రవీందర్,ఉ సి సునీల్.ఎస్.కె నవాజ్. తుపాకుల ప్రవీణ్. పెరుమాండ్ల సతీష్ ,రామిండ్ల దేవానందం ,ఆరేటి రాజశేఖర్ సల్ల సాయి రెడ్డి, జెల్ల శ్రీనివాస్, బత్తుల దేవరాజ్, గోగురివేణు, బి రమేష్, కుమ్మరి పరుశరాములు, గాదం బాల నరసయ్య. గన్నగోని దేవరాజు లు ఎన్నికయ్యారు .ఇట్టి ఆటో యూనియన్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. అధ్యక్షులు గా నన్ను ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తానని యూనియన్ అధ్యక్షులు భోగ శ్రీనిస్ పేర్కొన్నారుఇట్టి ఆటో యూనియన్ కార్యవర్గం ఎన్నిక అందరూ మండల కేంద్రం లోని ఆటో యూనియన్ సభ్యులతో ఎన్నుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలి

### - కనీస వేతనం 26వేలు ఇవ్వాలి - 2సం,, పెండింగ్ లేప్రసి సర్వేల డబ్బులు ఇవ్వాలిసిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 21 (తెలంగాణ పత్రిక): ఆశా వర్కర్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని ఎఎన్సీ , బిపి టెస్టు టార్గెట్ పెట్టకూడదని, స్పూటం డబ్బాలను తేవాలని ఒత్తిడి చేయడం సరికాదని, రెండు సంవత్సరాల క్రితం లెప్రసి సర్వే చేసిన డబ్బులను ఇంతవరకు ఇవ్వకుండా ఆలస్యం చేయడం దుర్మార్గం అని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఆశా వర్కర్లు సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆశాలు పది లక్షల మంది పని చేస్తున్నారు. గత 30 సంవత్సారాల నుండి కమ్యూనిటి హెల్త్ వర్కర్స్, గత 20 యేండ్ల నుండి ఆశాలు ఎన్ హెచ్ ఎం స్కీంలో భాగంగా పనిచేస్తున్నారని... వీరంతా మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందినవారైయుండి నిరంతరం పేద ప్రజలకు ఆరోగ్య సేవలిందిస్తున్నారని అన్నారు. కరోనా లాంటి మహమ్మరి కాలంలో కూడా ముందు వరుసలో ఉండి ప్రజలకు సేవలందించారని, డబ్ల్యుహెచ్ఓ అంతార్జాతీయ సంస్థ ఆశా వర్కరల్లకు గ్లోబెల్ హెల్త్ లీడర్స్ అవార్డును కూడ అందించిందని చెప్పారు. ఇప్పుడు ప్రజలకు వస్తున్న సీజనల్ వ్యాధులతో పాట దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించి అరికట్టడంలో, ఆస్పత్రుల్లో డెలివరీల సంఖ్యను పెంచడంలో ఆశాలు కీలక పాత్ర పోషిస్తున్నారని.. ఇన్ని పనులు నిర్వహిస్తున్న ఆశాలను కేంద్ర ప్రభుత్వం నేటికి గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. 45, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం ఆశాలను కార్మికులుగా గుర్తించాలని.. కనీస వేతనం పిఎఫ్, ఈఎస్ఐ, సామాజిక భద్రత సౌకర్యాలు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడం దేశానికే అవమానకరం అని.. గతంతో పోల్చినప్పుడు ఈ కాలంలో ఆశాలకు రోజు రోజుకు పనిభారం మరింత పెరుగుతుందని అన్నారు. పారితోషకాలు లేని పనులు చేయిస్తున్నారు. ఎఎన్సీ, బిపి, షుగర్ కేసుల టార్గెట్లు పెడుచున్నారు. స్పుటం డబ్బాలను తీసుకురావడం వల్ల రోగాలు బారిన పడుతున్నారని చెప్పారు. రోజుకు 12-16 గంటలు పని చేయవలసి వస్తుంది. ఆదివారం పండుగలు, అనారోగ్యానికి గురైనప్పుడు కూడా ఆశాలకు సెలవులు ఇవ్వడం లేదు. ఈ పరిస్థితులు ఆశాల ఆరోగ్యం పైన తీవ్రమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. ఆశాల ఆరోగ్యం దెబ్బతిని చివరికి ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య ఈ కాలంలో పెరుగుతున్నది. వీటితో పాటు దేశంలోని ప్రజారోగ్య సౌకర్యాల విషయంలో



ఆందోళనకరమైన పరిస్థితి కూడా ఉందని. ఆశాల సమస్యలతో పాటు ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి సరిపడా బడ్జెట్ కేటాయింపులు కేంద్ర ప్రభుత్వ పెంచకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఒక్కో అశా వర్కర్కు పరిమితి మించి జనాభ ఉన్నది. సిద్దిపేట ఇతర మున్సిపల్ పట్టణాలల్లో మరియు కొన్ని గ్రామాలల్లో రెండు వేల జనభా నుండి పది వేల జనభా వరకు ఉన్నదని... దీని వల్ల పని భారంతో పాటు సరియైన సేవలు అందించలేకపోతున్నారని అన్నారు. జనాభా పరిమితి ప్రకారం ఆశాలను పెంచాలిని డిమాండ్ చేశారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గొడ్డుబర్ల భాస్కర్,ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి బి.ప్రవీణ, అధ్యక్షురాలు మంజుల, భాగ్యలక్ష్మి, లక్ష్మి, సుజాత, మాలతి, శ్రీలత, భూలక్ష్మి, బాలమని, రేణుక, భాగ్య, కవిత, లక్ష్మీ, శోభ, రజిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గజసింగవరంలో మీకోసం కార్యక్రమం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 21 రాజన్న సిరిసిల్ల జిల్లా గం భీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో సీఐ శ్రీనివాస్ గౌడ్ ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో మీకోసం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం ఉద్దేశించి సిఐ మాట్లాడుతూ యువత డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని రోడ్డు రవాణా భద్రత పాటించా లని ఇంటికి సీసీ కెమెరాలు ఉండేలా చూసుకోవాలని మైనర్ లు వాహనాలు నడపవద్దని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు లైసెన్సులు పొందాలని వాహనాలకు సంబంధించిన కాగితాలు సక్రమంగా ఉండాలని ముఖ్యంగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి డ్రైవింగ్ చేయాలని యువత రేపటి తరాలకు ఆదర్శంగా నిలిచేలా చూదాలని తప్పు గల వల్ల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని అలాంటివి కాకుండా ప్రతి ఒక్కరు నిబద్ధతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గుర్తింపు లేని మల్టీ లెవెల్ మార్కెటింగ్ కంపెనీల మోసాల బారిన పడకండి

### - అప్రమత్తతే ఆయుధం.. - సైబర్ నేరాల బారినపడి మోసపోకుండా జిల్లా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి - జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22. మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపిఎస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు, హెర్బల్, హెల్త్ కేర్, ఇతర గృహోపకరణాల మార్కెటింగ్ పేరుతో కొత్త తరహా మోసాలు జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ తెలిపినారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఇస్తామని మళ్లీ మల్టి లెవెల్ మార్కెటింగ్ (పిరమిడ్ మోసాలు) మళ్ళీ ప్రారంభమయ్యాయని అన్నారు. గొలుసుకట్టుగా అమాయకులను వల వేసి మోసం చేస్తున్నారని హెచ్చరిస్తున్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఈ విధమైన మోసాలకు కొంతమంది వ్యక్తులు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల కామారెడ్డి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ తరహా మోసాల బారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు. విలాసవంతమైన వస్తువులిస్తామని,ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని,రకరకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి,ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి,వారితో మరికొంత మందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారు.ఇలాంటి స్కీం లలో తొలుత చేరిన తక్కువ మందికి లాభాలు చూపించి, మిగిలిన అందరి సొమ్ము కొల్లగొడతారని తెలిపారు. ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందన్నారు.మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరనే విషయాన్ని గ్రహించాలని తెలిపారు.మనల్ని నమ్మించి,మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి,మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే మోసగాళ్ల పని అని తెలిపారు. కాబట్టి ఇలాంటి నేరాల పట్ల మొబైల్ ఫోన్లను చూసే మనకు ఫేస్బుక్ ,వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఈ-మెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఇటువంటి కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగవద్దని తెలుప్పారు.తొందరపడి బాధలను,నష్టాలను కొని తెచ్చుకోవద్దన్నారు.ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, www.cybercrime.gov.in ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో ఫిర్యాదు చెయ్యాలని సూచించారు.సైబర్ మోసాల బారిన పడిన బాధితులు ఎంత త్వరగా ఫిర్యాదు చేయగలిగితే అంత త్వరగా వారు కోల్పోయిన నగదును తిరిగి పొందవచ్చని తెలిపారు.

## మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

### మేజర్ గూడూరు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామపంచాయతీ పరిధి చంద్రుగూడెంలో గ్రామ పంచాయతీ, మాజీ కోఆప్షన్ సభ్యుడు తాటి ఎల్లయ్య అనారోగ్యంతో, అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. వారి మృతి పట్ల చింతిస్తూ.. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, యాభై కేజీల బియ్యం అందజేసిన గూడూరు మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్. వారితో పాటు రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి. యాకూబ్ పాషా, మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ, మాజీ వార్డు సభ్యుడు హెచ్. శివ, గోపగాని యాదగిరి, మండల కాంగ్రెస్ నాయకులు ఇనుముల శీను, మండల మల్లేష్, గల్ల చంటి, మహమ్మద్ రహీం, బుర్ర శ్రీనివాస్ గౌడ్, వాంకుడోత్ చందు, యువ నాయకులు దోమ సతీష్, దారావతు రమేష్, సురేష్, నవీన్ ఉన్నారు.



# కన్నూర్ గ్రామంలో సజావుగా జరిగిన గ్రామసభ

### - ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ ఓ - గూడూరు గ్రామ సభలో ఉద్రిక్తత



కమలాపూర్ తెలంగాణ పత్రిక( జనవరి 21):హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలకు నేడు కన్నూర్ శనిగరం గూడూర్ దేశరాజ్ పల్లి లో గ్రామసభలు నిర్వహించారు. కన్నూర్ శనిగరం దేశరాజ్ పల్లి లో గ్రామాలలో సజావుగానే గ్రామసభలు జరిగాయి. కానీ గూడూర్ గ్రామ సభలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. జాబితాలో అర్హత లేని పేర్లు ఉన్నాయని గ్రామస్తులు ఆరోపించారు. కొద్దిసేపు గ్రామ సభను అడ్డుకున్నారు అధికారులకు గ్రామ ప్రజలకు వాదనలు జరిగాయి. పోలీసులు జోక్యం చేసుకొని ప్రజలకు నచ్చజెప్పి గ్రామ సభను సజావుగా జరిగేందుకు కృషి చేశారు. జాబితాలో పేర్లు లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మార్వో సురేష్ కుమార్ తెలిపారు. దేశ రాజ్ పల్లి లో ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భూమిలేని నిరుపేదలకు మరియు అర్హత ఉన్నవారికి తప్పకుండా లబ్ధి చేకూరుతుందని అన్నారు. శనిగరం కన్నూర్ లో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జాబితాలో పేరు లేనిచో దరఖాస్తు చేసుకుంటున్నారు. ఎలాంటి ఆటంకం లేకుండా సజావుగా మొదటి రోజు గ్రామసభలు ముగిశాయి.

## విద్యార్థులే భావి భారత నిర్మాతలు

ఖమ్మం: విద్యార్థులే భావి భారత నిర్మాతలు.. వారు చదువుకునే బడులు బాగుంటే బోధన మెరుగుపడుతుందని జిల్లా పాలనాధికారి నమ్మారు. ప్రత్యేక నిధులు మంజూరు చేసి బడులను బాగు చేసేందుకు నడుం బిగించారు. ‘అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ’లకు బాధ్యతలు అప్పగించారు. దీంతో ఇప్పుడు పాఠశాలలు నూతన హంగులు సమకూర్చుకుంటున్నాయి. ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ప్రత్యేక చొరవతో డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ట్రస్టు(డీఎంఎఫ్‌టీ) నుంచి రూ.172.02 కోట్లు విడుదలయ్యాయి. ఖమ్మం పాఠశాలలు రాష్ట్రానికే ఆదర్శంగా రూపుదిద్దుకుంటున్నాయి. సెప్టెంబరు నుంచి నెలకు రూ.57.34 కోట్ల చొప్పున నవంబరు వరకు రూ.172.02 కోట్లు విడుదల చేశారు. ఈ నిధులతో శౌచాలయాల నిర్వహణ, పాఠశాల ప్రాంగణాలు, తరగతి గదుల్లో పరిశుభ్రత, డైనింగ్ హాల్ నిర్వహణ, పచ్చదనం వంటి పనులు చేస్తున్నారు. తిరుమలాయపాలెం మండలం బచ్చోడు, తల్లాడ మండలం మిట్టపల్లి, ముదిగొండ మండలం వల్లభి, ఎర్రుపాలెం మండలంలో మీనవోలు తదితర పాఠశాలల్లో ఆకు కూరలు పండిస్తున్నారు. దీంతో ఆయా పాఠశాలల ఆవరణలు కళకళలాడుతున్నాయి. తోటకూర, గోంగూర, పాలకూర, కొత్తిమీర, వంకాయలు, బీరకాయలు, దోస వంటివి సేంద్రియ పద్ధతిలో పండిస్తున్నారు. మధ్యాహ్న భోజనంలో వీటినే ఉపయోగిస్తున్నారు. ఖాళీ సమయాల్లో బాలబాలికలు తోట పని చేస్తున్నారు. ఖమ్మం నగరంలోని రోటరీనగర్, శాంతినగర్, రాజేంద్రనగర్ ఉన్నత పాఠశాలలతో పాటు మల్లెమడుగు, పాండురంగాపురం తదితర పాఠశాలల్లో విశాలమైన డైనింగ్ హాళ్లు నిర్మించారు. వీటికి అవసరమైన స్టీలు బల్లలను, టేబుళ్లను సరఫరా చేశారు.

# అర్హులను విస్మరించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకేనా సంక్షేమ ఫలాలు

- భూమిలేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందే ఎందుకే గ్రామ సభలు
- బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 21, (తెలంగాణ పత్రిక):** అర్హులను విస్మరించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకేనా సంక్షేమ ఫలాలని, భూమి లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే గ్రామ సభల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్ని మభ్యపెడుతుందని టిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి తీవ్రమైన ఆరోపణలు చేశారు. గజ్వేల్ పట్టణంలో మంగళవారం వంటేరు ప్రతాప్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అర్హులైన పేద ప్రజలను విస్మరించి కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కోసమేనా సంక్షేమ ఫలాలని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలకు ఇవ్వాల్సిన రేషన్ కార్డులు కానీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కానీ, ఇందిరమ్మ ఇండ్లు కానీ రైతు రుణమాఫీ కానీ, అర్హులైన పేదలకు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారని ప్రతాపరెడ్డి సంచలన ఆరోపణలకు దిగారు. మంగళవారం నుండి ప్రారంభమైన గ్రామసభలు కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసమే ఏర్పాటు చేశారని ధ్వజమెత్తారు. అనర్హులైన నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని ప్రతాప్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. భూమిలేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 12,000 అందించాలని ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకుల వత్తిడికి తలొగ్గి అర్హులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలు రసాభాసగా జరిగాయన్నారు. కొన్ని గ్రామాలలో గ్రామసభలు విఫలమైనాయని అన్నారు, గ్రామాలలోని ప్రజలు గ్రామసభలను అడ్డుకున్నారని గ్రామాలలో కాంగ్రెస్ నాయకులను అధికారులను నిలబెట్టి నిలదీశారని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే సంక్షేమ ఫలాలు అందిస్తే దానికి పూర్తి బాధ్యత అధికారులు వహించాలన్నారు. పేదలకు ఇవ్వాల్సిన సంక్షేమ పాలాలలో ఏమాత్రం రవ్వంత నష్టం జరిగిన చట్టపరంగా అధికారులపై కొట్లాడుతామని, చర్యలు తీసుకుంటామని, ఏ ఒక్క అధికారిని కూడా వదిలిపెట్టమని వంటేరు ప్రతాప్ రెడ్డి అధికారులను హెచ్చరించారు.

# ఇళ్ల మధ్యలో చేరిన మురుగు

గ్రామపంచాయతీలను పట్టించుకోని అధికారులు
అనారోగ్య బారిన పడుతున్న గ్రామ ప్రజలు

**తెలంగాణ పత్రిక,వేములపల్లి జనవరి 21**:వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో మురికి కాలువల్లో మురుగు చేరి దోమలకు, ఈగలకు నిలయంగా మారింది. దీంతో గ్రామ ప్రజలు విష జ్వరాల భారిన పడి భయాందోళనకు గురవుతున్నారు. పది రోజులకోసారి ఏదో ఒక పత్రికలో గ్రామంలో అపరిశుభ్రత అని వార్త వస్తేనే మురికి కాలువలు శుభ్రం చేస్తారు తర్వాత అధికారులు యధావిధిగా చూసి చూడనట్లు గ్రామాన్ని వదిలేయడం అధికారుల పని. డ్రైనేజీలను పట్టించుకోకపోవడంతోమురుగు చేరి దుర్గంధంగా మారింది. కాలువలను శుభ్రం చేయమని ప్రజలు పదేపదే గ్రామ అధికారులు వేడుకుంటున్న పట్టించుకోకపోవడంతో ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా వాట్సాప్ గ్రూప్ పోస్టులు పెడుతూ కాల్వలను శుభ్రం చేయాలని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ఇళ్ల నుంచి వచ్చిన మురుగు నీరు ఒక చోటికి చేరింది. అందులో ఈగలు, దోమలు చేరి ఇళ్లలోకి వస్తున్నాయని గ్రామ ప్రజలు అంటున్నారు. కనీసం పారిశుద్ధ్యం కార్మికులు కూడా ఇటు వైపు రావడం లేదని చెప్పారు. ప్రతి గ్రామంలో నిధులు మంజూరై అభివృద్ధి జరుగుతుంది.కానీ ఈ గ్రామం పేరుకే పెద్ద గ్రామం అభివృద్ధి మాత్రం జరగడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మండల అధికారులు వెంటనే స్పందించి ఈ మురుగును తొలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# నేడు జిల్లాకు రానున్న మంత్రులు

గ్రామ సభకు హాజరుకానున్న భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ వేములవాడ, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా







**సిరిసిల్ల, జనవరి 21,(తెలంగాణ పత్రిక)**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం కొనసాగుతున్న అర్హుల గుర్తింపు గ్రామ సభలకు మంత్రివర్యులు జిల్లాకు విచ్చేయనున్నారు. బుధవారం జిల్లాలోని రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించనున్న గ్రామసభ అలాగే బహిరంగ సభ ఇతర కార్యక్రమాలకు భారీ నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా రుద్రంగి మండల కేంద్రంలో హెలిప్యాడ్ అలాగే బహిరంగ సభ ప్రాంగణం కలి కోట సూరమ్మ ప్రాజెక్టు వద్ద పనులు, ఏర్పాట్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.

# ఖాజా మొహినుద్దీన్ పుత్రుడి వివాహ వేడుకకు విచ్చేసి ఆశీర్వదించిన రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి

తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ.



**(తెలంగాణ పత్రిక)జనవరి 21**.తుంగతుర్తి మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లొ మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ ఖాదర్ మేస్త్రి ఆధ్వర్యంలో జరిగిన షేక్ ఖాజా మొహినుద్దిన్ పుత్రుడు షేక్ అప్సర్, రేష్మ వివాహ వేడుకకు విచ్చేసి ఆశీర్వ దించిన కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్. భాష, షేక్. అమీర్, పెద్ద బోయిన అజయ్, అక్కెన పల్లి రాములు, వ్యవసాయ శాఖ అగ్రికల్చర్ మేంబరు చెవిటి వెంకన్నయాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, మండల యూత్ అధ్యక్షులు గంగరాజు తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో

ఆంజనేయ స్వామికి ఘనంగా పంచామృత అభిషేకములు



**సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 21**సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో ధనుర్మాసం సందర్భంగా క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి కి మంగళవారం పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం భక్తుల నడుమ ఆలయ చైర్మన్ యరగాని గురువయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్. మేరిగా కవిత, వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబేల్లి హనుమంతరావు. మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు ల ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయి

- ఈనెల 24 వరకు 43 వార్డుల్లో వార్డు సభలు నిర్వహిస్తాం
- మున్సిపల్ కమిషనర్ అశ్రీత్ కుమార్





**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 21 (తెలంగాణ పత్రిక):** అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పొందుతాయని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని 1 వ వార్డులో మంగళవారం చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు అధ్యక్షతన సభ నిర్వహించి...రాష్ట్ర ప్రభుత్వంప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు వార్డు కౌన్సిలర్ విజేందర్ రెడ్డితో కమిషనర్ అశ్రిత్ కుమార్ లాంచనంగా ప్రారంభించి జాబితాలోని పేర్లను ప్రజలు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమక్షంలో ప్రకటించారు. ప్రజా పాలన వార్డు సభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు గురించి ప్రజలకు చెప్పవలసిన విషయాలను చదివి వినిపించారు. ఇట్టి వార్డు సభలో అర్హులుగా గుర్తించబడినటువంటి వారి వివరాలను ఇందిరమ్మ కమిటీ సభ్యుల ముందు వార్డు సభలో చదివి వినిపించారు. ఎవరైనా అర్హులను అనర్హులుగా జాబితాలో ఉన్నా... అనర్హులు అర్హులుగా జాబితాలో ఉన్నా ఇట్టి వార్డు సభలో అభ్యంతరాలను తెలపవచ్చన్నారు. ఇంకా ఎవరైనా ఇట్టి నూతన ఆహార భద్రత కార్డులకు మరియు ఇందిరమ్మ ఇండ్లు అర్హులై ఉండి జాబితాలో పేర్లు రానట్లయితే మరల దరఖాస్తులు కలెక్టర్ కార్యాలయంలో ప్రజాపాలన విభాగంలో సమర్పించాలని సూచించారు. ఇట్టి ఆహార భద్రత కార్డుల మరియు ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తుల స్వీకరణ నిరంత ప్రక్రియ అన్నారు. ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు ఉన్న తెలియపరచాలన్నారు. అనంతరం 2 ,9 వార్డులో వార్డు సభలో పాల్గొన్నారు. వార్డుల వారీగా సభలు ఈనెల 21న 1 నుండి 10 వ వార్డులలో , 22న 11 నుండి 20 వార్డులలో , 23న 21 నుండి 32 వార్డులలో, 24న 33 నుండి 43 వార్డులలో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఇట్టి వార్డు సభలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇట్టి వార్డు సభలో నూతన ఆహార భద్రత కార్డులు మరియు ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తుల సైతం స్వీకరించారు.కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు నాయిని చంద్రం, సతీష్ సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ , మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ఇరుగు సంసోను కు పితృ వియోగం

కీ "శే. ఇరుగు మల్లయ్య ఆత్మీయ ఆదరణ సభ
సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డా దుర్గం ప్రభాకర్





**సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 21**రెవ. డా. జలగం జేమ్స్ సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు సూర్యాపేట మండల కేంద్రంలోని రామచంద్ర పురం గ్రామం నందు పాస్టర్ ఇరుగు సంసోను, ఇరుగు నాగయ్య ల తండ్రి కీ. శే ఇరుగు మల్లయ్య (97) తన స్వగృహం నందు రామచంద్ర పురంలో ఆత్మీయ ఆదరణ కూడిక నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బిషప్ డా. దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ పాస్టర్ ఇరుగు సంసోన్ కోడలు ఇరుగు సంగీత గొప్ప తండ్రి నీ కోల్పోయిన ఇరుగు సంసోను కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట పాస్టర్స్ గౌరవ సలహాదారులు, డబ్ల్యూ. యం. ఇ. ఆంధ్ర %ద% తెలంగాణా రాష్ట్రాల డైరెక్టర్ రెవ. డా. పి. జాన్ మార్క్,సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్,పాస్టర్ రెవ రెమిడాల రూబెన్,పెన్ పహాడ్ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్,రెవ. డా. పంది మార్కు, రెవ. తీగల జాన్సన్,రెవ. నోముల హానోక్,పాస్టర్ మర్రి రాజు,పాస్టర్ అదిమల్ల సందీప్,పాస్టర్ జిల్లా శాంసన్, బ్రదర్ ఆదిమాళ్ళ హానోక్,పాస్టర్ పి. కోర్నెలి, పాస్టర్ బోడ లూకా,పాస్టర్ మిట్టగడుపుల పురుషోత్తం,పాస్టర్ రెవెల్లి దానియేలు బంధువులు రక్త సంబందులు తదితరులు పాల్గొన్నారు.

# తన ఉనికి కోసమే కౌన్సిలర్ భర్త ఆర్చి నిర్మాణ పనులు

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ
మైనారిటీ అధ్యక్షుడు షేక్ సైదా





**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 21**సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ 19వ వార్డు శ్రీనగర్ కాలనీలో అక్రమంగా జరుపుతున్న ఆర్చి నిర్మాణ పనులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు షేక్ సైదా మరియు 19 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వల్లపుదాసు కృష్ణ ఇరువురు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ స్థానిక మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గం మరికొన్ని రోజుల్లో ముగియ నుండడంతో వార్డు కౌన్సిలర్ భర్త సొంత స్వలాభం కోసం తమ ఉనికిని చాటుకోవడానికి చేస్తున్న ప్రయత్నమని కనీసం ఇంటి పక్కన వారికి కూడా చెప్పకుండా ఆర్చి నిర్మాణ పనులు చేయడం అన్యాయమని అన్నారు .రద్దీని దృష్టిలో ఉంచుకొని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బైపాస్ ను కలుపుతూ విశాలమంతమైన రోడ్డును వేయడం జరిగింది. నిత్యం రద్దీ గా ఉండే రహదారికి ఇరువైపుల ఆర్చి నిర్మాణం చేయడం వల్ల ట్రాఫిక్ అంతరాయంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు

# ప్రజా పాలన దరఖాస్తులు నిరంతర ప్రక్రియ

- ప్రజలు ఆందోళన చెందవద్దు
- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**హుజూరాబాద్ జనవరి 21 (తెలంగాణ పత్రిక)**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు నిరంతర ప్రక్రియగా ఉంటుందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో నిర్వహించే సభలను ఆయన ప్రత్యేకంగా హాజరయ్యారు. 30 వార్డులలో ఇందిరమ్మ అర్హత జాబితా ప్లాట్ ఉన్నవారు 2507, ప్లాట్ లేని వారు 2421 వచ్చినవి. రేషన్ కార్డ్స్ 646 , ఈ రోజు 18 వార్డులలో కొత్త రేషన్ కార్డ్స్ 471 , సభ్యుల నమోదు 354 , ఇందిరమ్మ ఇండ్లు 488, మొత్తం 1313. దరఖాస్తులు వచ్చినవి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించే వార్డు సభలో ప్రజలు హాజరై ఇందిరమ్మ ఇండ్లు కొత్తగా నమోదు, కొత్త రేషన్ కార్డు లేనివారు దరఖాస్తు చేసుకోవచ్చని, మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేకంగా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు భయాందోళనకు గురికాకుండా వార్డు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ అయాజ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనజర్ జి రాజి రెడ్డి , సూపర్ వైజర్స్ నరేష్ , శ్రీధర్ , ప్రదీప్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, వాణి , భాస్కర్ , వార్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు%

# గిరిజన తాండల అభివృద్ధి కి సహకరించండి



**మఠంపల్లి, జనవరి 21,(తెలంగాణ పత్రిక)**పీపుల్ ఫోరమ్ అఫ్ నేషనల్ భారత్ సెవెక్ సమాజ్ గవర్నమెంట్ అఫ్ ఇండియా ఆల్ ఇండియా ఆర్గనైజేషన్స్ న్యూ ఢిల్లీ చైర్మన్ ని మంగళవారం సూర్యాపేట జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు నవీన్,సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం అల్లీపురం మాజీ ఎంపిటిసి లక్ష్మి భరత్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది మా గిరిజన తండాలను మీ సంస్థ ద్వారా జీవనోత్పాతి కల్పించే విధంగా దిశ నిర్దేశం చేయాలని విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయ్ చారిటబుల్ ట్రస్ట్ వసంత రెడ్డి. నాగచైతన్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్చి నిర్మాణానికి శంకుస్థాపన

## వార్డు అభివృద్ధికి నిరంతర కృషి చేస్తాం

**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 21** హుజూర్ నగర్ పట్టణంలోని 19 వార్డ్ లో శ్రీనగర్ కాలనీ అని నామకరణం చేస్తూ సుమారు 8 లక్షల వ్యయంతో ఆర్చి నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేయడం జరిగిందిని హుజూర్నగర్ మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి,మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి,దొంతగాని శీను,కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రముఖులు,డాక్టర్స్,రిటైర్ ఉద్యోగస్తులు,వార్డు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పలువురు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అట్లూరి హరిబాబు మంజుల,ఎండి. అజీజ్ పాషా,డాక్టర్ మనోహర్ , కస్తాల శ్రవణ్ కుమార్, చిలక బత్తిని సౌజన్య,గుండా



ఫణి కుమారి,గల్లా వెంకటేశ్వర్లు,సమ్మెట సుబ్బరాజు, బయ్యారపు రామారావు,రాజా,చింత్ర్యాల నాగయ్య,శాఖమూరి రవి,యూసుఫ్,కోల శీను,జహీర్, దొంతగాని జగన్, కోలపూడి యెహాహాన్, నారాయణ,మీరా,మురళి తదితరులు పాల్గొన్నారు.

# 100 శాతం నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తాం

## ఎమ్మార్వో పుష్పలత

**తెలంగాణ పత్రిక, వేములపల్లి జనవరి 21:**మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో మంగళవారం ప్రజా పాలన గ్రామ సభను నిర్వహించారు. మండల రెవెన్యూ అధికారి గ్రామంలో 417 దరఖాస్తులను పరిశీలించారు గ్రామస్తుల నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులైన వారి నుంచి అప్లికేషన్లను, లబ్ధిదారుల పేర్లు తీసుకున్నారు.అధికారులకు గ్రామస్తులు తమకు కావలసిన పథకాల కోసం దరఖాస్తులను అందజేశారు.అనంతరం మండల ఎమ్మార్వో పుష్పలత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతుబంధు లబ్ధిదారుల ఎంపిక,లిస్టులో పేరు రాని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిరంతరం ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని



అపోహలు నమ్మవద్దని ప్రజలకు తెలిపారు ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలాగా సహకరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

## - చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**దుబ్బాక ప్రతినిధి, జనవరి21(తెలంగాణ పత్రిక):**
దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంగళవారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజి పలు అభివృద్ధి పనులకు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులతో చిట్టాపూర్ 12 లక్షలు, బేగంపేటలో 5లక్షలు, వీరారెడ్డిపల్లి, బండ మల్లన్న దేవాలయంకు 20 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు.
దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే



సాధ్యమవుతుందని మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధిపరిచే బాధ్యత తీసుకుంటానని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

### -సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయలు

### -అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తాం:-జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి






రంగారెడ్డి జనవరి 21 (తెలంగాణ పత్రిక):-సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియని కాచారం గ్రామసభలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.మంగళవారం శంషాబాద్ మండలం కాచారం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,ఆహార భద్రత (రేషన్) కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు.

ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు.

ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు.అదే విధంగా సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సంవత్సరానికి 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా,2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు.కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి,ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు.ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు.ఇంకా ఏమైన ఎలాంటి అభ్యంతరాలు ఉంటే వాటిని కూడా పరిగణలోకి తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు.ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితోపాటు,అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు.

రేషన్ కార్డుల జారీ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు.

గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయా లలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జత చేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు.వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి భరోసా కల్పించారు.ఈ యొక్క కార్యక్రమంలో రాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి,తహశీల్దార్ రవీందర్ దత్,పిడి హౌసింగ్ మధుసూదన్ నాయక్,మండల ప్రత్యేక అధికారి మున్నీ,స్థానిక అధికారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండు లేక బస్సు కోసం ఎదురుచూపులు విద్యార్థులు

ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక జనవరి 21మండలంలోని రాచర్లగొల్లపల్లి గ్రామంలోనిఅ ంబేద్కర్ చైతన్య యూత్ వెంటనే చొరవ తీసుకొనిఆ ధ్వర్యంలో అంబేద్కర్ కాలని, రాచర్ల కాలేజ్ విద్యార్థుల గురించి,కిష్టంపల్లి రోడ్ లో బస్ స్టాండ్ మరియు రిక్వెస్ట్ స్టాప్ గురించి రాజన్న సిరిసిల్ల,కరీంనగర్ 1 మరియు కామారెడ్డి డిపో ల మేనేజర్ కలిసి దరఖాస్తు పత్రం ఇవ్వడం జరిగింది.. దీనికి వారు సానుకూలంగా స్పందించి ప్రయాణికులకు మరియు విద్యార్థులకు బస్టాండ్ మరియు రిక్వెస్ట్ స్టాఫ్ మరియు ఏర్పాటు చేస్తామని మాట ఇవ్వడం జరిగింది..



# రహదారులు అధ్వానం..అవస్థల ప్రయాణం



కాజీపేట:హనుమకొండ, వరంగల్ త్రినగరాల్లో ప్రధాన రహదారులు మూడు శాఖల పరిధిలో ఉన్నాయి. జాతీయ రహదారుల శాఖ (ఎన్‌హెచ్), రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ(ఆర్అండ్‌బీ), గ్రేటర్ వరంగల్ శాఖల మధ్య సమన్వయలోపంతో రహదారులపై పర్యవేక్షణ కరవైంది. ఏ రోడ్డు ఏశాఖ పరిధిలో ఉందో స్పష్టత కరవైందనే విమర్శలున్నాయి. స్మార్ట్ రోడ్ల అభివృద్ధి పేరుతో ఎన్‌హెచ్, ఆర్అండ్‌బీ శాఖల రోడ్లను బల్దియా స్వాధీనం చేసుకుంది. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో కీలకమైన రహదారులు మున్సిపల్ శాఖ పరిధిలో ఉన్నాయి. ప్రధాన, అంతర్గత రోడ్లు గుంతలమయంగా మారాయి. వర్షాకాలంలో దెబ్బతిన్న రోడ్లపై ప్రయాణం నరకంగా మారిందని నగర ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ శాఖలు స్పందించి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. వరంగల్ ప్రాంతం చింతల్ ఆర్వోబీ నుంచి ఖిలావరంగల్ పెట్రోల్ పంపు కూడలి ఖమ్మం జాతీయ రహదారి వరకు సుమారు 250-300 మీటర్ల పరిధిలో తారురోడ్డు దెబ్బతింది. భారీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాల చోదకులు ఇబ్బంది పడుతున్నారు వరంగల్ దేశాయిపేట సీకేఎం కళాశాల కూడలి నుంచి పోచమ్మమైదాన్ సెంటర్‌కు వచ్చే ప్రధాన రోడ్డు 150-200 మీటర్ల వరకు దెబ్బతింది. పాఠశాల బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. వరంగల్ ఆటోనగర్ సెంటర్ నుంచి ఎంజీఎం కూడలి వరకు 100 మీటర్ల వరకు బీటీ రోడ్డు పాడైంది. అన్ లిమిటెడ్ షాపింగ్ మాల్ ముందు గుంతలతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వరంగల్ పోతననగర్ నుంచి హంటర్‌రోడ్ 12 మోరీల కూడలి వరకు మణిద్వీప గార్డెన్ నుంచి రామన్నపేట క్రాస్‌రోడ్ వరకు 150 మీటర్ల పరిధిలో బీటీ రహదారి పూర్తిగా పాడైంది. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వానొస్తే రహదారి నీట మునుగుతుందని స్థానికులంటున్నారు. హంటర్‌రోడ్ సీఎస్సార్ గార్డెన్ కూడలి, మిషన్ భగీరథ వాటర్ ఫౌంటేన్ ముందు తారు లేచి రోడ్డు అధ్వానంగా మారింది.

# నెరవేరని పేదల సొంతింటి కల?

పాలకుర్తి, లక్ష్యం బాగున్నా.. క్షేత్రస్థాయిలో వాటి నిర్మాణం, ఎంపిక మాత్రం ఒక అడుగు ముందుకు, నాలుగు అడుగులు వెనక్కి అన్నట్లు సాగుతోంది. జిల్లాలో 4,372 రెండు పడక గదుల ఇళ్లను ప్రభుత్వం గతంలో మంజూరు చేసింది. పాలకుర్తిలో 2,034, జనగామలో 1,193, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 1,145 మంజూరయ్యాయి. మూడు నియోజకవర్గాల్లో ఇప్పటివరకు కేవలం 670 మందికి మాత్రమే కేటాయించారు. ఒక మండలంలో రెండు, మూడు గ్రామాలు మినహా, మిగతా ఏ పల్లెల్లో ఇప్పటి వరకు నిర్మాణాలు పూర్తిస్థాయిలో జరగలేదు. పూర్తయిన చోట లబ్ధిదారులను గుర్తించినా, కేటాయించలేదు. నిర్మాణ ప్రదేశాలు పిచ్చిమొక్కలు, నీటి మడుగులతో అధ్వానంగా తయారయ్యాయి. ఉన్నత, దిగువ స్థాయి అధికారులు పలుమార్లు సమీక్షించినా పనుల్లో మాత్రం ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. పనులు చేపట్టిన గుత్తేదారులకు బిల్లులు నిలిచిపోయాయి. పాలకుర్తి మండలం గూడూరులో తొలి దశలో పూర్తయిన నిర్మాణాలు గత ఆరేళ్లుగా పంపిణీకి నోచుకోవడం లేదు. ప్రస్తుతం చాలా గృహాలు నిర్వహణ కరవై శిథిలావస్థకు చేరుతున్నాయి. కిటికీలతోపాటు ఇతరాత్ర సామగ్రి పాడవుతున్నాయి. కొన్ని కిటికీలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. మూడు నెలల క్రితం స్థానికులు నివాసాల్లోకి చొరబడగా, పోలీసులు మాట్లాడి, బయటకు పంపించారు. బమ్మెరలో ఏళ్లుగా పనులు కొనసాగుతుండటంతో పిచ్చిమొక్కలు భారీగా పెరిగాయి. జిల్లాలో అనేక చోట్ల ఇదే పరిస్థితి నెలకొంది. ప్రస్తుత



ప్రభుత్వం స్పందించి త్వరితగతిన పూర్తి చేసి, అందజేయాలని కోరుతున్నారు. మండలంలోని సముద్రాల గ్రామ శివారులో సుమారు 40 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. వాటిలో 10 చివరి దశలో ఉండగా, మిగతావి ఇంకా మొదలుకాలేదు. 2018లో అప్పటి ఎమ్మెల్యే రాజయ్య శంకుస్థాపన చేశారు. గతంలో అధికారులు గ్రామసభ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసినా.. ఇప్పటివరకు ఎవరికీ కేటాయించలేదు. దీంతో కొందరు రాత్రిళ్లు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. నియోజకవర్గ కేంద్రంలో పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. 2019లో 100 ఇళ్లు కేటాయించినట్లు ప్రకటించినా, ఇప్పటివరకు ఒక్కటి కూడా పూర్తి చేయలేదు. ఇళ్ల నిర్మాణాలపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. వారి మార్గదర్శకాల ప్రకారం నడుచుకుంటాం.

# ఇస్తలేరు బియ్యం..? లేదు ఏమాత్రం భయం!

హుజూర్‌నగర్ :కస్టమ్ మిల్లింగ్ బియ్యం సేకరణ విషయంలో అధికారుల హడావుడే తప్పా, అనుకున్న స్థాయిలో బియ్యం సేకరించలేకపోతున్నారు. ఓ వైపు పౌరసరఫరాలశాఖ అధికారులు దాడులు, కేసులు నమోదు చేస్తున్నప్పటికీ మిల్లర్లు మాత్రం లెక్క చేయటం లేదు. ధాన్యం కేటాయించే సమయంలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం వల్ల మిల్లర్లు ప్రభుత్వం కస్టమ్ మిల్లింగ్ (సీఎంఆర్)కు ఇచ్చిన ధాన్యాన్ని పక్కదారి పట్టిస్తున్న పరిస్థితి ఉంది. ఒక్క సూర్యాపేట జిల్లాలోనే 16 మంది మిల్లర్లను సీఎంఆర్ ధాన్యం కేటాయింపుల జాబితా నుంచి తొలగించటం, 9 మందిపై కేసులు నమోదు చేయటం, ఒకరిని జైలుకు పంపటం లాంటి చర్యలు తీసుకున్నా.. మిల్లర్ల నుంచి పెద్ద స్పందన లేదనేది ఈ రెండు సీజన్ల బియ్యం సేకరణల గణాంకాలు చెబుతున్నాయి. 2023-24 వానాకాలం, యాసంగి సీఎంఆర్ ధాన్యం కేటాయింపులు బకాయిదారుల బినామీలకు పెద్ద మొత్తంలో అప్పగించటం రైస్‌మిల్లు వర్గాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. వానాకాలం సీజన్‌లో బియ్యం సేకరణలు ఉమ్మడి జిల్లాలో.. ఒక్క నల్గొండ మినహా మిగిలిన రెండు జిల్లాల్లో తక్కువ స్థాయిలోనే బియ్యం సేకరణలు జరిగాయి. నల్గొండ జిల్లాలో సీఎంఆర్ బియ్యం సేకరణ లక్ష్యంలో 51శాతం పూర్తి చేయగా, సూర్యాపేట జిల్లాలో 37 శాతం మాత్రమే జరిగాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 48 శాతం పూర్తి అయ్యాయి. ఇక రబీ సీజన్‌కు సంబంధించి నల్గొండ జిల్లా నుంచి 32 శాతం, సూర్యాపేట జిల్లాలో 3 శాతం, యాదాద్రి భువనగిరి జిల్లాలో 12 శాతం మాత్రమే బియ్యం సేకరణలు జరిగాయి. ఎక్కువ శాతం బకాయి ఉన్న మిల్లర్ల వద్ద తీసుకున్న సీఎంఆర్ ధాన్యం లేదని అందువల్లనే వారు బియ్యం పెట్టటం లేదని బహిరంగ రహస్యం. కొందరు మిల్లర్లు కేసులు పెట్టిం చుకునేందుకు సిద్ధ పడుతున్నారే



కానీ బకాయి బియ్యం ఇచ్చేందుకు ముందుకు రావడం లేదని మిల్లర్ల వర్గాల్లో బహిరంగంగానే చర్చ జరుగుతుంది. సీఎంఆర్ బియ్యం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధికంగా బకాయిలు ఉన్నాయి. ఉండగానే యాసంగి ధాన్యం కేటాయింపులు జరిగాయి. దానికి సంబంధించి బియ్యం సేకరణలు కూడా జరుగుతున్నాయి. కేవలం ఎలాంటి దందాలు చేయని మిల్లర్లు సక్రమంగా సీఎంఆర్ బియ్యం ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారు. దందాలకు అలవాటు పడిన మిల్లర్లు ఏదోరకంగా కేటాయిం పులు చేసుకుని తమ దందాను యథేచ్ఛగా చేసుకుంటున్న పరిస్థితి ఉంది.

# రహదారులిలా.. గమ్యం చేరేదెలా?

జనగామ:జిల్లాలో పలు చోట్ల ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న రహదారుల పనులు నిర్వహణ కరవై, అధ్వానంగా తయారయ్యాయి. మరమ్మతులు, అభివృద్ధి పనులకు నిధులు సమకూరకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. అధికారులు ప్రణాళికల వేయడం ప్రభుత్వానికి నివేదించడంతోనే సరిపోతుంది. ఎట్టకేలకు వాగులు, వంకలపై వంతెన నిర్మాణాలకు నిధులు మంజూరీ చేసినా బిల్లుల చెల్లింపుల్లో జాప్యంతో నిలిచిపోయినవి అనేకం ఉన్నాయి. ప్రస్తుతం వానాకాలం ప్రారంభం కావడంతో రహదారులు మరింత దెబ్బతినే అవకాశముంది. కొద్ది పాటి వర్షాలకే బురదమయమవుతున్న దారులు కుండపోత వర్షాలకు రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయోనని ప్రజలు, ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జనగామ మండల పరిధిలోని చీటకోడూరు-జనగామ రహదారిపై చీటకోడూరు గ్రామం వద్ద వాగుపై ఎన్నో ఏళ్ల కింద నిర్మించిన కల్వర్టు గత వర్షాకాలంలో పూర్తిగా దెబ్బతినడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ప్రస్తుతం అరకొరగా రాకపోకలు సాగుతున్నా, ఎప్పుడు ఏం ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి. బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు రూ.8 కోట్లు అవసరమవుతాయని నివేదిక పంపినట్లు జిల్లా పంచాయతీరాజ్ డీఈ చంద్రశేఖర్ తెలిపారు. గత 14 నెలల క్రితం జనగామ-హుస్నాబాద్ ఆర్‌అండ్‌బీ రహదారి, వడ్లకొండ గ్రామ పరిధిలోని వాగుపై కల్వర్టు కూలిపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వాహనాలను జనగామ-మద్దూరు రహదారి మీదుగా మళ్లించడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిర్మాణానికి సుమారు రూ.1.80 కోట్లు మంజూరైనా, అసంపూర్తిగా



నిలిచిపో యాయి. దీనిపై జనగామ ఆర్‌అండ్‌బీ డీఈ అశోక్‌ను వివరణ కోరగా.. బిల్లులు అందక గుత్తేదారు పనులు నిలిపివేసినట్లు తెలిపారు. పాలకుర్తి, దేవరుప్పుల మండలాల్లోని మాదాపురం-దేవునిగుట్టతండాల మధ్య వర్షాకాలం వస్తే మాదాపురం చెరువు మత్తడి పడితే కల్వర్టు వద్ద నీటి ఉద్ధృతితో వాహనాల రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో నాలుగు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.నర్మెట్ట మండలంలోని నర్మెట్ట-వెల్దండ రహదారిపై నాగులకుంట చెరువు మత్తడి వద్ద గత యేడు వరద నీటితో రహదారి కోతకు గురైంది. ఆ ప్రాంతంతో తాత్కాలికంగా మట్టి పోసినా ఇటీవల కురిసిన ఓ మోస్తరు వర్షాలకు మళ్లీ కోతకు గురైంది. వాహనదారులు ఏమరపాటుగా ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. బచ్చన్నపేట మండలంలోని ఇటికాలపల్లి-యాదాద్రి జిల్లా రాజపేట మండలం బొందుగుల రహదారి మధ్య వాగుపై నిర్మించిన కల్వర్టు గత వానాకాలంలో పూర్తిగా కొట్టుకుపోయింది.